సామాన్యుల బిజినెస్
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
2-1-2024 మంగళవారం సంపుటి : 29 సంచిక : 333 పేజీలు : 10+4 వెల : 6.50

అయోధ్యరామ మందిరానికి బాలరాముని విగ్రహం ఎంపిక 2లో
చక్కెర, ఉప్పుతో విజయపాలల్లో కల్తీ! 3లో





సోమవారం రాజ్‌భవన్‌లో గవర్నర్ తమిళిసైతో భేటీ అయిన సిఎం రేవంత్. చిత్రంలో మంత్రి సీతక్క

## మెట్రో, ఫార్మా సిటీ రద్దులేదు

### రింగ్ రోడ్, రీజినల్ రింగ్ రోడ్ మధ్య జీరో కాలుష్యంతో ప్రత్యేక క్లస్టర్లు

**ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయాన్ని స్టేట్ గెస్ట్ హౌస్‌గా మారుస్తాం**

**యువతకు స్కిల్స్ పెంచేందుకు ప్రత్యేక విశ్వవిద్యాలయాలు**

**100 బెడ్స్ ఆసుపత్రి ఉన్నచోట నర్సింగ్ కాలేజీలు: సిఎం రేవంత్**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి 1:** మెట్రో, ఫార్మా సిటీని రద్దు చేయట్లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని స్ట్రీమ్‌లైన్ చేస్తున్నామన్నారు. శంషాబాద్ విమానాశ్రయానికి వెళ్లే మెట్రో దూరం తగ్గిస్తామని స్పష్టం చేశారు. బిహెచ్‌ఈఎల్ నుంచి విమానాశ్రయానికి 32 కి.మీ. దూరం ఉంటుందన్నారు. ఎంజీబిఎస్ నుంచి పాత బస్తీ మీదుగా విమానాశ్రయానికి మెట్రోమార్గం ఏర్పాటు చేయనున్నట్లు సిఎం పేర్కొన్నారు. నాగోల్ నుంచి ఎల్బీనగర్, చంద్రాయణ గుట్ట వద్ద విమానాశ్రయానికి వెళ్లే మెట్రో లైన్‌కి లింక్ చేయనున్నట్లు చెప్పారు. కొత్తసంవత్సరం ప్రారంభం సందర్భంగా సచివాలయంలో సోమవారం మీడియా ప్రతినిధులతో ఆయన చిట్‌చాట్ చేశారు. అవసరమైతే మియాపూర్ నుంచి రామచంద్రాపురం వరకు పొడిగిస్తామన్నారు. అవసరమైతే మైండ్ స్పేస్ వరకు ఉన్న మెట్రోని ఫైనాన్షియల్ డిస్ట్రిక్ వరకు పొడిగిస్తాం చెప్పారు. మేము కొత్తగా ప్రతిపాదించబోతున్న మెట్రో కారిడార్ల గత ప్రభుత్వం ప్రతిపాదించిన ఖర్చుతో పోలిస్తే తక్కువ ఖర్చుతోనే పూర్తవుతాయి అని సిఎం వివరించారు. గచ్చిబౌలి ఏరియా నుంచి ఎయిర్‌పోర్ట్‌కి మెట్రో వెళ్లేవారు దాదాపు ఉండరన్నారు. ఫార్మాసిటీని అంచలంచలుగా రింగ్ రోడ్, రీజినల్ రింగ్ రోడ్ మధ్య జీరో కాలుష్యంతో ప్రత్యేక క్లస్టర్లను ఏర్పాటు చేస్తామని, ప్రత్యేక క్లస్టర్ల వద్ద పరిశ్రమల్లో పనిచేసే వారికి ఇళ్ల నిర్మాణం చేపడతామన్నారు. అక్కడి కార్మికులు ఎవ్వరు కూడా హైదరాబాద్ వరకు రాకుండా అక్కడే ఉండేటట్లు అన్ని ఏర్పాట్లు చేస్తామన్నారు. గతంలోని సిఎం క్యాంపు కార్యాలయాన్ని స్టేట్ గెస్ట్ హౌస్‌గా మారుస్తామన్నారు. యువతకు అవసరమైన నైపుణ్యాలు పెంచేందుకు ప్రత్యేక విశ్వవిద్యాలయాలు ఏర్పాటు చేస్తామన్నారు. అంతర్జాతీయ స్థాయిలో ప్రమాణాలు కలిగిన సంస్థలు,ప్రముఖ పారిశ్రామికవేత్తల ద్వారా శిక్షణ ఉంటుంది. ఈ నైపుణ్యాలకు సాధారణ డిగ్రీలకు ఉండే అర్హతలన్నీ ఉంటాయని, స్కిల్స్ అదనంగా ఉంటాయని సిఎం వివరించారు. అక్కడి నుంచి బయటకు వెళ్లే వాళ్లకి క్యాంపస్‌లోనే ఎంపిక ఉంటుందన్నారు. విదేశాలకు వెళ్లే యువతకు ఓరియంటేషన్ ≫2




### పిఎస్‌ఎల్‌వి సి-58 రాకెట్ ప్రయోగం సక్సెస్

**ఎక్స్‌రే కిరణాలు, రేడియేషన్‌ను అధ్యయనం చేసే ఉపగ్రహం**

**నెలకో రాకెట్ ప్రయోగం: ఇస్రో చైర్మన్**

**శ్రీహరికోట, జనవరి 1, ప్రభాతవార్త:** 2024 నూతన సంవత్సరం ప్రారంభం రోజున భారత అంతరిక్ష పరిశోధన మరోసారి కీర్తికిరీటాన్ని అందుకుంది. అంతరిక్షంలో ఎక్స్‌పో శాట్ ఉపగ్రహం నిర్ణీత కక్ష్యలో ప్రవేశించింది. అమెరికా వారి నాసా తర్వాత ఇటువంటి ≫2

## సిజె జస్టిస్ అరాధేతో సిఎం రేవంత్ భేటీ

**హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త:** హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధేతో ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఎంసిఆర్‌హెచ్‌ఆర్‌డిలో సోమవారం సాయంత్రం వారి భేటి జరిగింది. ఈ సందర్భంగా సిజేకు సిఎం రేవంత్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సిఎంతో పాటు మంత్రులు పరిశ్రమలు, ఐటి మంత్రి శ్రీధర్‌బాబు, రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా సిజేను కలిశారు. ఈ సందర్భంగా కొత్తగా ఏర్పాటైన కోర్టులకు భవనాల ఏర్పాటు, కొత్త పోస్టుల మంజూరు, కొత్త కోర్టుల ఏర్పాటు, పెండింగ్ నిధుల మంజూరు, ఇప్పుడున్న హైకోర్టు భవనం బుద్వేల్‌కు మార్చాలని నిర్ణయించడం, న్యాయవాదులు వ్యతిరేకించడం తదితర అంశాలు ప్రస్తావనకు వచ్చి ఉంటాయని సమాచారం.

## హైకోర్టు అదనపు ఎజిగా ఇమ్రాన్ ఖాన్

**హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త:** రాష్ట్ర హైకోర్టులో పోస్టుల భర్తీలో ప్రభుత్వం వేగం పెంచింది. ఇప్పటికే అడ్వకేట్ జనరల్‌గా ఎ సుదర్శన రెడ్డిని నియమించిన ప్రభుత్వం తాజాగా అదనపు అడ్వకేట్ జనరల్‌గా(ఎఏజి) సీనియర్ న్యాయవాది మహ్మద్ ఇమ్రాన్ ఖాన్‌ను నియమించింది. ఈ మేరకు రాష్ట్ర న్యాయశాఖ ≫2

## 4 వేలు పైగా స్కూళ్లకు కొత్త ఊపిరి

**పునఃప్రారంభానికి చర్యలు తీసుకొంటున్న విద్యాశాఖ**

**సిఎం ఆదేశాల నేపథ్యంలో అధికారుల కసరత్తు**




**హైదరాబాద్, జనవరి 01, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఈ ఏడాది 2023-24 విద్యా సంవత్సరంలో విద్యార్థులు లేరని.. అలాగే 10 మంది కంటే తక్కువ మంది విద్యార్థులున్నరనే కారణంతో మూతపడిన 4188 ప్రభుత్వ పాఠశాలలు వచ్చే ఏడాది 2024-25 విద్యా సంవత్సరంలో తెరచుకోనున్నాయి. ఇందుకు సంబంధించిన చర్యలను విద్యాశాఖ అధికారులు ఇప్పటికే ప్రారంభించారు. మొన్న శనివారం విద్యా శాఖపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్షలో భాగంగా రాష్ట్రంలో ఏ ఒక్క పిల్లవాడు కూడా తమ ఊళ్లో, తండాలో గవర్నమెంట్ స్కూల్‌లేదని ఇతర ప్రాంతాలకు వెళ్లడానికి వీల్లేదని.. అలాగే రాష్ట్రంలోని ప్రతి గ్రామ పంచాయతీతోపాటు తండాలో సైతం ప్రభుత్వ పాఠశాల ఉండేలా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సమీక్షలో ఈ ఏడాది ఎన్ని స్కూల్స్‌లో మూసేయాల్సి వచ్చిందో అధికారులు సీఎం దృష్టికి తీసుకొచ్చారు. అందులో ప్రధానంగా ఒక్కరూ కూడా విద్యార్థులు చేరని పాఠశాలలు 1346 ఉన్నాయని తెలిపారు.

అలాగే 10లోపు విద్యార్థులున్న స్కూల్స్ 2842 ఉన్నాయని చెప్పారు. దీంతో మొత్తంగా 4188 పాఠశాలలు ఉన్నాయని తెలిపారు. దీంతో వచ్చే విద్యా సంవత్సరం 2024-25లో ఈ పాఠశాలలన్నింటినీ తిరిగి ప్రారంభించాలని సీఎం ఆదేశించారు. దీంతో వచ్చే ఏడాది ఈ స్కూల్స్‌ను తిరిగి ప్రారంభించడానికి పాఠశాల విద్య కమిషనర్ సంబంధిత జిల్లా విద్యాశాఖధికారుల(డీఈవో)ను ఆదేశాలు జారీ చేశారు. డీఈవోలు, ఎంఈవోలు సమన్వయం చేసుకొని వచ్చే ఏడాది 4188 పాఠశాలలను తిరిగి కొనసాగించనున్నారు. ఒక్క విద్యార్థి కూడా చేరని పాఠశాలల్లో 1265 ప్రాథమిక పాఠశాలలు ఉండగా.. 20కిపైగా ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. అలాగే ఒకరు నుంచి 10 మంది వరకు ఉన్న పాఠశాలలు రాష్ట్రంలో 2842 ఉన్నాయి. వీటితోపాటు విలీనం చేసిన పాఠశాలలు కూడా సుమారు 6 వేల వరకు ఉన్నాయి. రేషనలైజేషన్ పేరుతో 2016లో స్కూళ్ల విలీనం చేశారు. ఒకేప్రాంగణంలో కొనసాగుతున్న స్కూల్‌లను అదే ప్రాంతంలో కొనసాగే ఇతర పాఠశాలలో విలీనం చేశారు. వాటిలో రెండూ ప్రాథమిక పాఠశాలలు అయితే వాటిని ఒకే ప్రాథమిక పాఠశాలగా విలీనం చేయగా.. ఒకటి ప్రాథిమక పాఠశాల మరొకటి ప్రాథమికోన్నత పాఠశాల అయితే ప్రాథమికోన్నత పాఠశాలగా మార్పు చేశారు.

అయితే వీటిని తిరిగి వేరు వేరుగా కొనసాగిస్తారా? లేకపోతే.. ఇప్పుడుననట్టుగానే ఉంచుతారా? అనేది చూడాలి. రాష్ట్రంలో మెగా డీఎస్సీకి నోటిఫికేషన్‌ను జారీ చేయాలని భావిస్తునన తరుణంలో మూతపడిన పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయుల వివరాలు.. అలాగే పదోన్నతులు పొందే వారి వివరాలు.. వారితోపాటు పదవీ విరమణ పొందే వారి వివరాలను తీసుకొన్న తరువాతనే ఉపాధ్యాయుల ఖాళీలపై ఒకస్పష్టత వచ్చే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో వాటి వివరాలను తీసుకున్న తరువాత ఇప్పటికే జారీ చేసిన 5089 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి సంబంధించిన డీఎస్సీ నోటిఫికేషన్‌కు అనుబంధ నోటిఫికేషన్‌ను మెగా డీఎస్సీ పేరుతో జారీ చేసే అవకాశం ఉంటుంది.

## 'ఎగ్జిబిషన్'కి ప్రభుత్వ సాయం

**30 వేల మంది విద్యార్థులకు ఈ సొసైటీ ద్వారా లభిస్తున్న విద్య**

**పదివేల మందికి పైగా ఉపాధి**

**నాంపల్లి మైదానంలో ప్రదర్శనను ప్రారంభించిన సిఎం రేవంత్‌రెడ్డి**


సోమవారం నాంపల్లి ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన సిఎం రేవంత్

**హైదరాబాద్ (గోషామహాల్), జనవరి1 ప్రభాతవార్త:** ప్రతియేటా ఎగ్జిబిషన్ సొసైటి నిర్వహించే అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శన ద్వారా దేశంలోనే హైదరాబాద్ నగరానికి ఎంతో గుర్తింపు వస్తుందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమూల రేవంత్‌రెడ్డి అన్నారు.ప్రతియేటా మాదిరిగానే ఈయేడు కూడా ఎగ్జిబిషన్ సొసైటి ఆద్వర్యంలో నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో ఏర్పాటు చేసిన 83వ అఃలభారత పారిశ్రామిక ప్రదర్శనను మంత్రులు దుద్దిళ శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్‌గౌడ్,సొసైటి ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు.అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జ్యోతి ప్రజల్వన చేసి ఆయన ఎగ్జిబిషన్ ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఎగ్జిబిషన్ సొసైటి ప్రతియేటా కలిసికట్టుగా అఖిల భారత ప్రదర్శన చేయడంపట్ల వారిని ప్రత్యేక అభినందించారు. ఎగ్జిబిషన్ సొసైటి ద్వారా నుమాయిస్ అంచెలంచెలుగా అభివృద్ధి చెందుతూ నేడు భారత దేశంలోని అన్ని రాష్ట్రాలలో ఉన్న ఉత్పత్తులను అమ్మకాలు చేయడం ద్వారా సొసైటికి,హైదరాబాద్ నగరానికే గర్వకారణమన్నారు.కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు ఎంతో మంది వ్యాపారులు ఇక్కడి వస్తారన్నారు. 30వేలమంది విద్యార్థినులకు ఈ సొసైటి ద్వారా విద్యను అందించడం జరుగుతుందన్నారు.46 రోజుల పాటు ఉపాధి లభిస్తుందన్నారు. నుమాయిష్‌తో వచ్చే ఆదాయంతో పాఠశాల,కళాశాల విద్యసంస్థలను నడువడం గొప్ప విషయమన్నారు.10 వేలమంది సొసైటి ద్వారా ఉపాధి పొందుతున్నట్లు వివరించారు.చిన్నారుల కోసం ప్రత్యేకంగా అమ్యూజ్‌మెంట్ పార్క్‌ను ఏర్పాటు చేయడంతోపాటు సొసైటిలో మహిళలకు అవకాశం కల్పించడం సంతోషదాయకమన్నారు.ఎగ్జిబిషన్‌కు వచ్చే వ్యాపారులకు,ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. యువతకు ఉపాధి అవకాశం కల్పిస్తామన్నారు.

నుమాయిష్‌లో ఎన్నోకళలలకు సంబంధించిన వస్తువులను ప్రదర్శించడం ఎంతో అభినందనీమన్నారు. నుమాయిష్ కమిటి ఆద్వర్యంలో విద్యాసంస్థలకు ప్రభుత్వం నుంచి పూర్తి సహాకారం అందిస్తామన్నారు.నుమాయిస్ ఎగ్జిబిషన్ సొసైటి అధ్యక్షులు ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాడుతూ నుమాయిస్‌ను 46రోజుల పాటు నిర్వహించడంతోపాటు సాదారణ రోజుల్లో రాత్రి 10గంటల 30 నిమిషాల వరకు,వీకెండ్‌లో రాత్రి 11గంటల వరకు నడిపించడం జరుగుతుందన్నారు.46రోజుల పాటు జరిగే ఎగ్జిబిషన్‌లో రకరకాల వస్తువులు అందుబాటులో ఉంటాయ న్నారు. ఐదేళ్ల చిన్నారులకు ఉచితంగా ప్రవేశం కల్పించడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పోన్నం ప్రభాకర్‌గౌడ మాట్లాడుతూ 46 రోజుల పాటు ఎగ్జిబిషన్‌ను తిలకించేందుకు వచ్చే సందర్శకులకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలోఎగ్జిబిషన్ సొసైటి కార్యదర్శి బి.హన్ మంత్‌రావు ఉపాధ్యక్షులు వి.సత్యేందర్, సంయుక్త కార్యదర్శి ≫2




## మేడారానికి 'ముందస్తు' కిటకిట

**సౌకర్యాలు లేకపోవడంతో భక్తుల అవస్థలు**

**సరైన రవాదారులు లేక వాహనాల రాకపోకలకు తీవ్రమైన ఇక్కట్లు**

**పోలీసు సేవలు పెంచితేనే రద్దీ నియంత్రణ**


సోమవారం మేడారంలో భక్తుల రద్దీ దృశ్యం

**మేడారం, ప్రభాతవార్త:** మహాజాతర సమీపిస్తుండగా భక్తుల రద్దీ పెరుగుతుంది. దూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులతో గద్దెలపై కిక్కిరిసిపోతున్నారు. ఇది వరకు ఆది, బుధ, గురు రోజులలో మాత్రమే భక్తులు మేడారాన్ని సందర్శించేది. మొక్కులు సమర్పించి వెళ్లేది. కానీ ఈ సారి మాత్రం ఫిబ్రవరి 21 నుండి 24 వరకు నాలుగు రోజులు జరిగే జాతరకు మహాశుద్ధ పౌర్ణమిని పురస్కరించుకుని నిర్వహించే జాతరకు ముందస్తుగానే భక్తులు తరలి వస్తున్నారు. దీంతో గద్దెల ఏరియా ఐటిడిఏ క్యాంపు ఆఫీసు అంతా నిండుకొని ఉంటుంది. నెల రోజుల ముందుగానే భక్తుల రాకతో గద్దెల ప్రాంతం అంతా కిటకిటలాడుతోంది. జాతరకు నెల ముందుగానే భక్తులు ముందుస్తుగా వస్తున్నారు. దీంతో గద్దెల పరిసర రోడ్లన్ని జంపన్నవాగు ఏరియా నుండి గద్దెల వరకు వాహనాల రద్దీతో ఉంటుంది. మూడు లైన్‌లలో వాహనాలు వెళ్తున్నాయి. ఎక్కడ అంతరాయం ఏర్పడినా వాగు నుండి గద్దెల వరకు వాహనాలు నిలిచిపోతున్నాయి. జాతర ముందస్తుగానే ట్రాఫిక్ సమస్య ఏర్పడే అవకాశం ≫2



## వేడుకల్లో తాగి ఊగారు

### మూడు కమిషనరేట్లలో 3001 డ్రంకన్ డ్రైవ్ కేసులు

**హైదరాబాద్‌లో 1243, సైబరాబాద్‌లో 1241, రాచకొండలో 517 కేసులు**

**హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త:** కొత్త ఏడాదికి స్వాగతం పలికేందుకు జంట నగరాలు, శివారు ప్రాంతాలలో పలుచోట్ల జరిగిన వేడుకల్లో పాల్గొని మద్యం సేవించి వాహనాలు నడిపినందుకు హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల పరిధుల్లో ఆదివారం రాత్రి ట్రాఫిక్ పోలీసులు మొత్తం 3001 కేసులునమోదు చేశారు. మద్యం సేవిం చిన వారు వాహనాలు నడపవద్దని, ఇలాచేసిన వారిపై కేసులు ≫2

3 రోజుల్లో రూ.658 కోట్ల మద్యం విక్రయాలు 3లో



శ్రీహరికోటలో సోమవారం పిఎస్ఎల్వి సి-58 ప్రయోగం సక్సెస్ అనంతరం రాకెట్ ఉపగ్రహాల లోగోలతో ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ తదితర శాస్త్రవేత్తలు

# 'ఎక్స్‌పోశాట్' కక్ష్యలోకి

≫ ఉపగ్రహాన్ని తయారు చేసి విజ యవంతంగా విడిచిపెట్టడం ఇస్రోకే సాధ్యమైంది. సోమవారం ఉదయం సరిగ్గా 9.10 గంటలకు శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం మొదటి ప్రయోగ వేదిక నుంచి పిఎస్ఎల్వి సి-58 రాకెట్‌ను శాస్త్రవేత్తలు విజయవంతంగా ప్రయోగించారు. ఎక్స్ రే కిరణాల అధ్యయనం కోసం ముఖ్యంగా రేడియేషన్ స్థితిగతులు తెలుసుకోవడానికి ఎక్స్ పో శాట్ ఉపగ్రహాన్ని ఇస్రో రూపొందించింది. ఎక్స్ రే పొలారి మీటర్ శాటిలైట్‌గా శాస్త్రవేత్తలు దీన్ని పేర్కొన్నారు. పిఎస్ఎల్వి సి-58 రాకెట్ ఆ సిరీస్‌లో 60వది. శాస్త్రవేత్తల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఈసారి కూడా గురితప్పని రాకెట్‌గా గుర్తింపు పొందింది. ముందుగా శాస్త్రవేత్తలు నిర్దేశించినట్లుగానే 22 నిమిషాలకు 20 సెకన్ల ముందే ఈ ఉపగ్రహం నిర్ణీత కక్ష్యను చేరుకుంది. అంతరిక్షంలో ఉపగ్రహం ప్రవేశించిన ఆర్బిట్ ఖచ్చితంగా ఉండటం విశేషం. షార్‌లోని మిషన్ కంట్రోల్ సెంటర్ నుంచి పెద్ద తెరలపై వీక్షిస్తున్న శాస్త్రవేత్తలు ఎక్స్ పోశాట్ ఉపగ్రహం దిగిన క్షణాలను ఆన్‌బోర్డు కెమెరా అందించిన దృశ్యాలను వీక్షించారు. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ ఎక్స్ పో శాట్ ఉపగ్రహ ప్రవేశం తర్వాత వడివడిగా సహచర శాస్త్రవేత్తల వద్దకు వచ్చి అభినందనలు అందుకున్నారు. ఇదిలావుంటే పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (పిఎస్ఎల్వి) రాకెట్ల రూపకల్పన తర్వాత 30 ఏళ్ల వ్యవధిలో ఇప్పటికి 60 ఈ తరహా రాకెట్లు ఇస్రో ప్రయోగించింది. ఈసారి పిఎస్ఎల్వి డిఎల్ తరహాలో కేవలం రెండు అంటే డ్యూయల్ స్ట్రాపాన్ బూస్టర్లతో రాకెట్‌ను రూపొందించారు. ప్రయోగ సమయాన పిఎస్ఎల్వి సి-58 రాకెట్ 44.4 మీటర్ల ఎత్తు, 260 టన్నుల బరువు కలిగి ఉంది. నాలుగు దశలతో నిర్మించిన ఈ రాకెట్ ఏ దశలోనూ వేగం తగ్గకుండా ప్రయాణించింది. హీట్ షీల్డ్ విడిపోయిన తర్వాత కొద్దిసేపు శాస్త్రవేత్తల ముఖాలలో ఉత్కంఠ కనిపించినప్పటికీ ఆ తర్వాత ఒక్కో దశలోనూ విజయవంతంగా ఈ రాకెట్ దూసుకెళ్లింది. భూమికి 650 కిలోమీటర్ల ఎత్తులో ఈ రాకెట్ ఉపగ్రహాన్ని విడిచిపెట్టింది. ఎక్స్ పో శాట్ ఉపగ్రహం బరువు 469 కిలోలు కాగా, బెంగళూరులోని యుఆర్‌రావు శాటిలైట్ సెంటర్‌లో దీనిని రూపొందించారు.

**పిఓఇఎంతో మరో 9 పేలోడ్లు**

పిఎస్ఎల్వి సి-58 రాకెట్ ప్రయోగ లక్ష్యం ఎక్స్ పో శాట్‌ను నిర్ణీత అంతరిక్ష కక్ష్యలో చేర్చడం ప్రధానమైనది అయినప్పటికీ మరో తొమ్మిది సూక్ష్మమైన పేలోడ్లను కూడా ఇందులో ప్రయోగించారు. అయితే అవి రాకెట్ నాలుగో దశలో అమర్చారు. ప్రయోగం విజయవంతమైన తర్వాత ఈ నాలుగో దశ క్రమేణా మరో అంతరిక్ష కక్ష్యకు చేరుకునేలా ఇస్రో పిఎస్ఎల్వి ఆర్బిటల్ ప్లాట్‌ఫారంను ఏర్పాటు చేసింది. అయితే ఈ ద్రవ ఇంధనం కలిగిన నాలుగో దశ ఎంత వేగంతో పయనిస్తోందో ఎప్పటికి నిర్ణీత కృత్రిమ కక్ష్యలోకి ప్రవేశిస్తుందన్నది ఇప్పటికీ తేలలేదు. ఇస్రో ఛైర్మన్ కూడా నాలుగో దశలో ఉన్న తొమ్మిది పేలోడ్లు క్షేమంగా పనిచేస్తాయన్న ఆశాభావం వ్యక్తం చేశారు. శ్రీహరికోటలో సోమవారం నూతన సంవత్సరం రోజున రాకెట్ ప్రయోగం విజయవంతం కావడంతో శాస్త్రవేత్తలు మరింత ఉత్సాహంతో కనిపించారు. అక్కడ వీక్షకుల గ్యాలరీ నుంచి 5వేల మందికి పైగా ఈ రాకెట్ ప్రయోగాన్ని దగ్గరగా చూసి ఆనందించారు.

# హైకోర్టు అదనపు ఎజిగా ఇమ్రాన్ ఖాన్

≫ కార్యదర్శి ఆర్ తిరుపతి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. సిఎంగా రేవంత్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన తర్వాత నల్గొండ జిల్లాకు చెందిన ఎఎజిగా తేరా రజినీకాంత్ రెడ్డిని ప్రభుత్వం నియమించింది. అంతేగాక ఇమ్రాన్ నియామకంతో ఎఎజిల సంఖ్య రెండుకు చేరింది. సుప్రీంకోర్టులో స్టాండింగ్ కౌన్సిల్ స నియామకం కూడా చేసిన విషయం తెలిసిందే.

# అయోధ్య రామమందిరానికి బాలరాముని విగ్రహం ఎంపిక

**అయోధ్య,జనవరి 1:** అయోధ్యలోనిర్మించే రామమందిరంలో బాలరాముని విగ్రహాన్ని ఎంపికచేసారు. మూడు విగ్రహాల్లో 51 అంగుళాలు ఉన్న రాముని శ్యామవర్ణ (నీలిరంగు) విగ్రహాన్ని ఆలయకమిటీ ఖరారుచేసింది. ఎంపికచేసిన ఈ విగ్రహాన్ని అరుణ్‌యోగిరాజ్, కెఎల్ భట్‌లు తయారుచేసారు. అయోధ్య రామమందిరంలోప్రతిష్టించే రాముని విగ్రహాన్ని ఎంపికచేయడానికి శ్రీరామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్టు సమావేశంలో ఓటింగ్ జరిగింది. ప్రత్యేక శిల్పులు రూపొందించిన మూడు నమూనాల్లో ఒకవిగ్రహాన్ని ఎంపికచేసారు. ఇందులో బాలరాముని శ్యామవర్ణ విగ్రహం ఎక్కువ ఓట్లు పొందిన అత్యుత్తమ విగ్రహంగా నిలిచింది. ఈ విగ్రహాన్నే గర్భగుడిలోప్రతిష్టించనున్నారు. ఓటింగ్‌లో బాలరాముని మూడు విగ్రహాలను ప్రదర్శించారు. ఇందుకు 51 అంగుళాలు ఉన్న ఐదేళ్ల రాముని విగ్రహాలను శిల్పులురూపొందించినట్లుట్రస్టు కారనయదర్శి చంపత్‌రాయ్ తెలిపారు. బాలరాముని దైవత్వం కళ్లకు కట్టినట్లు కనిపించే విగ్రహాన్ని ఎంపికచేసినట్లు ఆయన చెప్పారు.ఏడురోజులపాటుజరిగే పవిత్రోత్సవం జనవరి 16వ తేదీ ప్రాయశ్చిత్త కార్యక్రమంతోప్రారంభం అవుతుంది. ఈ వేడుకలో బాలరాముని విగ్రహం ఊరేగింపు ఉంటుంది. ఆచార స్నానాలు, పూజలు, అగ్ని ఆచారాలు వరుసగా ఉంటాయి. జనవరి 22న ఉదయం పూజతర్వాత మధ్యాహ్నం పవిత్రమైన మృగశిర నక్షత్రాన బాలరాముడి మందిరంలోకొలువు దీరనున్నాడు.



అయోధ్య రామాలయంలో విగ్రహాన్ని ప్రతిష్ఠించే గర్భగుడిలోని వేదిక

# రాష్ట్రంలో ఎమ్మెల్యేలు, ఎంపిలపై 117 కేసులు

## విచారణ త్వరగా జరపాలని సిజె ఆదేశం

**హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఎమ్మెల్యేలు, ఎంపిలపై ప్రజాప్రాతినిధ్య చట్టం కింద నమోదైన కేసులను సత్వరం పరిష్కరించాలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే ఆదేశించడంతో కేసుల విచారణను కోర్టులు వేగవంతం చేశాయి. ఇప్పటివరకు పెండింగ్‌లో ఉన్న కేసులు 117 గా గుర్తించారు. దాదాపు 20 నియోజకవర్గాలకు సంబంధించి ఎన్నికల కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. కేసులను త్వరగా పరిష్కరించాలని ఇటీవల సీజే ఆదేశించడంతో విచారణ వేగవంతమయ్యాయి. డిసెంబర్ 31 వరకు పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను హైకోర్టు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. కేసులు పెండింగ్‌లో ఉన్నవారిలో మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీలతో పాటు ప్రస్తుత ప్రజాప్రతినిధుల కూడా కొందరు ఉన్నారు. జిల్లాల వారిగా చూస్తే హైదరాబాద్ పరిధిలోని కోర్టుల్లో 90 కేసులు పెండింగ్ ఉన్నాయి. జయశంకర్ భూపాలపల్లిలో 1, కరీంనగర్‌లో 2, ఖమ్మంలో 1, మహబూబ్‌నగర్ లో 2, మంచిర్యాలలో 1, మేడ్చల్ - మల్కాజిగిరిలో 4, నాగర్ కర్నూలులో 5, నారాయణపేటలో 2, నల్గొండలో 1, రాజన్న సిరిసిల్ల జిల్లాలో 1,రంగారెడ్డిలో 1, సిద్దిపేటలో 2, సూర్యాపేటలో 3, యాదాద్రిభువనగిరిలో 1 కేసు పెండింగ్‌లో ఉన్నది. ఈ కేసులు వివిధ దశల్లో పెండింగ్ ఉన్నాయి. కొన్ని సమన్లు జారీ చేసిన దశలో ఉండగా, మరికొన్ని షూరిటీలు, ట్రయల్స్, ఆర్గ్యుమెంట్స్ దశల్లో ఉన్నాయి. మరికొన్ని స్టేపై కొనసాగుతున్నాయి.

# మేడారానికి 'ముందస్తు' కిటకిట

≫ ఉందంటున్నారు. ప్రస్తుతం పోలీసు అధికారులు మాత్రం గద్దెల ముందు ఏరియా, ఐటిడిఏ క్యాంపు ఆఫీసు ముందు భక్తుల రద్దీ లేకుండా సేవలను అందిస్తున్నారు. అంతేకాకుండా గద్దెల ముందు నుండి చిలకలగుట్ట రోడ్డంతా వాహనాలు నిండిపోతున్నాయి. వాహనాలు ఈ రోడ్డు నిండకుండా పార్కింగ్ ప్రదేశాల్లో నిలిచినట్లు అయితే భక్తులకు ట్రాఫిక్ సమస్య ఏర్పడకుండా ఉంటుంది. ఈ క్రమంలో పార్కింగ్ స్థలాలను ప్రారంభించినట్లు అయితే వాహనాలు నిలిపేందుకు వీలు కలుగుతుంది.

భక్తుల రద్దీ పెరుగుతుండడంతో భక్తులందరూ గద్దెల వద్దకు వెళ్ళేందుకు క్యూలైన్ ఏర్పాటు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. ఆది, బుధ, గురువారాల్లో కాకుండా ప్రతి రోజు కూడా భక్తులు వేలాదిగా తరలి వస్తున్నారు. పొరుగు రాష్ట్రాల నుండి, పొరుగు దేశాల నుండి తరలి వచ్చే భక్తుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతుంది. దీంతో ఎండోమెంట్ అధికారులు ముందు చూపుతో క్యూలైన్‌ను ఏర్పాటు చేసి నట్లు అయితే భక్తులు పోటెత్తిపోకుండా ఉంటుంది. అంతేకాకుండా సమ్మక్క, సారలమ్మ దేవతలను ఇబ్బంది కలుగకుండా సులువుగా దర్శనం చేసుకునే అవకాశం ఉంటుంది. మేడారం పనుల్లో ఆలస్యం అయితే బాగుండదు అని, ఇప్పటికే భక్తుల రాక పెరిగిందని ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం మేడారం, బయ్యక్కపేట జాతర పరిసరాల్లో పర్యటించారు. జంపన్నవాగు, ఊరట్టం ఏరియా, ఆర్టీసీ వై.జంక్షన్ నూతనంగా నిర్మిస్తున్న పనులను పరిశీలించారు. నార్లాపురం, కొత్తూరు ఏరియాలలో గుర్తించిన వీఐపీ పార్కింగ్ నుండి వీవీఐపీ పార్కింగ్ స్థలాలపై శ్రద్ధ పెట్టాలని అన్నారు. పనులు పురోగతిలోకి తేవాలని, పనులు ఎవరికైతే అప్పగించారో వారితో ఒప్పందం ప్రకారం ప్రారంభించమన్నారు. పార్కింగ్ స్థలాల వద్ద గల పొదలను తొలగించి చదును పనులు చూడాలన్నారు. పొరుగు రాష్ట్రాల భక్తులు, వీఐపీలు వస్తున్నారన్నారు. జాతర 40 రోజులే మిగిలిందని, ఆయా 9శాఖల అధికారులు ఎప్పటికప్పుడు పనుల పురోగతిని నివేదిక పంపించాలన్నారు.

ఐటిడిఏ క్యాంపు కార్యాలయంలో ఆయా శాఖల అధికారులతో పనులపై సమీక్షను నిర్వహించారు. ఇప్పటికి పరిశీలన పనులు కూడా పురోగతి లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గద్దెలు, జంపన్నవాగు, చిలకలగుట్ట ఏరియాలలో భక్తులు రద్దీగా ఉంటారు. గత వారం కిందటే పనులను ఆలస్యం చేయవద్దని మంత్రి సీతక్క ఆదేశించడం జరిగిందని, మళ్ళీ వచ్చే సరికి పనుల్లో ఆలస్యం కనిపిస్తే ఎవరిని ఉపేక్షించేది లేదన్నారు. మీరు ఇలాగే నిర్లక్ష్యం చేస్తే బాధ్యత మీదేనని అన్నారు. ఏ పనులు చేసినా చెప్పడానికి ఏముంది అనే విధంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. దేవాదాయ శాఖ ద్వారా కేటాయించిన పనులైతే ఎక్కడ చేపట్టనట్లు కానరావడం లేదన్నారు. ఈ విషయంపై ఈవోను ప్రశ్నించారు. పనులపై ఏమీ చెప్పలేక నీళ్లు నమిలారు. సమ్మక్క పుట్టింటి గ్రామం అయిన బయ్యక్కపేటను సందర్శించారు. సమ్మక్క దేవత గద్దెల వద్ద ఆలయం వద్ద శుభ్రంగా పనులు చేయించాలని పరిశీలించారు. జాతర సమీపిస్తుందని పనులు వేగవంతం చేయాలన్నారు. గ్రామస్తులతో కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే చెప్పాలని పూజార్లను అడిగారు. ఇంకా పనులే ప్రారంభించలేదని తాము చెప్పిన సమస్యలను అధికారులు గతంలో కూడా పట్టించుకోలేదన్నారు. ఆలయం చుట్టూ, గద్దెల చుట్టూ పనులు బాగున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీపీవో వెంకయ్య, పీఆర్‌డీ రవీందర్, ఏఈ భిక్షపతి, ఆర్ అండ్ బీ శాఖ ఉన్నతాధికారులు వెంకటేశం, రఘువీర్, ప్రమోద్, నీటి పారుదల శాఖ అధికారులు, బయ్యక్కపేట గ్రామస్తులు, ఫీల్డ్ అసిస్టెంట్ సమ్మయ్య తదితరులు ఉన్నారు.



సోమవారం న్యూఇయర్ సందర్భంగా సిఎం రేవంత్‌కు ఆశీర్వచనం అందిస్తున్న వేద పండితులు

# తెలంగాణ ప్రజల ప్రేమ, ఆప్యాయత మరువలేను

## గవర్నర్ తమిళిసైకి శుభాకాంక్షలు తెలిపిన సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి1:** నూతన సంవత్సర వేడుకల వేళ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. రాజ్‌భవన్‌లో రేవంత్‌రెడ్డి గవర్నర్‌ను కలిసి అనంతరం గవర్నర్ దంపతులకు శాలువా కప్పి సత్కరించారు. పుష్పగుచ్ఛాలతో శుభాకాంక్షలు తెలియజేశారు. సిఎంతో పాటు స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మంత్రులు సీతక్క,కొండా సురేఖ గవర్నర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. 2024వ ఏడాదికి స్వాగతం పలుకుతూ గవర్నర్ చేపట్టిన ఓపెన్ హౌస్ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు గవర్నర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గవర్నర్ తమిళిసై మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈరోజు సుమారు 3,500 మందిని కలిశానని చెప్పారు. నాలుగు గంటల పాటు పబ్లిక్‌కి అందుబాటులో ఉన్నానని, బోకేలు వద్దు బుక్స్,నోట్ బుక్స్ ఇవ్వమని నా సూచన చాలా మంది రాజ్‌భవన్‌కు వచ్చి బుక్స్ ఇచ్చారని,అందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల ప్రేమ ఆప్యాయత మరువలేనని పేర్కొన్నారు. సోమవారంనాడు గవర్నర్ పేరుతో వాట్సప్ ఛానెల్‌ను లాంచ్ చేశారు. రాజ్‌భవన్‌కి సంబంధించి అన్ని అప్‌డేట్స్ ఈ ఛానెల్‌లో ఉంటాయని తమిళిసై వెల్లడించారు. తెలంగాణ ప్రజలు ఈ సంవత్సరం ప్రతి పనిలో విజయం సాధించాలని ఆమె సూచించారు.

# వేడుకల్లో తాగి ఊగారు

≫ నమోదు చేస్తామని ముం దుగానే ప్రకటించిన పోలీసులు దానికి అనుగుణంగానే ట్రై కమిషనరేట్లలో అనేక చోట్ల డ్రంకన్ డ్రైవ్ దాడులు నిర్వహించారు. ఆదివారంరాత్రి ఎనిమిది గంటలకే మొదలైన ఈ దాడులు సోమవారం తెల్లవారుజాము వరకు కొనసాగాయి . ఈ సందర్భంగా హైదరాబాద్ పరిధిలో 1243 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పోలీసులకు దొరికిపోయారు. ఇందులో 1066 ద్విచక్ర వాహనదారు లు, 42 మంది త్రీ వీలర్లు, 135 మంది ఫోర్ వీలర్లు వున్నారు. పట్టుబడ్డ వారిలో ఇద్దరు మహిళలు, ఇద్దరు ట్రాన్స్ జెండర్లు కూడా వున్నారు. సైబరాబాద్ పరిధిలో మొత్తం 1241 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతూ దొరికిపోయారు. ఇందులో 938 ద్విచక్ర వాహనదారులు, 21 మంది త్రీ వీలర్లు, 275 మంది ఫోర్ వీ లర్లు వున్నారు. ప ట్టుబడ్డ వారిలో ఇద్దరు మహిళలు కూడా వున్నారు. కాగా రాచకొండ పరిధిలో మొత్తం 517 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతూ దొరికి పోయారు. ఇందులో 431 ద్విచక్ర వాహనదారులు, 10 మంది త్రీ వీలర్లు, 76 మంది ఫోర్ వీలర్లు వున్నారు. కాగా డ్రంకన్ డ్రైవ్‌లో పట్టుబడ్డ వారి వాహనాలను జ ప్తు చేసి ఆయా ప్రాంతాలలోని ట్రాఫిక్ పోలీసు స్టేషన్లలో వుంచగా వాహనాలను నడిపిన వారిని సొంత పూచీకత్తు మీద ఆటోలు లేదా మరేదైనా వాహనాలలో ఇళ్లకు పంపించారు. వీరిని వారం రోజుల తరువాత కౌన్సిలింగ్‌కు రావాలని తాఖీదులు ఇచ్చారు. కౌన్సిలింగ్ నాడు వీరికి భారీ జరిమానా లేదా జైలు శిక్ష పడే అవకాశాలునా న్నయి. మొదటిసారి అయితే జరిమానా రెండు సార్లు అయితే రెండింతల జరిమానా విధించడంతో పాటు జైలు శిక్ష పడే వీలుంది. మూడవసారి పట్టుబడితే డ్రైవింగ్ లై సెన్స్ రద్దు చేయడంతో పాటు జరిమానా విధించి జైలుకు తరలించే వీలుంది.

**ఫలించిన పోలీసుల హెచ్చరికలు...పబ్‌లు, ఈవెంట్ల వద్ద కానరాని హంగామా**

ఇదిలావుండగా నూతన సంవత్సర వేడుకల సందర్భంగా పబ్‌లు, ఈవెంట్ల వద్ద హంగామా జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు చేసిన హెచ్చరికలు ఫ లించాయి. పబ్‌లతో పాటు ఈవెంట్ల వద్ద వేడుకలకు వచ్చిన వారిలో మద్యం సేవించిన వారు 95 శాతం మంది పోలీసులు చెప్పినట్లు బుద్ధిగా డ్రైవర్లను నియమించు కుని చడీచప్పుడు లేకుండా ఇళ్లకు వెళ్లిపోయారు. నగరంలోని వివిపి జోన్‌గా పిలువబడే పశ్చిమ మండలంలో అంతా సాఫీగా సాగింది. జెంటిల్‌మెన్ జోన్ ఉత్తర మండ లంలోనూ పెద్దగా హడావిడి కనిపించలేదు. ఇక శివార్లలోని ఫాం హౌస్‌లు, వ్యవసాయ భూముల్లో వెలిసిన మైదానాలలో ఈవెంట్లు జరిగినా అంతా పోలీసుల సూచన ల ప్రకారమే జరిగిం ది. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది డ్రంకన్ డ్రైవ్ కేసులు తక్కువగానే వుండడం గమనార్హం.

## వారం - వర్జ్యం

తేది : 02-01-2024, మంగళవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మార్గశిర మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, బహుళపక్షం
బ.షష్ఠి సా.5.11, పుబ్బ ఉ.11.41
వ.రా.7.48-9.37, దు.ఉ.8.58-9.42
2) రా.10.19-11.03, ఉత్తరాషాఢ కార్తె
శుభసమయం ఉ.7.30-8.30
రాహుకాలం మ.3.00-4.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** విలువైన వస్త్రాలు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి.

**వృషభం :** రాజకీయ, సినిమా రంగాలలోని వారు అనూహ్యమైన అవకాశాలు పొందుతారు.

**మిథునం :** ఇతరుల విషయాలలో జోక్యం తగదు. విద్యార్థులకు అనుకోని అవకాశాలు లభిస్తాయి.

**కర్కాటకం :** కోర్టు కేసుల నుండి బయటపడతారు. ఇంటి నిర్మాణ ఆలోచనలు ముమ్మరం చేస్తారు.

**సింహం :** సోదరులను కలిసి ఆనందంగా గడుపుతారు. శుభవార్తలు వింటారు. దైవదర్శనం.

**కన్య :** కాంట్రాక్టులు దక్కుతాయి. సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు. ఉద్యోగులు పదోన్నతులు పొందుతారు.

**తుల :** ఆర్థికపరిస్థితి అంతంతమాత్రంగా ఉన్నా అవసరాలకు డబ్బు అందుతుంది.

**వృశ్చికం :** ఉద్యోగాలలో చికాకులు ఎదురైనా అధిగమిస్తారు. ప్రయాణాలలో తొందరపాటు వద్దు

**ధనుస్సు :** కీలక నిర్ణయాలలో స్వంత ఆలోచనలు శ్రేయస్కరం. ఇంటా బయటా అనుకూలం.

**మకరం :** చిరకాల సమస్యల నుండి బయటపడతారు. జీవితభాగస్వామి సలహాతో నూతన వ్యాపారం ప్రారంభిస్తారు.

**కుంభం :** ఆరోగ్యం, వాహనాల విషయాలలో చాలా జాగ్రత్త అవసరం. ఆహ్వానాలు అందుతాయి.

**మీనం :** శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది. రాజకీయ రంగాల వారికి అనుకూలంగా ఉంటుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కో౦, హైదరాబాద్

# ప్రభుత్వ సాయం

≫ చంద్రజీత్‌సింగ్, కోశాధికారి ఈ. రాజేందర్ కుమార్‌లతో వివి ధ విభాగాలకు చెందిన అధికారులు, నంద ర్శకులు పాల్గొన్నారు.అనంతరం సొసైటి ప్రతినిధులు ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డిని శాలువ కప్పి మెమెంటోను అందచేసి ఘనం గా సన్మానించారు.

# ఫార్మా సిటీ రద్దులేదు

≫ ఇప్పిస్తామన్నారు. ఆయా దేశాలకు అవసరమైన మ్యాన్‌పవర్‌ను ప్రభుత్వం ద్వారా అందిస్తామన్నారు. తద్వారా యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. రాష్ట్రంలో పెద్ద సంఖ్యలో యువత ఉందని, వారికి ఆసక్తి కలిగిన విభాగాల్లో శిక్షణ ఇప్పిస్తామని సిఎం తెలిపారు. చాలా మంది సీనియర్ అధికారులు ప్రావీణ్యం కలిగిన వారికి శిక్షణ ఇప్పించే అవకాశం ఉందన్నారు.

**100 పడకల ఆసుపత్రి ఉన్న చోట నర్సింగ్ కాలేజీలు**

ఇప్పటికే అధికారాన్ని వికేంద్రీకరించామని, ఉమ్మడి జిల్లాలకు ఇన్‌చార్జ్‌లుగా మంత్రులకు బాధ్యతలు అప్పగించామన్నారు. 100 పడకల ఆసుపత్రి ఉన్న చోట నర్సింగ్ కాలేజీ ఉంటుందని.

నా వద్ద చెప్పేది ఒకటి... చేసేది మరొకటి ఉండదు మూడు కమిషనరేట్లకు కమిషనర్లను నియమించామని, వారికి అవసరమైన సిబ్బంది వారే ఎంపిక చేసుకుంటారన్నారు. శాఖలకు ప్రతిభ కలిగిన అధిపతులను నియమించడం వరకు నేను చూస్తానని. వాళ్ల పరిధిలో అవసరమైన అదధికారులను నియమించుకొని యంత్రాంగం సక్రమంగా పనిచేసేలా వారే చూసుకోవాలన్నారు. అధికారుల నియామకాల్లో సామాజిక న్యాయం కూడా జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. సంస్కరణలు తీసుకొచ్చి స్ట్రీమ్‌లైన్ చేసే పనిలో ఉన్నామన్నారు.' నా వద్ద చెప్పేది ఒకటి... చేసేది మరొకటి ఉండదు' అని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ప్రెస్ అకాడమీ ఛైర్మన్ నియామకం తర్వాతే జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తాం,జర్నలిస్టులకు సంబంధించిన అన్ని సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని, ఇప్పటి నుంచి వంద రోజుల్లో పరిష్కరిస్తామన్నారు.

**3వ తేదీన పిసిసి విస్తృత స్థాయి సమావేశం**

జనవరి 3వ తేదిన పిసిసి విస్తృత స్థాయి సమావేశం ఉంటుందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు పదవులు కేటాయిస్తామన్నారు. పార్టీ కోసం పనిచేసన వారితో నామినేటెడ్ పదవులు భర్తీ చేస్తామన్నారు. నాకు దగ్గరగా ఉంటాడనో, లేదా బంధువనో... పదవులు ఇవ్వడం ఉండదు. ఏది చేసినా విస్తృత ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని పదవులు భర్తీ చేస్తాం అని రేవంత్‌రెడ్డి తెలిపారు.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:01/01/24

DAY - SINGAM SERIES Dr No:220
1st Prize Rs.100000/- 419156
2nd Prize Rs.7000/- 35475
3rd Prize Rs.3500/-
03105 36960 43218 53161 55044
61910 73508 86921 87584 99940
4th Prize Rs.200/-
2556 4029 4666 4964 6209 7000 7567
7978 8656 9080
5th Prize Rs.100/-
0084 0880 2794 3286 4552 5029 6358
7198 7683 8858
6th Prize Rs.50/-
0148 1902 3134 4803 6410 7602 9211
0182 1928 3244 4828 6471 7623 9306
0247 1987 3395 4923 6590 7648 9345
0376 2062 3438 5050 6647 7919 9551
0601 2090 3577 5146 6867 7984 9591
0625 2106 3825 5188 6923 8070 9642
0678 2206 3901 5288 6936 8184 9700
0892 2288 3941 5427 7250 8248 9901
1060 2363 3949 5482 7272 8447 9946
1148 2373 3997 5581 7285 8662 9990
1452 2468 4092 5654 7317 8781
1541 2605 4367 5662 7349 8986
1569 2892 4412 5969 7355 9043
1578 2938 4479 6328 7375 9125
1645 3116 4776 6376 7392 9133

DAY - KUIL SERIES Dr No:220
1st Prize Rs.100000/- 236763
2nd Prize Rs.7000/- 46424
3rd Prize Rs.3500/-
09473 22967 31607 40047 44496
49734 61665 64081 74772 95689
4th Prize Rs.200/-
1741 3469 3627 5278 6250 6668 7310
7801 8171 9949
5th Prize Rs.100/-
0340 0763 1806 2520 4728 5225 6798
8071 8434 9645
6th Prize Rs.50/-
0109 1333 2644 4325 6034 7981 9361
0150 1349 2677 4424 6217 7989 9411
0226 1400 2802 4425 6403 8063 9573
0291 1477 2952 4491 6505 8096 9633
0342 1495 3098 4749 6539 8108 9634
0590 1768 3257 4804 6625 8228 9795
0750 1776 3381 4923 6842 8302 9804
0873 1812 3383 5053 6844 8352 9807
0917 1815 3612 5268 6982 8436 9819
0942 2003 3616 5336 7287 8611 9913
0947 2235 3633 5469 7361 8638
0960 2289 3686 5549 7433 8998
1013 2291 4036 5611 7482 9035
1122 2313 4118 5662 7515 9162
1150 2486 4155 5858 7609 9277

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:01/01/24

DAY - ROSA SERIES Dr No:220
1st Prize Rs.100000/- 653379
2nd Prize Rs.7000/- 58363
3rd Prize Rs.3500/-
02839 11803 20929 35826 45562
49542 52216 69492 92062 95734
4th Prize Rs.200/-
0476 1959 3496 3642 4110 4612 4845
5638 8833 9759
5th Prize Rs.100/-
0560 2479 2825 2829 6595 7971 8312
8530 8797 9918
6th Prize Rs.50/-
0031 1639 3082 4366 5918 7549 9375
0253 1742 3201 4380 5945 7623 9463
0327 1761 3364 4435 6111 7833 9464
0506 1844 3397 4809 6397 7912 9540
0517 1892 3449 5060 6459 8067 9561
0707 2267 3719 5124 6496 8103 9722
0891 2309 3777 5195 6559 8525 9741
0983 2354 3862 5284 6615 8624 9830
1181 2511 3944 5367 6634 8655 9831
1265 2794 3999 5415 6838 8762 9985
1313 2936 4140 5557 6846 8881
1317 3019 4198 5646 6969 8921
1402 3030 4228 5692 7338 9152
1490 3038 4237 5722 7481 9190
1587 3070 4280 5726 7548 9349

DAY - DEAR SERIES Dr No:220
1st Prize Rs.100000/- 176506
2nd Prize Rs.7000/- 30432
3rd Prize Rs.3500/-
11528 13217 22115 36140 39504
40000 42099 44861 48710 73562
4th Prize Rs.200/-
1674 1676 2548 3086 3485 4311 6510
6663 8712 9087
5th Prize Rs.100/-
1991 2664 2860 3267 4243 5025 6373
7134 8045 9549
6th Prize Rs.50/-
0058 1558 2887 4464 5793 8067 8801
0199 1582 3087 4466 5864 8072 8820
0237 1588 3118 4599 5929 8183 8834
0275 1591 3273 4721 5998 8228 8844
0451 1628 3482 4760 6248 8238 9114
0646 1935 3715 4779 6340 8268 9497
0889 2040 3782 5016 6344 8320 9749
0970 2476 3855 5092 6500 8430 9834
0995 2531 3860 5098 6603 8472 9981
1145 2553 3881 5141 6908 8543 9996
1218 2591 3884 5145 7292 8593
1292 2789 3890 5294 7348 8624
1312 2793 3990 5537 7485 8645
1318 2796 4153 5547 7911 8690
1323 2848 4450 5726 7954 8719

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:01/01/24

DAY - THANGAM SERIES Dr No:220
1st Prize Rs.100000/- 359280
2nd Prize Rs.7000/- 84713
3rd Prize Rs.3500/-
01325 04680 05255 06928 46079
58845 60877 61404 82656 85988
4th Prize Rs.200/-
1269 4481 4612 5515 5929 6253 6619
6754 7862 8775
5th Prize Rs.100/-
0638 0764 1843 8303 8427 8634 8636
8864 9014 9800
6th Prize Rs.50/-
0075 1639 3070 4120 5767 8070 9242
0110 1668 3177 4123 5940 8207 9301
0437 1680 3241 4371 6131 8280 9457
0740 1703 3289 4436 6355 8372 9471
0821 2109 3355 4530 6461 8639 9511
0846 2168 3429 4570 6479 8689 9537
0851 2266 3487 4662 6846 8748 9614
0855 2379 3561 4759 6880 8817 9617
0886 2530 3568 4841 6891 8926 9691
1111 2552 3606 5141 7306 8988 9852
1274 2590 3695 5589 7442 9021
1354 2620 3769 5610 7481 9031
1408 2864 3913 5636 7557 9058
1417 2900 3918 5702 7785 9094
1552 2952 4029 5764 8063 9165

DAY - VAIRAM SERIES Dr No:79
1st Prize Rs.50000/- 725298
2nd Prize Rs.7000/- 70693
3rd Prize Rs.3500/-
06625 20132 29638 63738 74358
74655 74763 91464 92243 98648
4th Prize Rs.200/-
0774 2839 3749 4558 5140 5528 8197
8519 9090 9823
5th Prize Rs.100/-
4958 5950 6316 7022 8537 8723 8998
9332 9734 9817
6th Prize Rs.50/-
0027 1247 2662 4387 6322 7586 9086
0030 1301 2786 4517 6344 7625 9177
0203 1323 3112 4576 6347 7660 9288
0435 1527 3128 4694 6463 7880 9413
0454 1591 3273 4770 6464 8029 9481
0466 1633 3395 4890 6549 8144 9572
0488 1852 3484 5049 6620 8228 9683
0538 1909 3619 5246 6746 8374 9730
0580 2008 3737 5373 7290 8491 9801
0770 2177 3876 5403 7305 8590 9952
0881 2228 3922 5480 7325 8602
0911 2259 3970 5812 7351 8854
0971 2320 4079 5947 7353 8978
1135 2450 4180 6270 7473 9016
1173 2488 4241 6296 7490 9038

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:01/01/24

DAY - NALLANERAM SERIES Dr No:220
1st Prize Rs.50000/- 914343
2nd Prize Rs.7000/- 17015
3rd Prize Rs.3500/-
05753 15397 16454 26301 46697
47821 55277 55324 83058 90007
4th Prize Rs.200/-
0630 0840 4033 5625 7188 7775 7953
8824 8855 9650
5th Prize Rs.100/-
1359 2410 3330 4046 5402 5931 6610
7635 8866 9143
6th Prize Rs.50/-
0192 2067 3506 4822 6566 7874 9219
0237 2170 3615 4855 6683 7946 9331
0411 2203 3710 4913 6728 7979 9472
0591 2222 3722 5134 6759 7999 9506
0620 2539 3762 5334 6790 8032 9527
0837 2584 3765 5518 6897 8034 9535
0846 2725 3816 5831 6899 8058 9542
0935 2761 3911 6051 7214 8122 9595
1099 2849 4150 6104 7265 8242 9856
1481 3029 4344 6130 7293 8560 9962
1526 3040 4498 6224 7307 8719
1722 3080 4508 6274 7457 8970
2002 3255 4541 6331 7653 9003
2043 3395 4647 6412 7700 9026
2048 3424 4658 6443 7753 9191

DAY - MANI SERIES Dr No:79
1st Prize Rs.50000/- 893180
2nd Prize Rs.7000/- 18183
3rd Prize Rs.3500/-
15499 16351 22791 40609 57003
72926 81153 90559 92920 93316
4th Prize Rs.200/-
0951 3515 4670 5281 7196 7228 7864
8277 9083 9728
5th Prize Rs.100/-
1686 2173 2564 3008 3790 4238 6278
7426 8187 9907
6th Prize Rs.50/-
0148 2118 3884 5083 6900 8132 9390
0395 2161 3886 5150 6937 8251 9548
0553 2483 4168 5187 6989 8252 9590
0711 2559 4292 5226 7039 8296 9631
0758 2740 4437 5266 7175 8311 9651
0953 2765 4448 5483 7215 8358 9689
1163 2921 4501 5896 7321 8423 9761
1322 2924 4515 5903 7484 8434 9783
1611 2977 4619 6107 7659 8587 9811
1777 3051 4643 6301 7732 8997 9957
1820 3210 4783 6381 7783 9174
1891 3229 4900 6497 7820 9182
1892 3551 4914 6644 7849 9272
1933 3706 4933 6703 7911 9334
1945 3816 4963 6837 7990 9384

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:01/01/24

DAY - KUMARAN SERIES Dr No:220
1st Prize Rs.50000/- 553704
2nd Prize Rs.7000/- 45712
3rd Prize Rs.3500/-
04434 20980 25090 35862 45624
53737 68482 74913 79903 99104
4th Prize Rs.200/-
0629 1204 2306 2979 3407 3555 3685
3841 7082 8894
5th Prize Rs.100/-
0095 1070 1305 1312 1663 1673 7812
7933 8923 9561
6th Prize Rs.50/-
0281 2137 3861 5027 6066 7160 8856
0339 2145 3971 5048 6246 7173 8905
0360 2220 4177 5195 6270 7245 8984
0442 2405 4208 5221 6330 7594 9024
0449 2472 4238 5229 6368 7674 9278
0559 2484 4341 5261 6423 7830 9342
0650 2721 4401 5297 6542 7894 9502
1180 2899 4420 5490 6683 7899 9756
1250 2948 4649 5580 6890 8094 9780
1437 2986 4681 5672 6927 8147 9985
1706 2995 4734 5686 6933 8177
1785 3083 4864 5907 6943 8385
1925 3285 4876 5916 6949 8440
1929 3580 4887 5989 6991 8593
2107 3754 4974 6051 7147 8777

DAY - VISHNU SERIES Dr No:220
1st Prize Rs.50000/- 968478
2nd Prize Rs.7000/- 62346
3rd Prize Rs.3500/-
07503 09205 51890 59578 67412
68975 71803 84506 87459 98301
4th Prize Rs.200/-
0664 1058 1671 2049 4957 5492 6938
7007 8589 8725
5th Prize Rs.100/-
0560 1189 2646 4277 5232 5810 7059
8519 8652 9298
6th Prize Rs.50/-
0072 1069 2229 3511 4928 6726 9005
0075 1132 2287 3514 5006 6833 9025
0085 1148 2344 3562 5132 6881 9186
0244 1237 2400 3605 5439 6914 9261
0270 1247 2505 3687 5591 6925 9268
0338 1366 2524 3857 5922 6955 9479
0377 1491 2672 3905 5923 7107 9567
0576 1532 2685 3934 6263 7231 9677
0608 1590 2821 3980 6269 7287 9843
0622 1646 3056 3987 6323 7759 9868
0631 1686 3175 4367 6391 7945
0659 1763 3179 4632 6499 8437
0866 1850 3189 4673 6641 8512
0868 1948 3356 4690 6691 8645
0965 2037 3417 4861 6720 8784

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:01/01/24

DAY - SWARNALAXMI SERIES Dr No:220
1st Prize Rs.50000/- 237835
2nd Prize Rs.7000/- 61383
3rd Prize Rs.3500/-
15396 26377 37258 48540 59439
61925 72373 72893 94334 94841
4th Prize Rs.200/-
1317 1791 3107 3270 4466 6434 6702
7257 8440 8832
5th Prize Rs.100/-
0503 0686 3955 4228 4376 5436 6448
6471 8859 9965
6th Prize Rs.50/-
0001 1537 3532 5419 6992 7902 9332
0052 1669 3544 5791 7068 7921 9390
0066 1878 3625 5898 7119 7998 9520
0077 2215 3684 5963 7277 8278 9524
0287 2218 3887 6035 7318 8319 9568
0506 2446 3948 6138 7396 8334 9622
0655 2891 3979 6253 7471 8566 9677
0687 2903 4539 6338 7473 8567 9854
0776 3050 4668 6345 7495 8681 9878
0820 3051 4750 6354 7497 8762 9980
0825 3183 4824 6459 7521 8980
0928 3296 4985 6506 7643 9045
0997 3365 5034 6754 7677 9215
1177 3375 5205 6805 7816 9291
1533 3442 5392 6961 7831 9308

DAY - LION SERIES Dr No:79
1st Prize Rs.50000/- 558184
2nd Prize Rs.7000/- 25537
3rd Prize Rs.3500/-
14146 14961 25315 36110 47178
58622 69797 71912 82681 93882
4th Prize Rs.200/-
0140 1045 1593 1710 2040 3227 5899
6206 7517 8386
5th Prize Rs.100/-
0003 0539 0945 0956 2807 3659 4451
6756 8571 9534
6th Prize Rs.50/-
0026 0967 2184 4113 5053 6079 8071
0081 1076 2252 4121 5080 6447 8079
0101 1137 2336 4183 5120 6498 8219
0198 1211 2640 4224 5127 6894 8551
0255 1306 2730 4285 5169 6949 8605
0299 1594 2866 4353 5170 7118 8784
0374 1669 2868 4489 5232 7265 9127
0444 1734 3198 4664 5242 7338 9517
0553 1736 3299 4757 5261 7476 9551
0602 1773 3389 4828 5299 7519 9858
0702 1828 3525 4845 5313 7796
0770 1847 3687 4858 5383 7803
0781 1865 3765 4959 5661 7827
0810 1945 3774 4965 5711 7884
0926 2180 3855 4971 5818 8002

# మద్యం విక్రయాలతో ఒక్క రోజే రూ.125 కోట్ల ఆదాయం

## మూడు రోజుల్లో రూ.658 కోట్ల మద్యం అమ్మకాలు

**హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త :** పండగ ఏదైనా తెలంగాణలో బీర్లు పొంగాల్సిందే. ఇక న్యూ ఇయర్ అయితే, అమ్మకాలు ఏ రేంజ్‌లో ఉంటాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మద్యం అమ్మకాల్లో తెలంగాణ దుమ్ము రేపింది. ఒక్క డిసెంబర్ 31 నాడే రాష్ట్రంలోని 19 మద్యం డిపోల నుంచి ఒక లక్షా 30 వేల కేసుల లిక్కర్, లక్షా 35 వేల కేసుల బీర్ విక్రయాలు జరిగాయి. దీంతో ఆదివారం ఒక్క రోజే ప్రభుత్వానికి మద్యం అమ్మకాల ద్వారా రూ.125 కోట్ల ఆదాయం సమకూరిందని ఎక్సైజ్ శాఖ అధికారులు వెల్లడించారు. కాగా, ఈసారి డిసెంబర్ 31 ఆదివారం కావడంతో మధ్యాహ్నం నుంచే వైన్ షాపుల వద్ద రద్దీ కనిపించింది. న్యూ ఇయర్ సందర్భంగా మద్యం అమ్మకాలు మూడు రోజుల పాటు జోరుగా సాగాయి. డిసెంబర్ 29,30,31 తేదీల్లో కలిపి మొత్తం రూ.658 కోట్ల మద్యం విక్రయాల ద్వారా ప్రభుత్వానికి ఆదాయం సమకూరింది. ఈ మూడు రోజుల్లో ఏకంగా 4.76 లక్షల లిక్కర్ కేసులు, 6.31 లక్షల బీర్ కేసులు అమ్ముడయ్యాయి. దీంతో ఈ మూడు రోజుల్లో ప్రభుత్వానికి భారీగా ఆదాయం సమకూరిందనీ, ఇది గతంతో పోలిస్తే ఎంతో ఎక్కువని ఎక్సైజ్ శాఖ అధికారులు పేర్కొంటున్నారు.

# సూర్యనమస్కారాలతో గిన్నిస్ రికార్డు

## గుజరాత్ ప్రభుత్వ వినూత్న ప్రయోగం

**అహ్మదాబాద్, జనవరి 1:** నూతన సంవత్సర ఆవిర్భావం సందర్భంగా గుజరాత్‌ప్రభుత్వం నూతన రికార్డును నెలకొల్పింది. రాష్ట్రం లోని 108 ప్రాంతాల్లో ఒకేసారి ఎక్కువమంది సామూహిక సూర్యనమస్కారాలుచేసి గిన్నెస్‌బుక్ ప్రపంచరికార్డుల్లోకి ఎకానకరు. ఇందుకు సంబంధించిన ఫోటోలు ప్రధాని నరేంద్రమోడీ తన సోషల్‌మీడియా ఖాతాలోపోస్టుచేసారు. కొత్త యేడాది గుజరాత్ అరుదైన రికార్డుతో స్వాగతించింది. 108 వేదికల్లో ఒకేసారి అత్యధికమంది సూర్యనమస్కారాలు చేసి గిన్నిస్ వరల్డ్‌రికార్డు నెలకొల్పింది. మన సంస్కృతి సాంప్రదా యాల్లో 108 సంఖ్యకు ఎంతప్రాముఖ్యత ఉందో మనకు తెలుసు. యోగాపట్ల మనకున్న నిబద్ధతకు మన సాంస్కృతిక వారసత్వానికి ఇది నిదర్శనం అంటూ ప్రధానిమోడీ రాసారు. ప్రతి ఒక్కరూ రోజువారి దినచర్యలో సూర్య నమసానకరాన్ని భాగంచేసుకోవాలని మోడీ కోరారు. ఈ కార్యక్రమంలో సుమారు నాలుగు వేల మందికిపైగా పాల్గొన్నారు. 51 విభిన్న కేటగిరీల్లో ఈ సూర్య నమస్కా రాలను ప్రదర్శించారు. మోతేరా సూర్య దేవాలయంలో జరిగిన ఈ రికార్డుబ్రేకింగ్ కార్య క్రమంలోముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, హోంమంత్రి హర్షసంఘ్వి, పలువురు విద్యా ర్థులు, వృద్ధులు, యోగా ఔత్సా హికులు తదిత రులు పాల్గొన్నారు. ఈ కార్య క్రవ ానికి గిన్నిస్ బుక్ ఆఫ్ ప్రపంచ రికార్డుల ప్రతి నిధి కూడా హాజర య్యారు. అత్యధిక సంఖ్యలో ఒకేసారి సూర్య నమస్కారాలు చేయడంతో ఇదే తొలిరికార్డు అని గిన్నిస్‌ప్రతినిధి తెలిపారు.



# సిటీపోలీసు విభాగం ఆధ్వర్యంలో నూతన వత్సర వేడుకలు

## కుటుంబసభ్యులతో కలిసి పాల్గొన్న కొత్వాల్ శ్రీనివాస్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త :** నగర పోలీసు విభాగం ఆధ్వర్యంలో ఆదివారం అర్ధరాత్రి పలుచోట్ల నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు సిటీ కొత్వాల్ కొత్తకోట శ్రీనవాస్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. చార్మినార్‌తో పాటు సికింద్రాబాద్, కోఠి, కంట్రోల్ రూం సహా మరికొన్ని చోట్ల ఈ వేడుకలు జరగగా అన్ని చోట్ల కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన పోలీసులతో పాటు నగర ప్రజలకు కొత్త ఏడాది శుభాకాంక్షలు తెలిపా రు. 2024లో సిటీ పోలీసులు ప్రజల రక్షణకు మరింత కృషి చేసేలా చూస్తామని ఆయన అన్నారు. ఈ క్రమంలో బేసిక్ పోలిసింగ్ మరింత పటిష్టంగా తీర్చిదిద్దుతామని ఆయన తెలిపారు.

కొత్త ఏడాదిలో ప్రజలకు అన్నీ శుభాలు జరగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శాంతి భద్రతల అదనపు పోలీసు కమిషనర్ విక్రం సిం గ్ మాన్, ట్రాఫిక్ విభాగం అదనపు పోలీసు కమిషనర్ విశ్వప్రసాద్, సిసిఎస్ జాయింట్ సిపి రంగనాథ్, సాయుధ బలగం జాయింట్ సిపి సత్యనారాయణతోపాటు ఆ యా జోన్ల డిసిపిలు ఇతర అధికారులు పాల్గొన్నారు.



చార్మినార్ వద్ద జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్న కొత్వాల్ శ్రీనివాస్‌రెడ్డి. చిత్రంలో సిటీ పోలీసు ఉన్నతాధికారులు

# కొడంగల్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీకి రూ. లక్ష విరాళం

## ఇంటర్ విద్య జెఎసి సంఘం

**హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన నియోజకవర్గ అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన కొడంగల్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ(కాడా)కి ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ఇంటర్ విద్య జేఏసీ ఛైర్మన్ పి మధుసూదన్‌రెడ్డి రూ. లక్ష విరాళం ఇచ్చారు. కొడంగల్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచి రాష్ట్ర ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డికి మధుసూదన్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. కొడంగల్ వాసిగా ఆ ప్రాంతం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికై రాష్ట్ర ప్రభుత్వాన్ని నడిపిస్తూ.. ప్రజా పాలనను ప్రారంభించిన యువకిశోరం రేవంత్‌రెడ్డికి తన మానసపుత్రిక అయిన కాడాకి తనవంతు సహకారంగా రూ. లక్ష విరాళంగా ఇస్తున్నట్టు తెలిపారు. ఇందుకు సంబంధించిన రూ. లక్ష చెక్‌ను మధుసూదన్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో కలిసి అందజేశారు. త్వరలోనే తమ అసోసియేషన్‌కి చెందిన లెక్చరర్లు.. తన మిత్రులు కూడా విరాళం ఇవ్వాలని నిర్ణయించినట్టు మధుసూదన్‌రెడ్డి తెలిపారు. తనది కూడా కొడంగల్ నియోజకవర్గమని.. తాను కొడంగల్ నియోజకవర్గపు ఓటరును అని తమ నియోజకవర్గ అభివృద్ధిలో తాను భాగస్వామిని కావాలనే ఉద్దేశంతో తాను కాడాకి విరాళం ఇచ్చినట్టు తెలిపారు.


దక్షిణ మధ్య రైల్వే

Follow us on @SCRailwayindia

మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను చూడవచ్చును.

**టెండర్ ప్రకటన నం. LGD/L/12/2023-24/OT, తేదీ: 29.12.2023**

PUB/0001

భారత రాష్ట్రపతి తరఫున Dy.CEE/LGDS టెండర్ నం. LGD/L/13/2023-24/OTకు ఇ-టెండర్లు కోరుతున్నారు -ఇ-టెండర్- ముగింపు తేదీ 29.01.2024 మ.15.00 గం. వద్ద. బిడ్డర్‌లు తమ ఒరిజినల్/సవరించబడిన బిడ్స్‌ను ముగింపు తేదీ మరియు సమయం వరకు మాత్రమే దాఖలు చేయగలుగుతారు. ఈ టెండర్‌కు చేతిరాత ఆఫర్‌లు అంగీకరించబడవు. మరియు అటువంటి ఆఫర్‌లు వచ్చినా పట్టించుకోబడవు.

కాంట్రాక్టరులు ఈ టెండర్‌కు, టెండర్ డాక్యుమెంట్ ధర మరియు బయానా (బిడ్ సెక్యూరిటీ) నగదు రూపేణా ఇ-పేమెంట్ గేట్ వే ద్వారా లేదా భారత దేశంలోని ఏ షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్ నుండి బ్యాంక్ గ్యారంటీ బాండ్‌గా లేదా టెండర్ డాక్యుమెంట్‌లలో పేర్కొనబడిన విధంగా డిపాజిటెడ్ చేయవలెను. బ్యాంక్ గ్యారంటీ బాండ్, అనుబంధం-VIA ప్రకారం, బిడ్ చెల్లుబాటు కాలం ఆవల 90 రోజుల కాలం కొరకు చెల్లుబాటు కలిగివుండవలెను. ఒరిజినల్ బ్యాంక్ గ్యారంటీ, టెండర్ డాక్యుమెంట్‌లో సూచించిన విధంగా నామినేటెడ్ చేయబడిన అధికారికి స్వయంగా, బిడ్స్ దాఖలు యొక్క చివరి గడువు 5 పని రోజులలోపుగా అందచేయవలెను. ఇ-టెండరింగ్ పోర్టల్ పై (IREPS) బిడ్స్‌తో, B.G. యొక్క స్కాన్డ్ కాపీ దాఖలు చేయకపోతే మరియు /లేదా నిర్దేశిత కాలంలో ఒరిజినల్ B.G. దాఖలు చేయలేకపోయినా మొత్తానికి బిడ్ పూర్తి తిరస్కరణకు గురి అవుతుంది.

1. టెండర్ నం.: LGD/L/13/2023-24/OT పని వివరణ : CWS/LGD లో (ఎలక్ట్రికల్ పోర్షన్) సబ్ స్టేషన్‌ల మ్యానింగ్, మరియు EOT క్రేన్‌లు, మెషీన్‌లు యొక్క వార్షిక నిర్వహణ. ప్రకటించబడిన విలువ : (రూ) 93,07,113/- (రూపాయలు తొంభై మూడు లక్షల ఏడు వేల, ఒక వంద మరియు పదమూడు మాత్రమే). బిడ్ సెక్యూరిటీ : (రూ) 1,86,200/-. పూర్తి చేయు కాలం : అంగీకార పత్రం జారీ అయిన తేదీ నుండి 24 నెలలు. ముగింపు తేదీ : 29.01.2024 మ.15.00గం. వద్ద.

టెండర్ పూర్తి వివరాలు చూసేందుకు వీలుగా నోటీస్ బోర్డ్ ఉండే స్థలం : డిప్యూటీ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ కార్యాలయం, క్యారేజీ వర్క్ షాప్, లాలాగూడ, సికింద్రాబాద్ 500017.

డిప్యూటీ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, CW, లాలాగూడ, సికింద్రాబాద్.

A0001

తదుపరి టెండరు నిబంధనలు / వివరాల కొరకు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కొరకు వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in వద్ద దర్శించండి.


# అనాథ మహిళలకు పోలీసులు ఆశ్రయం

**హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త:** మారుతున్న కాలంలో సమాజంలో వచ్చిన పెదధోరణుల వల్ల అయిన వారే కాదనడంతో అనేక మంది మతిస్థిమితం కోల్పోయి ఊరుకాని ఊళ్లకు చేరి అనాధలుగా మారుతుండగా వారిని పోలీసుల సహకారంతో స్వచ్ఛంద సంస్థలు ఆదరిస్తున్నాయి. ఇటువంటి ఉదంతమిది. తెలుగు రాష్ట్రాలకు చెం దినన లుగురు మహిళలు ఇలాంటి పరిస్థితుల్లోనే మతిస్థిమితం కోల్పోయి అనాధలుగా గుజరాత్ రోడ్లపై తిరుగుతుండగా అక్కడి మానవ్ జ్యోత్ అనే స్వచ్ఛంద సంస్థ చేర దీసి సపర్యలు అందించగా వారి ఆచూకి తెలిసింది. తమ కుటుంబ సభ్యులే తమను కాదని, సమీపంలోని రైల్వే స్టేషన్‌లో కనిపించిన రైల్లో ఎక్కించారని, దీంతో తా ము మానసికంగా కృంగిపోయి ఇలా మారామని నలుగురు మహిళలు చెప్పారు. ఈ నలుగురిలో తెలంగాణకు చెందిన ఐశ్వర్య (55)తో పాటు ఎపికి చెందిన గోపు లక్ష్మి (48), స్వీటీ (45), నూరా (45) వున్నారు. ఈ నలుగురు చాలా కాలంగా గుజరాత్ లో మతిస్థిమితం కోల్పోయి రోడ్లపై తిరుగుతుండగా అక్కడి మానవ్ జ్యోత్ అనే స్వచ్ఛంద సంస్థ చేరదీసి సపర్యలు చేసి వారిని పూర్వస్థితికి తెచ్చింది. అనంతరం వీరిని సొంత వూళ్లకు వారి కటుంబ సభ్యుల వద్దకు లేదా నగరంలోని ఏదైనా స్వచ్ఛం ద సంస్థకు పంపి ఆదరించాలని మానవ్ జ్యోత్ సంస్థ ప్రతినిధులు సిటీ కొత్వాల్ శ్రీనివాస్ రెడ్డిని కోరారు. దీనికి స్పందించిన ఆయన నగర పోలీసు విభాగం ఆధ్వర్యం లోని మహిళా భద్రత విభాగం డిసిపి కవిత నేతృత్వంలో ఒక బృందాన్ని ఏర్పాటు చేసి గుజరాత్‌కు పంపారు. ఈ బృందంలో సీనియర్ మహిళా జర్నలిస్టు గీత కూడా వున్నారు. కాగా ఈ బృందం గుజరాత్‌కు వెళ్లి మానవ్ జ్యోత్ సంస్థలో ఆశ్రయం పొందుతున్న ఐశ్వర్య, గోపు లక్ష్మి, స్వీటీ, నూరాలను సోమవారం నాడు హైదరాబాద్ తరలించారు. అనంతరం వీరిని నగరంలోని సయోధ్య హోం ఫర్ వుమెన్ అనే సంస్థకు తరలించారు. ప్రస్తుతం ఆ నలుగురు ఆరోగ్యంగానే వున్నారు. ఈ సందర్భంగా మహిళా భద్రత విభాగం డిసిపి కవిత మాట్లాడుతూ గుజరాత్‌లోని మానవ్ జ్యోత్ సంస్థలో మరికొందరు దక్షిణాది రాష్ట్రాల వారు అనాధలుగా వున్నారని, తెలుగు రా ష్ట్రాలకు చెందిన వారిని సిటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు తాము హైదరాబాద్‌కు తీసుకువచ్చి మరో హోంలో ఆశ్రయం కల్పించామని తెలిపారు. సమాజం లోని వింత పోకడల వల్లే ఇటువంటి దుష్పరిణామాలు చోటుచేసుకుంటున్నాయని ఆమె ఆవేదన చెందారు.



గుజరాత్‌లోని హోంలో మతిస్థిమితం లేకుండా ఉన్న నలుగురు తెలుగువారిని కాపాడిన సిటీ పోలీసులు

## నేడు బిజెపి కేంద్ర కార్యాలయంలో

# అయోధ్య రామమందిర ప్రాణప్రతిష్ఠ కార్యక్రమ సమీక్ష

## ఢిల్లీకి వెళ్తున్న రాష్ట్ర నేతలు

**హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త :** భారతీయ జనతా పార్టీ కేంద్ర కార్యాలయంలో అయోధ్య రామమందిరం ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమ సమీక్ష మంగళవారం జరగనుంది. ఈ సమావేశం బిజెపి జాతీయ అధ్యక్షులు జగత్ ప్రకాష్ నడ్డా అధ్యక్షతన జరగనుందన్నారు. ఈ కార్యక్రమానికి దేశ వ్యాప్తంగా నేతలతోపాటు, రాష్ట్రం నుంచి భార తీయ జన తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, బిజెపి శాసనసభ్యులు వెంకటరమణారెడ్డి, సూర్య నారాయణగుప్త, బిజెపి సీనియర్ నేతలు చింతా సాంబ మూర్తి, అందెల శ్రీరాములు యాదవ్‌లు పాల్గొననున్నారు.

# విజయ పాలల్లో కల్తీ !

## చక్కెర, ఉప్పు కలుపుతున్న స్వార్థపరులు

## కొనుగోలు కేంద్రాల సిబ్బంది సహకారం

## ఎస్ఎన్ఎఫ్ కోసం కల్తీకి పాల్పడుతున్న పరీక్షల్లో నిర్ధారణ

**హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త :** పాలు, పాల ఉత్పత్తుల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్న తెలంగాణ పాల ఉత్పత్తిదారుల సమాఖ్య నేతృత్వంలోని విజయ డెయిరీలో కొందరు స్వార్థపరుల కారణంగా సంస్థ అప్రదిష్ట పాలవుతోంది. విజయ డెయిరీకి చెందిన పాల కొనుగోలు కేంద్రాల్లో పనిచేస్తున్న కొందరు సిబ్బంది సహకారంతో పలువురు పాడి పశువుల యజమానులు చక్కెర, ఉప్పు కలిపి పాలల్లో కల్తీ చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలోని సిద్దిపేట్ జిల్లాలోని నాలుగు మండలాల్లోని విజయ డెయిరీ పాల కొనుగోలు కేంద్రాల్లోన పనిచేస్తున్న కొందరు రైతులు పాలలో చక్కెర, ఉప్పు కలుపుతున్నట్లు పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. పాలలో ఎస్ఎన్ఎఫ్ (సాలిడ్స్ నాటే ఫ్యాట్) పెంచడానికి ఈ రకకమైన కల్తీకి పాల్పడుతున్నట్లు నివేదించబడింది. పాలల్లో ఎస్ఎన్ఎఫ్ ఎక్కువగా ఉంటేనే రైతులకు అధిక ధరలు లభిస్తాయని పశు సంవర్ధక శాఖ అధికారులు చెబుతున్నారు. సాధారణంగా ఆవు పాల్లో కనీసం 8 సాలిడ్స్ నాటే ఫ్యాట్, గేదె పాలల్లో కనీసం 8.5 ఎస్ఎన్ఎఫ్ ఉండాలి. అయితే పసవుల దాణా సరిగా లేకపోవడంతో కొందరు పశువుల యజమానులు ఎస్ఎన్ఎఫ్‌ను ఆ స్థాయిలో నిర్వహించ లేకపోతున్నారు. దీంతో కొందరు కొనుగోలు కేంద్రాలలో పనిచేస్తున్న సిబ్బంది సహకారంతో కల్తీకి పాల్పడుతున్నారని అంటు న్నారు. ఈ నేపథ్యంలోనే పాలల్లో పంచదార, ఉప్పు కలిపి ఉండటాన్ని గమనించిన విజయ డెయిరీ అధికారులు చేర్యాల, మద్దూరు, కొమురవెల్లి మండలాల్లోని నాలుగు గ్రామాలకు చెందిన పాలను ఇటీవల హైదరాబాద్ నుండి రెండు సార్లు వెనక్కి పంపించారు. ఈ కల్తీని గుర్తించిన అధికారులు పాలను హైదరాబాద్ నుండి రెండు సార్లు వెనక్కి పంపించారు. కాగా రెండు రోజుల క్రితం పాలను హైదరాబాద్‌కు పంపకుండా స్థానియ విజయ డెయిరీ మేనేజర్ అడ్డుకున్నారు. అనంతరం చేర్యాలలోని బల్క్ మిల్క్ కొనుగోలు కేంద్రం ఆవరణలో దాదాపు 52 డబ్బాలలోని 1,000 లీటర్ల పాలను పారబోశారు. దీంతో పలువురు పశువుల యజమానులు అడ్డుకుని నిర్వాహకులతో వాగ్వాదానికి దిగారు. ఈ పరిస్థితుల్లో పాలల్లో చక్కెర, ఉప్పు కల్తీ జరుగుతున్నట్లు ఆధారాలతో సహా చూపించారు.

### పాలల్లో కల్తీ నిర్ధారణ:

### విజయ డెయిరీ డిడి గోపాల్‌సింగ్

కాగా వీటిపై విజయ డెయిరీ డిప్యూటీ డైరెక్టర్ గోపాల్‌సింగ్ మాట్లాడుతూ పూర్తి స్థాయిలో పాలను పరీక్షలు నిర్వహించామన్నారు. ఇందులో కల్తీ జరిగినట్లు నిర్ధారణ అయిందని, దీనికి సంబంధించిన ఆధారాలు కూడా లభించాయని చెప్పారు. విజయ డెయిరీ చీఫ్ క్వాలిటీ కంట్రోలర్ రాజ్ కుమార్ స్పందిస్తూ పాడి పశువుల పెంపకం దారులు ప్రతీ రోజూ మూడు పూటలు పచ్చిగడ్డి, ఒక భాగం ఎండు గడ్డితో పాటు, రోజుకు రెండు సార్లు 100 గ్రాముల మినరల్ మిక్స్‌డ్ వంటి పోషకా హారాన్ని తప్పనిసరిగా అందించాలన్నారు. పశు వుల యజమానులు ఆవులు, గేదెలకు ధాన్యాలు, ఊక, గుజ్జు, గుళికలు, మినుములు, ప్రొటీనన కేకులు, వ్యవసాయ, పారిశ్రామిక ఉప ఉత్పత్తులను కలిగి ఉండే మిశ్రమ ఆహార పదార్థాలను కూడా దాణాగా వేయాలన్నారు.

# తిరుపతి లడ్డూ కౌంటర్లను స్పాన్సర్ చేసిన ఎస్‌బిఐ

**హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త :** తిరుమల తిరుపతి ఆలయంలో లడ్డూ కౌంటర్లను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్పాన్సర్ చేసింది. ఈ మేరకు దీనికి గాను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పేరుతో తిరుమల లడ్డూ కాంప్లెక్స్‌లోని ఐదు లడ్డూ కౌంటర్లకు సంబంధించిన కార్యకలాపాలను అందుబాటులోకి తీసుకొచ్చింది.

లడ్డూ కాంప్లెక్స్‌లో తిరుమల తిరుపతి ఆలయ ఎగ్జిక్యూటివ్ అధికారి ఏవీ ధర్మారెడ్డి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎండి శ్రీనివాసశెట్టి సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అనంతరం ధర్మారెడ్డి చేతుల మీదుగా కొత్త కౌంటర్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవ స్థానం, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులు పాల్గొన్నారు.

# ఎంజిబిఎస్‌లో ఆర్టీసి నూతన సంవత్సర వేడుకలు

## ఉద్యోగులతో కలిసి కేక్ కట్ చేసిన ఎండి సజ్జనార్



ఎంజిబిఎస్‌లో ఆర్‌టిసి ఉద్యోగులు,ప్రయాణికులతో కలిసి నూతన సంవత్సరం వేడుకల్లో పాల్గొని కేక్‌కట్ చేస్తున్న ఆర్‌టిసి ఎండి సజ్జనార్(ఐపిఎస్)

**హైదరాబాద్ (అఫ్జల్‌గంజ్), జనవరి 1, ప్రభాత వార్త:** మహాత్మాగాంధీ బస్‌స్టేషన్ ప్రాంగణంలో నూతన సంవత్సరం వేడుకలను తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టిఎస్ ఆర్‌టిసి) సోమవారం నిర్వహించారు. ఈ వేడు కల్లో టిఎస్‌ఆర్‌టిసి ఎండి విసి సజ్జనర్ పాల్గొన్ని ప్రయాణికులు, ఉద్యోగు లతో కలిసి ఆయన కేక్ కటింగ్ చేశారు. అనంతరం ప్రయాణికులకు, ఉద్యోగులకు శుభా కాంక్షలు తెలిపారు. అంతకు ముందు ఆయన మహాత్మా గాంధీ బస్‌స్టేషన్‌లోని ప్లాట్‌ఫామ్ వద్దకు చేరుకుని ప్రయాణికులతో ముచ్చటించారు. బెంగళూర్, కోదాడకు వెళ్తున్న బస్సుల్లో ప్రయాణిస్తున్న వారితో మాట్లాడారు. ప్రయాణికులకు గులాబీలను అందించి న్యూఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం ఆర్‌టిసి ప్రయాణికులు సంస్థను ఎంతో ఆదరించారని గుర్తు చేశారు. గత ఏడాది మాదిరిగానే ఈ యేడుకూడా ప్రయాణికుల ఆదరాభిమానాలు సంస్థపై ఉండాలని ప్రయాణికులను కోరారు. ఈ కొత్త యేడాదిలో సంస్థకు మంచి ఫలితాలు రాబోతున్నాయన్నాని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన మహాలక్ష్మి, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణి సౌకర్య పథకం విజయ వంతంగా అమలవుతుందని చెప్పడానికి సంతోషంగా ఉందన్నారు. ఇప్పటి వరకు దాదాపుగా 6కోట్ల60పైగా మహిళలను క్షేమంగా, సురక్షితంగా గమ్యస్థానాలకు చెర్చామన్నారు.

ఈ స్కీం ప్రకటించిన 48 గంటల్లోనే రాష్ట్రవ్యాప్తంగా అమలు చేశామన్నారు. రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ సంస్థను అభినందించినట్లు చెప్పారు. ప్రభుత్వం తరుపున అన్ని విధాలుగాసహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. టిఎస్ ఆర్‌టిసి ప్రయాణికులు,సిబ్బంది రెండు కండ్లలాంటి వారన్నారు. ఒక వైపు ప్రయాణికులకు మెరుగైన సేవలు, అందిస్తూనే, ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా మరిన్ని కొత్త బస్సులను కొనుగోలు చేయాలని, టిఎస్‌ఆర్‌టిసి యాజమాన్యం నిర్ణయిం చిందన్నారు. విడతలవారీగా ప్రయాణి కులకు కొత్త బస్సులను అందు బాటులోకి తీసుకు వచ్చేలా ప్లాన్ చేసిందని వెల్లడించారు.

### ప్రయాణికులకు సన్మానం

నూతన సంవత్సరం సందర్భంగా ఎన్నో ఏళ్లుగా ఆర్‌టిసి బస్సుల్లో ప్రయాణిస్తూ సంస్థను ఆదరిస్తున్న ప్రయాణికులకు ఎండి విసి సజ్జనార్ సన్మానించారు. స్వాతి, నారాయణ, మల్లేష్, గోపాల్‌రెడ్డి, షాబుద్దిన్‌ల ను శాలువలతో సత్కరించారు. ఈ కార్య క్రమలో టిఎస్‌టిఆర్‌టిసి సివోవో డాక్టర్ రవిం దర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు ముని శేఖర్, కృష్ణకాంత్, పురుషోత్తం, వెంకటే శ్వర్లు, ఫైనాన్స్ అడ్వైజర్ విజయపుష్ప, సిఎంఇ రఘునాథరావు, సిఈఐటి రాజశేఖర్, రంగారెడ్డి జిల్లా ఆర్.ఎం శ్రీధర్ తదితరులు అధికారులు పాల్గొన్నారు.


**BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL-II**
At: Triveni Complex, 1st Floor, Abids, Hyderabad

**O.A. No. 41 of 2023**

Between
HDFC Bank Ltd., ...Applicant
AND
Mr. Quadro Facility Management Pvt Ltd. ...Defendant/s

**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**

To,
1. **Quadro Facility Management Private Limited,** Rep By its Managing Director, Mr. Nadimpali Kiran Verma, D. No. 1240, S A Society, Khanamet, Hitech City, Madhapur, Serilingampally, Hyderabad - 500018.
2. **Nadimpali Kiran Verma,** S/o. N. Rama Krishna Raju, Age:42 Years, Occ: Business, F. No. 204, Poojitha Residency, Mythila Nagar, Pragathi Nagar, Hyderabad - 500055. ... Defendant/s

Please take the Summons in the above **O.A. No. 41/2023** filed by the Applicant for Recovery of money of **Rs. 77,80,501.64/-** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"Vaartha"** daily newspaper and posted the matter to **05-02-2024.**

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are hereby required to show cause on **05-02-2024 at 10.30 a.m.** at Debts Recovery Tribunal–II, 1st floor, Triveni Complex, Abids, Hyderabad - 500001 in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this the day **26th of December, 2023.**
(By order of the Court)
**Signature of the Officer Authorised to issue Summons**



**BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL-II**
At: Triveni Complex, 1st Floor, Abids, Hyderabad

**O.A. No. 79 of 2023**

Between
HDFC Bank Ltd., ...Applicant
AND
Mr. Thomas Sam ...Defendant/s

**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**

To,
1. **Thomas Sam,** S/o. Thomas, Age: 57 Yeras, Occ: Self Employed, Bunglow No. 21, Prestige Dream Valley, Survey No. 92, 93, 94, 96, 97, 106 and 107, Katedan Village, Shivramapally, Rajendra, Hyderabad - 500052. **Also at: Thomas Sam,** S/o. Thomas, C/o. Shanna Exports Co-Sea Foods Exports, Age-57 Years, Occ: Self Employed, Prestige Dream Valley, Survey No. 92, 93, 94, 96, 97, 106 and 107, Katedan Village, Shivramapally, Rajendra, Hyderabad - 500052. **Also at: Thomas Sam,** S/o. Thomas, Chellimattom House, Vellore PO, Kottyam, Kerala - 686501. **... Defendant**

Please take the Summons in the above **O.A. No. 79/2023** filed by the Applicant for Recovery of money of **Rs. 28,30,785.28/-** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"Vaartha"** daily newspaper and posted the matter to **05-02-2024.**

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are hereby required to show cause on **05-02-2024 at 10.30 a.m.** at Debts Recovery Tribunal–II, 1st floor, Triveni Complex, Abids, Hyderabad - 500001 in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this the day **26th of December, 2023.**
(By order of the Court)
**Signature of the Officer Authorised to issue Summons**



**DhanlaxmiBank**

బంజారా హిల్స్ శాఖ
ట్రెండ్ సెట్ టవర్స్,
గ్రౌండ్ ఫ్లోర్, 8-2-289/10
రోడ్ నం.2, బంజారా హిల్స్
హైదరాబాద్, తెలంగాణ 500034
www.dhanbank.com

ప్రాంతీయ కార్యాలయం-హైదరాబాద్
ట్రెండ్‌సెట్ టవర్స్,
గ్రౌండ్ ఫ్లోర్, 8-2-289/10,
రోడ్ నం.2, బంజారాహిల్స్,
హైదరాబాద్, తెలంగాణ-500034.

**స్వాధీనతా ప్రకటన**
**(స్థిరాస్తుల కొరకు) (నిబంధన 8(1))**

ఇది ఇలా ఉండగా :
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (2002 యొక్క 54) క్రింద ఈ దిగువ సంతకందారుడు **ధనలక్ష్మి బ్యాంక్ లిమిటెడ్** అధీకృత అధికారి అయినందున, మరియు సెక్షన్ 13(12) నిబంధన 3 తో చదువబడే సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ రుణగ్రహీతలకు 04-10-2023 తేదీన ఒక డిమాండ్ నోటీస్ రుణగ్రహీత **శ్రీ పున్నా నాగరాజు S/o. పున్నా జనార్థన్,** ప్లాట్ నం.1, వెస్ట్ పార్ట్, గ్రౌండ్ ఫ్లోర్, రామిడి హిల్స్, అల్మాస్‌గూడ, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-500005 వద్ద కూడా: శ్రీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, ఇం.నం.13-18-74, ఇండియన్ బ్యాంక్ ప్రక్కన, వి.వి.నగర్ రోడ్, రోడ్ నం.3, కమలానగర్, చైతన్యపురి, హైదరాబాద్ 500060 మరియు **శ్రీమతి పున్నా రాజ్యలక్ష్మి, W/o. పున్నా నాగరాజు,** ప్లాట్ నం.1, వెస్ట్ పార్ట్, గ్రౌండ్ ఫ్లోర్, రామిడీ హిల్స్, అల్మాస్‌గూడ, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-500005 వద్ద కూడా : శ్రీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, ఇం.నం.13-18-74, ఇండియన్ బ్యాంక్ ప్రక్కన, వి.వి.నగర్ రోడ్, రోడ్ నం.3, కమలానగర్, చైతన్యపురి, హైదరాబాద్-500060లకు ప్రకటనలో పేర్కొన్న సొమ్ము రూ.36,40,703.54 (రూపాయలు ముప్పై ఆరు లక్షల నలభై వేల ఏడువందల మూడు మరియు యాభై నాలుగు పైసలు మాత్రమే) సదరు నోటీస్ స్వీకరణ తేదీ నుండి 60 రోజులలో 04-10-2023 నాటికి బకాయి మొత్తం తిరిగి చెల్లించవలసినదిగా పిలుపునిస్తూ డిమాండ్ నోటీస్ జారీ చేసినారు. రుణగ్రహీత బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002, యొక్క నిబంధన 8తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క ఉప విభాగం (4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ సంతకందారుడు ఇందులో క్రింద వివరింపబడిన ఆస్తిని 30 తేదీన డిసెంబర్ 2023న స్వాధీనంచేసుకొన్నారని ఈ విషయమై ఇందుమూలంగా నోటీస్ ఇవ్వడమైనది.
రుణగ్రహీతను ప్రత్యేకంగాను, మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించునది ఏమనగా ఆస్తికి సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరుపరాదు. ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరిపినా, బకాయి మొత్తం **రూ.37,38,296.54,** 04-12-2023 నాటికి బకాయి మొత్తం మరియు తదుపరి వడ్డీ మరియు దానిపై ఇతర ఛార్జీలు ధనలక్ష్మి బ్యాంక్ లిమిటెడ్ యొక్క చార్జికిలోబడి వుండునని ప్రకటించడమైనది. చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క ఉప విభాగం(8) ఏర్పాట్లు ప్రకారం రుణగ్రహీత తనఖా పెట్టబడిన ఆస్తులు తిరిగి పొందే కాలానికి సంబంధించిన లభ్యత గురించి రుణగ్రహీత దృష్టికి తీసుకురావడమైనది.
**స్థిరాస్తి యొక్క వివరాలు :** బడంగపేట మున్సిపల్ కార్పొరేషన్ క్రింద రంగారెడ్డి జిల్లా, బాలాపూర్ రెవిన్యూ మండల్, అల్మాస్‌గూడ గ్రామం, వద్ద వున్న సర్వే నం.106లోని RCC పై కప్పుతో ప్లింత్ ఏరియా 1738.50 చ.అడుగులు కలిగిన (గ్రౌండ్ ఫ్లోర్ 869.25 చ.అడుగులు మరియు మొదటి అంతస్తు, 869.25 చ.అడుగులు కలిగిన ఉన్న) 150 చ.గజాలు సమానమైన 125.41 చ.మీటర్‌ల విస్తీర్ణం, సర్వే నం.106లోని పడమటి భాగం, ప్లాట్ నం.1, పై నివాస గృహం యొక్క మొత్తం అదంతా.
**సరిహద్దులు ఈ విధంగా : ఇంటి సరిహద్దులు : ఉత్తరం:** ఇరుగువారి ప్లాట్‌లు, **దక్షిణం :** ప్లాట్ నం.2. **తూర్పు :** ప్లాట్ నం.1 తూర్పు భాగం మరియు ఇరుగువారి ప్లాట్, **పడమర :** 25' వెడల్పు రోడ్.

**తేదీ : 30వ డిసెంబర్ 2023**
ప్రదేశం : హైదరాబాద్ **DLB_265_HYBD**
అధీకృత అధికారి
ధనలక్ష్మి బ్యాంక్ లిమిటెడ్.

వార్త

పొగిడేవారు లేనప్పుడు, కష్టాలు చుట్టుముట్టినప్పుడు మనల్ని మనం బాగా తెలుసుకోగలం.

-శామ్యూల్ జాన్సన్

# ప్రగల్భాలతో ధరలు తగ్గవు!

సన్నాయినొక్కులే కానీ సంగీతం లేదన్నట్లుగా ఉంది ధరల విషయంలో పాలకులు వ్యవహరిస్తున్న తీరు. అదుపుఆజ్ఞలేకుండా పెరిగిపోతున్న ధరలను నియంత్రిస్తాం,నల్లబజారులపై ఉక్కుపాదం మోపుతామంటూ పాలకులు పదేపదే చెప్తున్నారు తప్ప ఆచరణలో ఏమీ చేయలేకపోతున్నారు. అధికారంలోకి ఎవరు వచ్చినా ఇదే పరిస్థితి. స్వరం మారుతున్నదే తప్ప పాటమాత్రం పాతదేనన్నట్లుగా ఉంది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ధరలవిషయంలో ఆందోళన వ్యక్తం చేసి రోడ్లపైకి వచ్చి ఉద్యమాలు చేపట్టిన పెద్దలే అధికారంలోకి రాగానే మారిపోతున్నారు.ఇటీవల అదుపులేకుండా పెరిగిపోతున్న నిత్యావసర వస్తువుల ధరలతో అన్నివర్గాల ప్రజలు విలవిల్లాడిపోతున్నారు. ముఖ్యంగా పండుగల సీజన్‌లోప్రజల అవసరాలను ముందుగానే పసిగట్టి కృత్రిమకొరత సృష్టించి ఇష్టానుసారంగా ధరలు పెంచుకుంటున్నారు. అన్నిటికంటే ముఖ్యంగావీరువారూ అనకుండా అన్నివర్గాలవారికి నిత్యం అవసరమయ్యే బియ్యంధరలు గతంలో ఎన్నడూ లేనంత విధంగా పెరిగిపోయాయి. ప్రస్తుతం కిలో సన్న బియ్యం డెబ్భైరూపాయలకు చేరుకున్నది. బహుశా ఇది మరింత పెరిగే అవకాశం ఉన్నదని అంచనా వేస్తున్నారు. వాస్తవంగా చూస్తే ఇటు తెలంగాణలో కానీ, అటు ఆంధ్రలోకానీ దేశవ్యాప్తంగా చూసినా ఈసారి ఖరీఫ్‌లో వరి పంట బాగా పడింది.తెలంగాణలో వరిసాగు అరవై ఐదు లక్షల ఎకరాలకుపైగా అయింది. ఉత్పత్తుల అంచనా ఒకకోటి నలభైలక్షల టన్నులకుపైగా ఉంటుందని వ్యవసాయవర్గాలే అంచనాలు వేశాయి.ఇప్పటివరకు ప్రభుత్వం దాదాపు నలభైఐదు లక్షల టన్నులకుపైగా కొనుగోలు చేసింది. గతయేడాది ఇదే సమయానికి అరవై లక్షల టన్నులవరకు ప్రభుత్వపరంగా కొనుగోలు అయింది. ఈ యేడాది కొనుగోలు చేసిన ధాన్యానికి తొమ్మిదివేల ఐదు వందల కోట్ల రూపాయలు రైతులకు చెల్లించాల్సి ఉండగా రూ. 8వేల 500కోట్లు చెల్లించారు. ఇంకా మరో వెయ్యి కోట్లు చెల్లించాల్సి ఉంది. ఆలస్యంగా వస్తున్న దిగుబడులు మరో ఐదులక్షల టన్నుల వరకు ప్రభుత్వం కొనుగోలు చేసినా యాభై లక్షలకుమించదు.రైతులు తమ అవసరాల కోసం మరో పది లక్షల టన్నులవరకు తమవద్ద ఉంచుకున్నా మిగిలిన అరవైఐదు లక్షల టన్నులు ప్రైవేట్ వ్యాపారుల గోదాములకు చేరి ఉండవచ్చునని చెబుతున్నారు. గతంలో ప్రభుత్వం పౌరసరఫరాల సంస్థ ద్వారా సిఎమ్ ఆర్ కోసం ఇచ్చిన ధాన్యం దాదాపు ముప్ఫైలక్షల టన్నుల వరకు మిల్లర్ల వద్దనే ఉన్నట్లు ప్రభుత్వ రికార్డులే వెల్ల డిస్తున్నాయి.వాస్తవంగా ఆ సరుకు ఉందా? అమ్ముకొని డబ్బు చేసుకున్నారా? తదితర ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. అయితే గతంలో ప్రభుత్వం ఇచ్చిన ధాన్యాన్ని బియ్యంగా మార్చి అమ్ముకున్నారని ఇప్పుడు ప్రభుత్వం మారడంతో ఆ సరుకును ప్రభుత్వానికి ఇవ్వాల్సి వస్తే ఇబ్బందులు ఎదురవుతాయనే ఆలోచనలతో ఇప్పుడు పెద్ద ఎత్తున మొన్నటి ఖరీఫ్ ధాన్యాన్ని కొని నిల్వలు చేసుకుంటున్నట్లు చెప్తున్నారు. దీంతో మార్కెట్లో బియ్యం కొరత ఏర్పడింది. అందుకే ఎప్పుడూలేని విధంగా బియ్యం ధరలు ఏకంగా కిలో డెబ్భై రూపాయలకే చేరుకున్నది.ఒక్క బియ్యమేకాదు పప్పుదినుసులు కానీ, మిర్చి లాంటి వాణిజ్య పంటల అన్నిధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. నూనెల గూర్చిచెప్పలేం. ఇక డీజిల్, పెట్రోలుపై పెంపు కార్యక్రమం ఈరోజు, ఆరోజు అనకుండా కొనసాగుతూనే ఉంది. డీజిల్, పెట్రోలు పెరుగుదల ప్రత్యక్షంగా దేశంలో కోట్లాది మంది వాహనదారులపై పడినా పరోక్షంగా వ్యవసాయరంగంపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. పెట్టుబడి అంతకంతకు పెరిగిపోతున్నది. గతంలో గంటకు దుక్కులు దున్నేందుకు ఐదారువందల రూపాయలు ఉంటే ఇప్పుడు ఈ డీజిల్ పెంపు కారణంగా ఏకంగా పన్నెండు వందలకు పెరిగిపోయింది. ఈ ధరలు ఇంతగా పెరుగుతున్నా అటు పార్లమెంటులో కానీ ఇటురాష్ట్రాల శాసనసభల్లో కానీ గత ఐదేళ్లలో ఎన్నిసార్లు చర్చ జరిగిందో? నియంత్రించేందుకు పాలకులు తీసుకున్న చర్యలేమిటో పరిశీలిస్తే శూన్యమని చెప్పొచ్చు. వ్యాపారులు లాభాల కోసమే వ్యాపారాలు చేస్తున్నారనేది వాస్తవం. అలాగే కమిషన్ల కోసమే దళారుల వ్యవస్థ ఉన్నదనేది కూడా నిజమే. అలావారు వ్యవహరించడాన్ని తప్పుపట్టలేం. నెలనెలా వేలాది రూపాయలు జీతభత్యాల రూపంలో ప్రజా ధనాన్ని భోంచేస్తున్న అధికారులను ఏమనాలి? ఏదిఏమైనా అధికారయంత్రాంగం నిర్లక్ష్యం, ఆశ్రితపక్ష పాతం, అవినీతి రాజకీయ జోక్యం కారణంగా ఈ పరిస్థితులు దాపు రిస్తున్నాయనే వాదనను కొట్టివేయలేం. గతంలో ఇలాంటి పరిస్థితే వచ్చినప్పుడు అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీరామారావు విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులతోపాటు అన్ని వైపుల నుంచి ఆకస్మికదాడులకు ఆదేశించారు. కోట్లాది రూపాయల విలువైన అక్రమనిల్వలను స్వాధీనం చేసుకున్నారు. అవన్నీ మార్కెట్లోకి రావడంతో ధరలు ఒక్కసారిగా దిగివచ్చాయి. ఇప్పుడు ఆకోణంలో ప్రయత్నాలు జరగడం లేదు.ఒక్కవిషయం మాత్రం వాస్తవం. అదుపులేకుండా పెరిగిపోతున్న ఈ ధరలు జనజీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి.బడుగు పేదవర్గాలేకాదు మధ్యతరగతిప్రజలు కూడా అల్లాడిపోతున్నారు. పరిమితిలేని ఆదాయంగల వారి గూర్చిచింతలేదుకానీ రెక్కాడితేకానీ డొక్కాడని ప్రజలు, నెలసరి జీతగాళ్లు,పరిమితి ఆదాయంగలవారి పరిస్థితే అయోమయంగాఉంది.రానురాను ఈ వర్గాల్లో అసంతృప్తి పెరిగిపోతున్నది. ఈ సమస్యను ఇలాగే నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో భారీ మూల్యం చెల్లించకతప్పదు.



క్రమశిక్షణ నుంచే జీవితం తన విలువను పొందుతుంది. కాబట్టి జీవితపు క్రమశిక్షణ అన్నది జీవితం కంటే చాలా అమూల్యమైనది.

తిరువళ్లువర్



పనిని ఎందుకు తప్పుగా చేశారో తెలియచేయడానికి పట్టేకాలం కంటే ఆ పనిని సరిగ్గా చేయడానికి తక్కువ సమయం పడుతుంది.

లాంగ్‌ఫెలో

# ప్రజావాక్కు



### అంతర్జాతీయ సంబంధాలు మెరుగుపడాలి

భారత్ 2023లో సాధించిన అంతర్జాతీయ ప్రగతిని స్థిరీకరణ చేసుకోవడంఅవసరం. అంతేకాదు ఆసియా భారత్ యూరప్‌లను కలుపుతూ ప్రతిపాదించిన ఎకనామిక్ కారిడార్‌ను పట్టాలెక్కించడం అవసరం. అంతేకాదు చైనాతో ఉద్రిక్తతలు నెలకొనకుండా మన చుట్టూ ఉన్న బంగ్లాదేశ్ నేపాల్ లాంటి దేశాలతో ఆరోగ్యకరమైన సంబంధాలు నెరవేడం అవసరం.అంతేకాదు రష్యాతో ఉన్న సంబంధాలతో ఉక్రెయిన్ యుద్ధం ఆపడం కూడా అంతే ముఖ్యం. ఇజ్రాయెల్ పాలస్తీనా మధ్య జరుగుతున్న యుద్ధం ఆపుదలకు ప్రపంచ దేశాలతో కలిసి ప్రయత్నం చేయడం అవసరం.పెరిగిన యువజనాభాకు ఉపాధి అవకాశాలు కల్పించడం అవసరం.ఇన్ని పనులమధ్య భారత్ తనకొత్త సంవత్సరపు ప్రస్థానం కొనసాగించవలసిన అవసరం ఉన్నది.

-భారత అవినాష్, జనగామ

### దేశానికి అవమానం

ఇటీవల పార్లమెంటు భవనంలో దాడి జరిగింది. ఇదేంటని ప్రశ్నించిన వందకుపైగా ఎంపిలు సస్పెండ్‌కి గురయ్యారు. బిజెపి ప్రభుత్వం ఇచ్చిన అత్యున్నత పురస్కారాలను ప్రముఖ క్రీడాకారులు తిరిగి ఇచ్చేశారు. నిరుద్యోగం, పేదరికం రోజురోజుకు పెరుగుతున్నాయి. అరాచకాలు, అత్యాచారాలు వికృత నాట్యం చేస్తూ పరిహసిస్తున్నాయి. ప్రపంచ దేశాల నాయకులలో నంబర్‌వన్, అత్యంత ప్రజాదరణ గల నాయకుడు ప్రధానమంత్రిగా ఉన్న దేశంలో పరిస్థితులు ఇలా ఉన్నాయి. జరుగుతున్న సంఘటనలు దేశానికి అప్రతిష్ట తెచ్చిపెడుతున్నాయి.

-మిథునం,హైదరాబాద్

### కులవృత్తులను ఆదుకోవాలి

ప్రాచీనకులవృత్తి అయిన బొంతలు కట్టేవారిని ప్రభుత్వం సముచిత రీతిలో ఆదుకోవాలి. బొంతలు కుడుతూ జీవనం సాగించే వారి జీవనం చాలా దయనీయంగా ఉంది. ఎంతోవ్యయ, ప్రయాసలతో బొంతలుకుడితే వీరికి వంద రూపాయల వరకు ఆదాయం వస్తుంది. బొంతలు కుట్టుటకు శారీరక శ్రమ చాలా అధికంగా ఉంటుంది. ప్రాచీన చేతి వృత్తుల వారిని ప్రభుత్వం ఆదుకోవాలి.

-అరుణసాగర్, జోగులాంబ, గద్వాల

### పథకాల్లో లింగబేధాలు

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ హైదరాబాద్‌లో సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులలో ఫ్యామిలీ-24, టి-6, టిఏవైఎల్ -100 లాంటి దినసరి పాసులుబస్సు కండక్టర్ వద్ద తీసుకొనే సదుపాయం కల్పించడం వలన చాలా మంది ఇలాంటి పాసులు ఉపయోగించుకొని సంతోషించారు. ముఖ్యంగా టి-6పాస్ ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు వర్తింపు వలన వయోధికులు బ్యాంక్ నుంచి పెన్షన్ తీసుకోవడం, వైద్యులను సంప్రదించడం, వయస్సు మీరిన తరువాత వచ్చే వ్యాధులకు మందులు, నిత్యవసర వస్తువులు కొనుగోలు చేయడం కొరకు టి-6పాస్ ద్వారా అతి తక్కువ ఖర్చుతో ప్రయాణం చేశారు. ఇప్పుడు ఉచిత బస్సు పథకంతో ప్రయాణికుల సంఖ్య రోజూ వారి 12 లక్షలు ఉండగా ప్రస్తుతం 30 లక్షలకు పెరిగింది.ప్రభుత్వ ఉచిత పథకాలు లింగ బేధం లేకుండా అందరికీ లభించాలి. అంతేకాని కొందరికి ఇస్తూ పాత పథకాలు రద్దు చేయడం మంచి నిర్ణయంకాదు.

-ఆళవందార్ వేణుమాధవ్, హైదరాబాద్

### ఇప్పుడేం చేస్తారు!

నరేంద్రమోడీపై కెసిఆర్, కెటిఆర్‌లు ఎన్నో విమర్శలు చేశారు. అత్యున్నత పదవిలో ఉన్న ఆయనను అనరాని మాటలని అవమానించారు. అంతటితో ఊరుకోకుండా కేంద్రంలో అధికారంలోకి వస్తాం. మోడీని పదవిలోంచి దింపుతాం అంటూ ఎన్నో మాటలు తూటాల్లో పేల్చారు. చివరికి ఏమయింది? కేంద్రంలో అధికారంలోకి రావడం మాట అటుంచి సొంత రాష్ట్రంలోనే అధికారాన్ని నిలుపుకోలేకపోయారు. మోడీని పదవి నుంచి దింపడం కాదు. కెసిఆరే పదవి నుంచి దిగిపోవలసి వచ్చింది. ఉట్టికెగరలేనమ్మ స్వర్గానికెగురుతుందా?

ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### హాస్టల్ ఆస్తులు ధ్వంసం

తెలంగాణ రాష్ట్రంలోని పేద విద్యార్థులు చదువుకునే ఎస్సీ,ఎస్టీ, బిసి హాస్టల్ ఆస్తులను, ప్రహరీ గోడలు ధ్వంసం, హాస్టల్ స్థలం అన్యాక్రాంతం చేస్తున్న వ్యక్తులను ప్రభుత్వం కఠినంగా శిక్షించాలి. ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేసిన వ్యక్తులను గుర్తించి పోలీసులు కేసు నమోదు చేసి చట్టప్రకారం శిక్షించాలి. ధ్వంసం చేసిన ఆస్తులను నిర్మాణాలను పునర్నిర్మించే విధంగా నిందితులకు నోటీసులు జారీ చేయాలని పేద విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

-రాపాక రవీందర్, జనగాం

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# బీడులు హరితవనాలయ్యేదెప్పుడు?

**వ్యవసాయం అంటే ఒక పంటలు పండించడమే కాకుండా పంటల ఉత్పత్తికై హరిత విప్లవం, నూనెగింజల ఉత్పత్తికై పసుపు విప్లవం, పాల ఉత్పత్తికై శ్వేత విప్లవం, చేపల ఉత్పత్తికై నీలి విప్లవం, ఫలపుష్పాల ఉత్పత్తికై పసిడి విప్లవం ఇవన్నీ కూడా వ్యవసాయోత్పత్తుల వృద్ధికి చేసే ప్రయత్నాలు. పండిన పంటకు, చేసిన శ్రమకు తగినంత ఫలితం ఉంటేనే అనగా గిట్టుబాటుధర ఉంటనే రైతు పది కాలాలపాటు చల్లగా ఉంటాడు.ఆ దిశగా రైతులు ప్రయత్నం చేయాలి. యువతను సైతం వ్యవసాయ రంగంవైపు ఆకర్షించాలి. కొత్త పద్ధతులు,కొత్త వంగడాలతో సరికొత్త విధానా లతో నూతన హరిత విప్లవాన్ని సాధించుటలో రైతులు, ప్రభుత్వం ఇరువురు పూర్తి సహాయ సహకారాలతో ఉన్న ప్పుడే బీడు భూములు సైతం హరితవనంగా మారుతాయి. ఆ దిశగా అడుగులు వేస్తారని ఆశిద్దాం.**

మోటె చిరంజీవి

కొత్త ప్రభుత్వం ఏర్పడింది. వచ్చిన 24 గంటల్లోనే రైతుబంధు, రుణమాఫీ చేస్తానని అంది. కానీ అది ఇప్పటికీ అమలు కాలేదు. రుణమాఫీ మాట దేవుడెరుగు. కనీసం వేసవిలో వేసేటటువంటి పంటల కోసం రైతుబంధు కార్యక్రమాన్ని తక్షణమే చేపట్టాలని అంటున్నారు రైతులు. అందుకు అనుకూలంగా ప్రస్తుత ప్రభుత్వం ప్రభుత్వంలోని కీలక శాఖలు నిర్వహించే మంత్రులు సైతం రైతుబంధు డబ్బులు జమచేయాలని చెబుతున్నారు తప్ప ఇప్పటివరకు ఒక్క ఎకరానికి కూడా డబ్బులుపడలేదు. వ్యవసాయపనులు ప్రారంభమయ్యాయి. కానీ ఇంకా రైతుబంధు పడలేదు. ఆశగా ఎదురుచూసేటటువంటి రైతన్నకు నిరాశే ఎదురైంది. దేశంలో వ్యవసాయ రంగం యేటేటా అతివృష్టి లేకపోతే అనావృష్టి కోరల్లో విలవిల్లాడుతుంది. ఐదేళ్లకు ఒకసారి ప్రభుత్వాలు మారినా రైతులకు మాత్రం కష్టాలు తీరడం లేదు. రుణమాఫీ చేస్తానని మాట ఇచ్చి మాట తప్పుతున్నాయి. బ్యాంకులలో తీసుకున్నటువంటి రుణాలకు మిత్తి పెరగడమే తప్ప రైతుల బాధలు పోవడంలేదు. వ్యవసాయం చేసి సంపాదించిన డబ్బులు మిత్తిలు కట్టడానికే సరిపోతున్నాయి. అసలు మాత్రం అలానే ఉంటుంది. ఉన్నత చదువుల కోసం ఆశపడే రైతన్నల బిడ్డల ఆశలు అడియాశలవుతున్నాయి. ఏ ప్రభుత్వం వచ్చినా ఏమున్నది గర్వకారణం అంటూనే రైతన్నలు తమ కాలాన్ని వెళ్లదీస్తున్నారు. నిరంతరం కష్టపడుతూ తన వ్యవసాయ క్షేత్రంలో చెమటోడ్చి, పంటలు పండించి చేతికొచ్చినటువంటి పంట అకాల వర్షాలు ఆగం చేసినా, వ్యవసాయాన్ని నమ్ముకున్నటువంటి రైతన్న తనని నమ్ముకున్న వారిని నట్టేట ముంచే పరిస్థితి వస్తుంది. బిడ్డలకు మంచి చదువులు చెప్పించలేక,తాను ఉన్నతంగా బతకలేక, అప్పులను కట్టలేక, ఆత్మహత్యలు చేసుకుంటున్నటువంటి రైతులు ఎందరో ఉన్నారు. కనీసం ప్రభుత్వం రుణాలను మాఫీ చేయడం లేదు. మిత్తిలను తగ్గించడం లేదు. అలా చేసినా కానీ రైతన్నల ఆత్మహత్యలు ఆగుతాయి.అందువల్ల ఈ రంగంలోని కొన్ని అంశాలలో సంస్కరణలు చేపట్టవలసి ఉంది. దేశంలో ఆహార భద్రతకు ఢోకా లేని నేపథ్యంలో వ్యవసాయాభివృద్ధి మందకొడిగా ఉందని చెప్పవచ్చు. ఇది ప్రస్తుత వ్యవసాయ రంగ ముఖచిత్రం. ఆహార భద్రత ఇప్పుడొక సమస్యకాకపోయినప్పటికీ వ్యవసాయరంగంలో ప్రపంచదేశాల మధ్యపోటీలు పెరిగిన దృష్ట్యా భారత ప్రభుత్వం ఈరంగాన్ని అభివృద్ధి చేయవలసిన అవసరం ఏర్పడింది. నేటికీ ఆర్థికరంగంలో వ్యవసాయం బలమైన శక్తి అని తక్కిన అన్నిరంగాలు దీని చుట్టూ పరిభ్రమిస్తాయనే విషయాన్ని విస్మరించారు. మరి ఈ వ్యవసాయం అభివృద్ధి సాధించాలంటే దానికి వెన్నుముక గ్రామరైతు. గాంధీజీ చెప్పినట్లు గ్రామ స్వరాజ్యం గ్రామం నుండి మొదలవుతుంది అన్నట్లుగా దేశ ప్రగతికి పట్టుకొమ్మలు గ్రామాలని చెప్పవచ్చు. రోజురోజుకు వ్యవసాయం చేసే వారి సంఖ్య తగ్గిపోతుంది. మరి వ్యవసాయం తగ్గడానికి కారణాలు ఎన్నోఉన్నాయి.అలాగే వాటికి అడ్డంకులు,సంస్కరణలు కూడా కచ్చితంగా అవసరమని చెప్పకనే చెప్పవచ్చు. దురదృష్టవశాత్తు ఆర్థిక రంగాన్ని పరిపుష్టం చేయడానికి వ్యవసాయం శక్తివంతమైన సాధనం అనే విషయాన్నిభారత విధాన నిర్ణేతలెవరూ గ్రహించడం లేదు.ఆర్థిక, సంస్కరణలు ఊపందుకున్న తర్వాత ఆర్థిక పెరుగుదలకు వాణిజ్య, పారిశ్రామిక రంగాలపైననే దృష్టిని కేంద్రీకరించారు. వ్యవసాయ రంగాన్ని కూడా పరిశ్రమగా గుర్తించే విషయంలో నేటివరకూ చిత్తశుద్ధిగా ప్రయత్నం జరగలేదనే చెప్పాలి. వ్యవసా



యాభివృద్ధి మందకొడిగా ఉండడం, లాభాలు తగ్గిపోవడం ఆందోళన కలిగించే అంశాలలో ముఖ్యమైనవి. వ్యవసాయ రంగంలో దినదినం లాభాలు చాలావరకు తగ్గిపోతున్నాయి. ఈ పరిస్థితిని నివారించడం నేటికి జరగలేదనే చెప్పాలి. ఇంతవరకు వ్యవసాయ రంగంతో ప్రమేయం ఉన్న ప్రతి రంగం దేనికదే విడివిడిగా వ్యవహరించిందే తప్ప అవి పరస్పర సమన్వయంతో కుంటుపడడానికి ఇదికూడా ముఖ్య కారణం. వ్యవసాయాభివృద్ధికి ఈ గందరగోళ పరిస్థితి నివారించాలన్నది అందరూ అంగీకరించిందే. అయితే లాభాల కోసం వ్యవసాయాభివృద్ధికి వ్యవసాయోత్పత్తుల పెరుగుదలకు, ఇతర కీలకరంగాల సంస్కరణల ఫలితాలను ఒక్కతాటి మీదకి తీసుకురావాలన్న విషయం మాత్రం ఎవరూ పట్టించుకోవడం లేదు. ఏదిఏమైనా వ్యవసాయం చేస్తున్న రైతు నలుదిక్కులు చూస్తూ ఉంటున్నదే తప్ప ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలోఉంటున్నాడు. దీనికితోడు వాతావరణం కూడా సహకరించడం లేదు. వర్షాకాలంలో వర్షాలు లేవు. చలికాలంలో చలి ఉండదు. ఇలా ఏ కాలంలో అవి లేక పంట చేతికి వచ్చే సమయంలో అకాల వర్షాలతో రైతులు తమ పంట దిగుబడిని తమ పంటలు పొందలేకపోతున్నారు. ఎలాగో కష్టపడి పంట పండిస్తే మార్కెట్లోకి వచ్చాక పండించిన పంటకు సరైన గిట్టుబాటు ధరలేక ఆ ధరలను పొందలేక దళారుల చేతిలో మోసపోతున్నారు.చాలా వరకు కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయంకోసం కొన్ని సబ్సిడీలను అందచేస్తున్నాయి. అందులో వ్యవసాయం, విద్యుత్‌శక్తి, ఎరువులు, రుణమాఫీ వంటి పథకాలతో రైతులకు కొంత చేరువైనప్పటికీ అవిపూర్తిగా ఫలప్రదం కావడం లేదనేచెప్పాలి. అలాగే కేంద్రప్రభుత్వం వ్యవసాయానికి కూడా సెక్యూరిటీగా ఇన్సూరెన్స్‌లను చేయించుకోవాలని రైతు ఆత్మహత్యలు ఆగిపోతాయని, అప్పుల నుండి రైతులు బయటపడే అవకాశం ఉందని భావించి ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. అలాగే రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు వ్యవసాయాన్ని అభివృద్ధిపరచడంకోసం అనేక బృహత్తరకార్యక్రమాలు మిషన్ కాకతీయ, ప్రాజెక్టుల నిర్మాణం,నిరంతర విద్యుఛ్ఛక్తి వంటివి ఇచ్చినా కానీ ఇంకా వ్యవసాయం అనుకొన్న స్థాయిలో జరగడం లేదనే విషయం వాస్తవం. ఇంకా చెప్పాలంటే వ్యవసాయ కేంద్రంలో పనిచేసే శాస్త్రవేత్తలు ఎంతో కష్టపడి కొత్త వంగడాలను సృష్టించి వాటిని రైతులకు అందచేయడంలోను, రైతులకు ఖరీఫ్,రబీ సీజన్లలో వాతావరణాలకు అనుకూలంగా రైతులపంటలు పండించే భూమిలో ఏ విధమైన పంటలు పండుతాయో పరిశీలించిన తర్వాతనే పంటలు వేసుకుంటే రైతుకు లాభదాయకం లేనట్లయితే పెట్టుబడికి తెచ్చిన డబ్బులు కూడా రాక ఇబ్బందులు పడవలసి వస్తుంది. ఏదిఏమైనా ఎప్పుడూ వేసే పంటలే వేయకుండా పంటల మార్పు చేసుకోవాలి. అలాగే అంతర పంటలను ఆరుతడి పంటలను వాతావరణాలకు అనుకూలంగా వేసుకోవాలి. వ్యవసాయం అంటే ఒక పంటలు పండించడమే కాకుండా పంటల ఉత్పత్తికై హరిత విప్లవం, నూనెగింజల ఉత్పత్తికై పసుపు విప్లవం, పాల ఉత్పత్తికై శ్వేత విప్లవం, చేపల ఉత్పత్తికై నీలి విప్లవం, ఫలపుష్పాల ఉత్పత్తికై పసిడి విప్లవం ఇవన్నీ కూడా వ్యవసాయోత్పత్తుల వృద్ధికి చేసే ప్రయత్నాలు. పండిన పంటకు, చేసిన శ్రమకు తగినంత ఫలితం ఉంటేనే అనగా గిట్టుబాటుధర ఉంటనే రైతు పది కాలాలపాటు చల్లగా ఉంటాడు.ఆ దిశగా రైతులు ప్రయత్నం చేయాలి. యువతను సైతం వ్యవసాయ రంగంవైపు ఆకర్షించాలి. కొత్త పద్ధతులు,కొత్త వంగడాలతో సరికొత్త విధానాలతో నూతన హరిత విప్లవాన్ని సాధించుటలో రైతులు, ప్రభుత్వం ఇరువురు పూర్తి సహాయ సహకారాలతో ఉన్నప్పుడే బీడు భూములు సైతం హరితవనంగా మారుతాయి. ఆ దిశగా అడుగులు వేస్తారని ఆశిద్దాం. ●

# వయోవృద్ధులకూ 'భద్రత' కలిగించాలి



పసుపులేటి భాస్కరరావు

ఈ భూమండలంపై ఉన్న అన్ని దేశాలచే కీర్తించబడే ఒకే ఒక్క దేశం భారతదేశం. దానికి కారణం గొప్ప విలువలతో కూడిన సనాతనధర్మం. మనకున్న గొప్ప సంస్కృతి, మన ఆచారాల ఔన్నత్యం, మన కట్టుబాట్లు, మానవత్వంతో కూడిన విలువలు, మనకున్న గొప్ప ఉమ్మడి వ్యవస్థలు, వయోవృద్ధులైన మన పెద్దలపై మనకున్న గౌరవం. కానీ కాలక్రమేణా ఈమధ్యకాలంలో ఉమ్మడి కుటుంబాల వ్యవస్థకు దూరమై చిన్నకుటుంబాలకు అలవాటుపడి, పెద్దలపై రోజురోజుకు గౌరవభావం సన్నగిల్లుతోంది.మన ఆచారాలకు, కట్టుబాట్లకు దూరమై తల్లిదండ్రులమీద గౌరవం, బాధ్యత సన్నగిల్లి వాళ్ల ఆస్తులను కొల్లగొట్టి వాళ్లపై బాధ్యతారహితంగా ప్రవర్తిస్తూ, వాళ్లను నానాబాధలకు గురిచేస్తున్నారు. కొన్ని సందర్భాల్లో వాళ్లని హింసించి, చంపడం ద్వారా మనం ఈ మధ్యకాలంలో చూస్తున్నాం,వింటున్నాం.వీటిని అన్నింటినీ దృష్టిలో పెట్టుకొని బాధ్యత కలిగిన మన భారత ప్రభుత్వం, మనదేశంలో నివసిస్తున్న 16కోట్ల వయోవృద్ధుల సంక్షేమం కొరకు, కొన్ని రాయితీలను అన్ని ప్రభుత్వ సంస్థలలో ఏర్పాటు చేయడమే కాకుండా, వాళ్ల రక్షణ కొరకు పార్లమెంట్‌లో 2007సీనియర్ సిటిజన్ యాక్ట్ బిల్లు పాస్‌చేస్తూ,వాళ్ల ప్రాణ, ఆస్తి, వాళ్ల జీవన విధానానికి రక్షణకల్పిస్తూ, కొన్ని చట్టబద్ధమైన సెక్షన్లు పొందుపరుస్తూ ఏర్పాటు చేయడమైనది. వివిధ అంశాలను, పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని 4,5,8,9,12, 15,21, 22,23,24, సిఆర్‌పిసి 125 సెక్షన్‌లను వాళ్ల సంరక్షణ, ఖర్చులు, వాళ్ల ఆస్తివాళ్లకు తిరిగి చేరే విధానానికి, గృహహింసకు గురిచేసినా, ప్రోత్సహించినా,పిల్లలపై ఆరు నెలల నుండి రెండు సంవత్సరాల వరకు జైలు శిక్షలు కూడా అమలు పరిచేందుకు ఈ పై ఉదహరించిన సెక్షన్లలలో పొందుపరుస్తూ ఈచర్యలకు బాధ్యత తీసుకొనేందుకు లోకల్ పోలీస్, రెవెన్యూ డిపార్ట్‌మెంట్ కమిటీల ద్వారా అధికారం సంకల్పిస్తూ



చట్టబద్ధత చేయడమైనది. ఎన్ని ఏర్పాట్లు చేసినా, కొన్ని లక్షల వయోవృద్ధులు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో వివక్షకుగురై, చరమాంక దశలో, యేటికికాలు చూపిస్తూ, చావుకు ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వాలు మంచి ఆలోచనలతో వయోవృద్ధులకు పెన్షన్ సౌకర్యం ఏర్పాటు చేయడమైనది. ఈ సౌకర్యమే కొన్ని కోట్లవయోవృద్ధులకు మంచి జరగగా, కొన్నిలక్షల మంది ప్రాణాలకు గుదిబండ అయినది.ముఖ్యంగా పల్లె ప్రాంతాలలోని పెద్దలకు వాళ్ల పిల్లలు మీ పేరు మీద స్థిరాస్తి వుంటే మీకు పెన్షన్ సౌకర్యం ఉండదు అని వారిని మభ్యపెట్టి, ప్రలోభాలకు గురిచేసి, లేక బలవంతం చేసి పెద్దల స్థిరాస్తిని వీళ్ల పేరు మీదబదలీ చేయించుకుని,వాళ్లకు పెన్షన్ సౌకర్యం ఏర్పాటైన తర్వాత వీళ్ల అసలు కథమొదలు పెట్టుతున్న వైనం ఏమనగా, మీకు నెలనెల పెన్షన్ వస్తుంది కదా! అంత డబ్బులు మీకు ఎందుకు అని వాళ్లని బాధపెడుతూ, భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. ముఖ్యంగా కొందరు కోడళ్లు పెన్షన్ కొరకు వయోవృద్ధులను నీచాతి నీచంగా నిందిస్తూ, వాళ్లని అమర్యాదగా చూస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలలో నిరక్షరాస్యులైన వయోవృద్ధులు 2007యాక్ట్ గురించి వాళ్లకు తెలియక ఎవరికి చెప్పాలో, ఏమి చేయాలో తెలియక వారి కుటుంబ సభ్యులు పెట్టే బాధలతో తనువులు చాలిస్తున్నారు. చాలామంది చదువుకున్నవారైతే ఎవరికైనా తెలియపరిస్తే తమ కుటుంబ గౌరవం, పరువు ప్రతిష్టలుపోతాయని, వాళ్లల్లో వాళ్లు మదనపడుతూ వృద్ధాప్యంలో వారి జీవితాలు మానసికక్షోభకు గురై మరణిస్తున్నారు. ఈ అంశాన్ని ప్రభుత్వాలు గుర్తించి, పెద్ద మనసుతో ఈ సమస్యకు శాశ్వతంగా మంగళం పలకాలని కోరుకుందాం. 2007 యాక్ట్ కమిటీలో భాగస్వాములైన పోలీసుశాఖ వారు ముఖ్యంగా గ్రామాలలో 2007యాక్ట్ ద్వారా వయోవృద్ధులకు సంక్రమించిన చట్టపరమైన రక్షణ,హక్కులగురించి కరపత్రాల ద్వారా అనౌన్స్‌మెంట్ (ప్రతి సంవత్సరం) సమావేశాలు నిర్వహించడం ద్వారా వాళ్లకు అవగాహన కల్పించి, తద్వారా ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న వారిని కొంతవరకైనా కట్టడి చేయవచ్చును. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడానికి ముందుకు వచ్చే ఔత్సాహికుల సహాయ సహకారాలతో తరచూ ఈ కార్యక్రమాలు చేపట్టిన యెడల ఇలాంటి దుశ్చర్యలకు స్వస్తి పలకవచ్చు. అలాగే రెవెన్యూశాఖ వారు గ్రామ సచివాలయ సిబ్బంది ద్వారా పీడిత వయోవృద్ధులను వాళ్లకు 2007 సీనియర్ సిటిజన్ యాక్ట్ గురించి పూర్తిస్థాయిలో అవగాహన కల్పించివాళ్లకు సహాయ సహకారాలు అందచేస్తూ, ప్రత్యక్షంగా, పరోక్షంగా కూడా వాళ్ల కష్టాలను బహిర్గతం చేయవచ్చు అన్న విషయం గురించి వాళ్లకు అవగాహన కల్పించాలి. ●

# అశ్లీలత నిరోధానికి ఉమ్మడిపోరు అవసరం

వి.వి.వెంకటేశ్వర రావు

ఏ క్షణంలో కరోనా మహమ్మారి ప్రపంచంలో అడుగు పెట్టిందో కానీ ఒక్కొక్క అనర్థానికి దారులు వేసింది. ముఖ్యంగా ఏడాదిన్నర కాలం పాఠశాలలు మొదలుకొని ప్రభుత్వ కార్యాలయాల వరకూ మూసేయాల్సి వచ్చింది. దీంతో పిల్లల భవిష్యత్తుపై ఆందోళనలు వ్యక్తమైన నేపథ్యంలో ఆన్‌లైన్ క్లాస్‌లు తెరమీదికి వచ్చాయి.అప్పటినుండే పిల్లల్లో మార్పులు రావడం ప్రారంభమైంది. అయితే ఆన్‌లైన్ క్లాసులకు హాజరైనవిద్యార్థుల సంఖ్య 27శాతం నుండి 68 శాతం వరకూ ఉన్నట్లు విద్యాశాఖ అధికారులు వెల్లడించారు. వీరిలో కేవలం 20శాతం విద్యార్థులు మాత్రమే ఎంతో శ్రద్ధగాక్లాసులకు హాజరయ్యారు. మిగిలిన 80శాతం పిల్లలు యూట్యూబు ఓపెన్ చేసి వేరు పనులల్లో మునిగిపోయారని విద్యాశాఖ స్పష్టం చేయడం గమనార్హం. ఆన్‌లైన్ తరగతుల పుణ్యమా అంటూ ఎక్కువ శాతం మంది బాలబాలికలు అశ్లీల చిత్రాలపై ఆసక్తి ప్రదర్శించినట్లు ఇటీవల తమిళనాడు రాష్ట్రంలోని కొయంబత్తూరుకు చెందిన ఓ స్వచ్ఛంద సంస్థ సర్వే నివేదికలో వెల్లడించింది. ఆన్‌లైన్లో ట్యూబులు, యాండ్రాయిడ్ మొబైల్ ఫోన్లలో బ్రౌజింగ్ ద్వారా ఎక్కువ మంది పిల్లలు అహింస, రౌద్రం,సెక్స్ విషయాలపై ఎక్కువ సమయాన్ని కేటాయించి, వాటిని ఆసక్తిగా చూశారని ఆ నివేదికలో పేర్కొన్నారు.ఇంటర్నెట్, స్మార్ట్ ఫోన్లు అందుబాటులోకి వచ్చాక ఫోర్న్ సైట్ల సంఖ్య విపరీతంగా పెరిగిపోయింది. వీటిని బ్లాక్ చేయాలన్న డిమాండ్‌పై తర్జనభర్జనలు పడ్డాక ప్రభుత్వం వాటిని బ్లాక్ చేసింది. ప్రతి రోజు కొన్ని వందల సంఖ్యలలో లైంగిక వేధింపులు, మానభంగాలు, హత్యలు, అక్రమ సంబంధాలు, ఫేస్‌బుక్, వాట్సాప్,సోషల్‌మీడియా ద్వారా పరిచయాలు,అంతలోనే అమ్మాయిలను నిర్మూలించడం వంటి సంఘటనలు జరగని రోజు లేకుండా పోయింది. ముఖ్యంగా యవ్వన దశలో ఉన్న యువతీ యువకులు ఇప్పటి దుర్ఘటనల్లో బలిపశువులు కావడం దురదృష్టకరం. మీడియాలో ప్రధానంగా రీల్స్ చేయడం ప్రారంభమైనప్పటి నుండి తాత్కాలిక ప్రేమలు పుట్టుకొచ్చాయి.ఈరీల్స్‌లో యువతీ యువకులుకాదు. కొత్తగా పెళ్లైనవారు కూడా అధిక సంఖ్యలో రీల్స్ చేయడం, భర్తకు నచ్చకపోవడమో, లేద ఆభార్యకు రీల్స్ చేయం భరించలేకపోవడమో కారణాలలో అర్థాంతరంగా వారి జీవితాలను నాశనం చేసుకుంటున్న సందర్భాలు ఇప్పటికీ అక్కడక్కడా జరుగుతుండటం ఎంతో దురదృష్టకరం. సోషల్ మీడియాలో యువతీ యువకులు వచ్చే కామెంట్స్, లైక్స్,షేరింగ్స్‌తో వీరంతా రెట్టించిన ఉత్సాహంతో వాటిపై దృష్టి కేంద్రీకరిస్తున్నారు. కానీ వాటి పరిణామాలు ఎంతో తీవ్రంగా ఉంటున్నాయి. పిల్లల వెకిలి చేష్టలకు తల్లితండ్రులు జీవితాంతం బాధపడాల్సిన దుస్థితి కలుగుతోంది. దీనంతటికీ కారణాలపై మరింతలోతైన అధ్యయనం చేయాల్సి ఉంది. ఇటువంటి పరిస్థితుల నుండి యువతీ యువకులను రక్షించేందుకు సుప్రీం కోర్టు రంగంలోకి దిగింది. అశ్లీలత విచ్చలవిడిగా హెచ్చుమీరుతున్న నేపథ్యంలో కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసినా ఫలితం మాత్రం శూన్యం.వ్యక్తిగత సమాచారాన్ని ఉద్దేశ్యపూర్వకంగా బహిరంగపరుస్తున్న అశ్లీల దృశ్యాలు, సమాచారాన్ని ప్రజలకు అందుబాటులో ఉండేలా చేస్తున్న వెబ్‌సైట్‌లను నిలిపివేసినట్లు ప్రభుత్వం వెల్లడించినా ఆశించిన ఫలితం కనిపించడంలేదు. ఇలాఉంటే ప్రభుత్వం మరోవైపు పెగాసస్ పేరుతో దేశప్రజల వ్యక్తిగత సమాచారాన్ని తస్కరిస్తుంది. ఇమెయిల్స్‌ను హ్యాక్ చేస్తోంది.చైల్డ్ ఫోటోగ్రఫీ వెబ్‌సైట్లు భారత్ వెలుపలివే అని గత ఏడాది కేంద్రం స్పష్టం చేస్తూ 3000 పైగా అశ్లీల వెబ్‌సైట్‌లను కేంద్రం తొలగించింది. అయినా కొత్తకొత్త పేర్లతో ప్రతిరోజు కొన్ని వందలసైట్లు పునఃదర్శనమిస్తున్నాయి. సభ్యతగల సమాజంలో జీవించేహక్కు ప్రతి ఒక్కరికీ ఉంది. అసభ్యత అనేది పలురకాల చట్టాలలో ఎంతోనేరం.భారతీయ శిక్షాస్మృతిలోని సెక్షన్ 297,సెక్షన్ 294 ప్రకారం అశ్లీలపు అంశాలతో ఉన్న పుస్తకాలను ప్రచురించటం,అసభ్యకరమైన పాటలుపాడటం. బహిరంగ ప్రదేశంలోనో లేదాసమీపంలోని వ్యక్తులతోఅసభ్యకరమైన పనులు చేయడాన్ని ఎంతో నేరంగా పరిగణిస్తారు. లైంగిక అసభ్యకరమైన చర్యలు ఆన్‌లైన్ ప్రసారం లేదా ప్రచురణను ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టంశిక్షించింది. పోస్ట్ ఆఫీస్ చట్టం పోస్ట్‌ద్వారా అసభ్యకరమైనఅంశాలను ప్రసారం చేయాడాన్ని నిషేధించింది. ఇందుకోసం ప్రత్యేకంగా ఇతర చట్టాలు కూడా ఉన్నాయి. కానీ దురదృష్టకరమైన విషయం ఏమిటంటే అశ్లీలతచట్టం విస్తృతమైనప్పటికీ రోజువారీ కార్యకలాపాలను కవర్ చేస్తుంది. భారత శిక్షాస్మృతిలోని సెక్షన్ 292 ప్రకారం 'ఒక పుస్తకం, కరపత్రం, అశ్లీలత రచనలు, అశ్లీలపెయింట్స్,ప్రాతినిధ్యం,బొమ్మ లేదా మరేదైనా వస్తువు అసభ్యకరంగా ఉన్నట్లయితే వివేకవంతమైన ఆసక్తి విజ్ఞప్తి చేస్తే అశ్లీలంగా పరిగణించబడుతుంది. దాని ప్రభావం వ్యక్తి దిగజార్చేలా, అవినీతికి దారితీస్తుందని చట్టంలో పేర్కొంది. భారతీయ శిక్షాస్మృతిలోనిలోని సెక్షన్ 294 బహిరంగ ప్రదేశంలో అసభ్యకరమైన చర్యలు,పదాలను ఉపయోగించిన వారిని శిక్షిస్తుంది.అలాగే అశ్లీలత ఇతరులను ఇబ్బందుల పాలు చేస్తే దాన్నినేరంగా పరిగణిస్తారు. ఈ చట్టం ప్రకారం దోషిగా తేలిన వ్యక్తికి మూడు నెలలవరకూ జైలుశిక్ష విధించే వీలుంది. సెక్షన్ 292 ప్రకారం అసభ్యపదజాలంలో ఉన్న పుస్తకాలను ముద్రించడం నేరపూరితమైనవిగా పరిగణిస్తారు. ఇంటర్నెట్,సోషల్ మీడియా రావడం అశ్లీలత చట్టంమరింత అభివృద్ధి చెందింది. సమాచారం సాంకేతిక చట్టంలోనిసెక్షన్ 67ప్రకారం, ఎలక్ట్రానిక్ రూపంలో అసభ్యకరమైన విషయాలను ప్రచురించిన లేదా ప్రసారం చేసే వారెవరైనాశిక్షార్హులే. అశ్లీలతను అరికట్టాలంటే అంతా కలసికట్టుగా పోరాటం చేయాల్సిన అవశ్యకత ఎంతో ఉంది. ●

# 2025లో తొలి మానవ సహిత అంతరిక్ష యాత్ర



నింగిలోకి దూసుకెళ్తున్న పిఎస్‌ఎల్‌వి సి–58 రాకెట్

**• ఈ యేడాది మొత్తం గగన్‌యాన్ పరిశోధనలు, పరీక్షలు • ఇక ప్రతి నెలా రాకెట్ ప్రయోగమే • షార్ నుంచి ఇస్రో రాకెట్లే కాదు.. ప్రైవేటువి కూడా • మహిళా శాస్త్రవేత్తలకు మరింత ప్రోత్సాహం • భారత్ అంతరిక్ష పరిశోధన సంస్థ ఛైర్మన్ ఎస్.సోమనాథ్**

**శ్రీహరికోట (తడ), జనవరి 1 ప్రభాతవార్త:** 2025లో భారత్ తొలి మానవ సహిత అంతరిక్ష యాత్ర గగన్‌యాన్ ప్రయోగం చేపడుతుందని ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ పేర్కొన్నారు. సోమవారం శ్రీహరికోటలోని మీడియా సెంటర్‌లో ఆయన మాట్లాడుతూ, భవిష్యత్ రాకెట్ ప్రయోగాల గురించి వివరించారు. నూతన సంవత్సరం తొలిరోజున విజయవంతంగా పిఎస్‌ఎల్‌వి సి–58 రాకెట్‌ను ప్రయోగించిన శాస్త్రవేత్తలను అభినందించారు. దేశ ప్రజలకు కూడా ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ ప్రయోగం ఎంతో విలువైనదని, అంతరిక్షం నుంచి ఎక్స్‌రే కిరణాల సమగ్ర అధ్యయనం కోసం ప్రయోగించామని ఆయన చెబుతూ శాస్త్రవేత్తలు జాతికి ఇచ్చిన బహుమతిగా పేర్కొన్నారు. ఈ ఏడాది మొత్తం విభిన్న తరహా రాకెట్లను శ్రీహరికోట నుంచి ప్రయోగించనున్నట్లు సోమనాథ్ చెప్పారు. కనీసం 12 నుంచి 14 రాకెట్లను వివిధ ఉపగ్రహాలు అంతరిక్షంలో చేరేందుకు ప్రయోగిస్తామన్నారు. రెండు జిఎస్‌ఎల్‌వి రాకెట్ల ప్రయోగం ఉంటుందని, అందులో ఒకటి మన దేశ సౌలభ్యం కోసం ఇన్‌శాట్ 3డిఎస్ కాగా, మరొకటి ఇస్రో–నాసా సంయుక్తంగా రూపొందించిన ఉపగ్రహంగా పేర్కొన్నారు. కనీసం మరో మూడు పిఎస్‌ఎల్‌వి రాకెట్లను షార్ నుంచి ప్రయోగిస్తామని, ఎస్‌ఎస్‌ఎల్‌వి 3 ప్రయోగంకూడా ఈ ఏడాదే ఉంటుందన్నారు. గగన్‌యాన్‌కు సంబంధించి ముందస్తు ప్రయోగాలు మరిన్ని జరుపుతామన్నారు. 2023లో టెస్ట్ వెహికల్ ప్రయోగం విజయవంతమైన నేపథ్యంలో అటువంటివి మరో రెండు ప్రయోగాలు ఉంటాయన్నారు. ఇప్పటికే గగన్‌యాన్‌కు సంబంధించి హెలికాప్టర్ టెస్ట్, ప్యాడ్ అబార్ట్ టెస్ట్ వంటివి ఎన్నో చేసి ఉన్నామని, నూతన సంవత్సరంలోనూ అటువంటివి పలు పరీక్షలు జరిపి 2025కల్లా అసలుసిసలైన మానవ సహిత అంతరిక్ష యాత్రకు గగన్‌యాన్‌కు సిద్ధం చేస్తామన్నారు. ప్రస్తుతం ఇస్రోలో మహిళా శాస్త్రవేత్తలకు ఎంతో ప్రాధాన్యత ఉందని, దీన్ని మరింత పెంచుతామని కూడా ఆయన చెప్పారు.

**చంద్రుని పైకి కూడా మనుషులను...**

మ్యాన్ ఆన్ మూన్ పేరుతో 2040కల్లా చంద్రుడి పైకి తొలిసారి మనిషిని పంపించే ప్రయోగానికి ఇస్రో సిద్ధమవుతోందని, ఈ ప్రయోగానికి ముందే మానవ సహిత గగన్‌యాన్ ప్రయోగానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ అన్నారు. ఆ తర్వాత అసలు సిసలు మ్యాన్ ఆన్ మూన్‌పై పూర్తి దృష్టి కేంద్రీకరిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన సౌకర్యాలను సమకూర్చుకుంటున్నట్లు చెప్పారు. తమిళనాడులోని కులశేఖరపట్టణంలో మరో రాకెట్ ప్రయోగ వేదిక గురించి అక్కడి మీడియా వారు ప్రశ్నించగా, స్థల సేకరణకు సంబంధించిన అంశం పూర్తయిందని, చిన్న రాకెట్లు, ప్రైవేటు సంస్థల రాకెట్లు కూడా అక్కడి నుంచి భవిష్యత్తులో ప్రయోగించుకునే అవకాశం కలుగుతుందన్నారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులకు రాకెట్ ఉపగ్రహాల నమూనాలు సగర్వంగా ప్రదర్శించారు. సోమనాథ్‌తో పాటు మిషన్ డైరెక్టర్ ఎం.జయకుమార్, శాటిలైట్ డైరెక్టర్ బ్రందాన్ మెహతో, విఎస్‌ఎస్‌సి డైరెక్టర్ ఎస్.ఉన్నికృష్ణన్ నాయర్, ఎల్‌పిఎస్‌సి డైరెక్టర్ డాక్టర్ వి.నారాయణన్, యుఆర్‌ఎస్‌సి డైరెక్టర్ కె.శంకరన్, ఎస్‌డిఎస్‌సి షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్, ఇస్ట్రాక్ డైరెక్టర్ బిఎన్ రామకృష్ణ, ఐఐఎస్‌యు డైరెక్టర్ ఇఎస్ పద్మకుమార్, ఎంఎస్‌ఎ గ్రూప్ డైరెక్టర్ పి.గోపీకృష్ణ తదితరులు పాల్గొని మాట్లాడారు.



షార్‌లో మాట్లాడుతున్న ఇస్రో ఛైర్మన్ సోమనాథ్



## లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ సొంతంగా 290 సీట్లలోపోటీ!

### బీహార్ సిఎం నితీష్‌కుమార్‌కు ఇండియా కన్వీనర్ పదవి

**న్యూఢిల్లీ, జనవరి 1:** లోక్‌సభ ఎన్నికల్లో ఎన్ని సీట్లలో స్వతంత్రంగా పోటీచేయాలనే అంశంపై ఇండియాకూటమి పార్టీలు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నాయి. ప్రధాన జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో 290 సీట్లలో పోటీచేయాలని నిర్ణయించినట్లు పార్టీనేతలు చెపుతున్నారు. గతనెల 29,30 తేదీల్లో జరిగిన కూటమి సమావేశంలో పార్టీలన్నీ కూడా ఈమేకు ఏకాభిప్రాయానికి వచ్చినట్లు తేలింది. కూటమి నిర్ణయాలను రూపొందించేందుకు ఏర్పాటయిన అలయన్స్ కమిటీ ఇందుకు సంబంధించినసమగ్రనివేదికను కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గేకు సమర్పించింది. దీనికి ముందుగా జనవరి నాల్గవ తేదీ ఆయన మరో కీలక సమావేశం ఏర్పాటుచేస్తున్నారు. సీట్ల పంపకాలేర్పాట్లు ఖరారు చేసేందుకు అన్ని రాష్ట్రాల పార్టీ అధ్యక్షులు సిఎల్‌పి నేతలతో ఆయన సమావేశంలో చర్చించనున్నారు. దేశవానయప్తంగా తమ భాగస్వామ్య పార్టీలనుంచి 85 లోక్‌సభ సీట్లను కాంగ్రెస్ పార్టీ కోరే అవకాశం ఉందనికూడా తెలుస్తోంది. పార్టీ అంతర్గత చర్చల అనంతరం భాగస్వామ్య పార్టీలతో సీట్లపంపకాల ఒప్పందాన్ని స్థిరపరిచేందుకు తదుపరి సంప్రదింపులు జరపనుంది. తద్వారా కూటమి భాగస్వామ్య పార్టీలను మరింత బలపడేలాచేస్తూనే గరిష్టంగా ఎన్నికల గెలుపు అవకాశాలను మరింతపెంచుకోవాలని కాంగ్రెస్ ఆలోచనతోఉంది. అలాగే కూటమి ఏర్పాటయిన తర్వాత ఇండియా బ్లాక్‌లో తొలి కీలక నిర్ణయం జరుగుతోంది. కూటమిలో కీలక బాధ్యతలను బీహార్ సిఎం, జెడియు చీఫ్ నితీష్ కుమార్‌కు అప్పగించనున్నట్లు కూటమి నేతలనుంచే వినిపిస్తోంది. నితీష్‌కుమార్‌ను కూటమి కన్వీనర్‌గా చేసే విషయాన్ని కాంగ్రెస్ సీరియస్‌గా పరిశీలిస్తోంది. ఇది జనతాదళ్ చిరకాల డిమాండ్‌గాకూడా ఉంది. కన్వీనర్‌పదవి అప్పగించేందుకు కాంగ్రెస్ పార్టీ ఆయనతో సంప్రదింపులు ముమ్మరంచేస్తోంది. కుల ఆధారిత లెక్కలు, రిజర్వేషన్ అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేముందు కాంగ్రెస్ తమను ముందుగా సంప్రదించలేదని నితీష్ ఇటీవల ఆపార్టీపై రుసరుసలాడిన సంగతి తెలిసిందే. అలాగే కూటమిలో కీలకంగా మెలుగుతూనే తన సొంతపార్టీలో ఎలాంటి చీలికలకు ఆసానకరం లేకుండా నితీష్‌కుమార్ వేగంగా పావులు కదిపారు. పార్టీ నేషనల్ ఎగ్జిక్యూటివ్ సమావేశంలో జెడియు అధ్యక్షపదవికి లలన్‌సింగ్ రాజీనామాచేయడం వెంటనే జెడియు చీఫ్ పగ్గాలు నితీష్‌చేపట్టడం చకచకా జరిగిపోయాయి.

కీలకమైన లోక్‌సభ ఎన్నికలు తరుముకొస్తున్నవేళ పార్టీ దిగ్గజమైన నితీష్‌కుమార్ అధ్యక్ష పగ్గాలు చేపట్టాల్సిన అవసరం ఎంతో ఉందని పార్టీ నేతలు చెప్పడంతో లలన్‌సింగ్ అత్యవసర రాజీనామా చేయడం ఆపై వెంటనే నితీష్ జాతీయ అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎంపిక కావడం చకచకా జరిగిపోయాయి. ఆర్జేడియి లలన్‌సింగ్ దగ్గరవుతున్నారన్న సంకేతాలపై నితీష్ అప్రమత్తం అయ్యారు.



## జైలుకు వెళ్లేందుకూ సిద్ధంగా ఉండండి

### కార్యకర్తలతో కేజ్రీవాల్

**న్యూఢిల్లీ, జనవరి 1:** ప్రజా శ్రేయస్సు కోసం తాము ఎంచుకున్న మార్గంలో జైలుకు వెళ్లేందుకు కూడా సిద్ధంగా ఉండాలని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పార్టీ కార్యకర్తలతో జరిగిన వర్చువల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. అభివృద్ధిలో ప్రజలను భాగస్వాములుగా చేయడంతో తమ పార్టీ ప్రజాదరణ పొందిందని కేజ్రీవాల్ అన్నారు. ప్రస్తుతం జైలు శిక్ష అనుభవిస్తున్న పార్టీ నేతలను చూసి గర్వంగా ఉందన్నారు. 'పిల్లలకు ఉన్నతమైన విద్య, పేదలకు ఉచిత వైద్యం గురించి మాట్లాడితే మనం జైలుకు వెళ్లాల్సిందే. అందుకు మనం సిద్ధంగా ఉండాలి. మనం సమస్యలపు ఎదుర్కొంటున్నామని భావిస్తున్నా. కానీ అందుకు బాధపడనవసరం లేదు. ఈ రోజు జైలులో ఉన్న మన నేతలనే మన హీరోలు. వారందరినీ చూసి చలా గర్వపడుతున్నా' అని అన్నారు. కేంద్రంలోని బిజెపి దర్యాప్తు సంస్థలను అడ్డుపెట్టుకుని తమ పార్టీ నేతలను జైలుకు పంపిందని ఆరోపిస్తూ ఆయన పరోక్షంగా ఈ వ్యాఖ్యలు చేశారు. దేశంలోని ఏ ఇతర పార్టీలు దృష్టిసారించని సమస్యలపై తమ పార్టీ దృష్టి కేంద్రీకరించిందని అన్నారు. దేశంలో మొదటిసారి ప్రజలకు తమ పార్టీ ప్రత్యామ్నాయంగా మారిందన్నారు. ఇలాంటి రాజకీయాలను ప్రజలు ఇష్టపడడం ప్రారంభించారన్నారు.

## ఒక్కసారిగా 21 భూకంపాలు..

### గజగజ వణికిన జపాన్

### రిక్టర్ స్కేలుపై 6.5 గా నమోదు: సునామీ హెచ్చరికలు జారీ

### ప్రమాదప్రాంతాలనుంచి వెళ్లిపోవాలని ప్రధాని కిషిడా సందేశం



**టోక్యో జనవరి 1:** జపాన్‌లో సంభవించిన భూకంపం ధాటికి సునామి తరహాలో సముద్రకెరటాలు ఒక మీటరు ఎత్తుకు లేచి ప్రజలను భయకంపితులనుచేసాయి. ఇషికావాప్రాంతంలోని నోటో రీజియన్‌లో సోమవారం 7.5 అయస్కాంత తీవ్రతతో కలిగిన భూకంపం సంభవించింది. ప్రధాన దీవి హోన్షులో జపాన్‌వైపున సాయంత్రం 4.10 గంటలకు ఈ భూకంపం సంభవించింది. జపాన్ వాతావరణశాఖకూడా ఈ భూకంపప్రకంపనలు రిక్టర్‌స్కేలుపై 7.6గా నమోదయ్యాయని ప్రకటించింది. కొత్తసంవత్సరపు సెలవురోజున 3.2 అయస్కాంత ప్రభావిత శక్తి ఉన్న భూప్రకంపనలు సుమారు 50వరకూ సంభవించాయని వెల్లడించింది. కుటుంబాలన్నీ కూడా కొత్త సంవత్సర వేడుకల్లో నిమగ్నం అయిన తరుణంలో ఈ భూకంపం తీవ్ర ఆందోళనను కలిగించింది. టివి ఛానళ్లుకూడా సాధారణ సేవలస్థానంలో ప్రత్యేక కార్యక్రమాలు ప్రసారం చేసాయి. ప్రధాని ఫుమియో కిషిడా సందేశం ఇస్తూ ప్రమాదకర ప్రాంతాలనుంచి ప్రజలు తక్షణమే ఖాళీచేసి వెళ్లిపోవాలని, ఎగువ ప్రాంతాలకువెళ్లాలని సూచించారు. విలువైన వస్తుసామగ్రి, ఇండ్లుకంటే ఇపుడు ప్రాణాలుముఖ్యమని ముందు ప్రమాదకరంగా ఉన్న ప్రాంతాలనుంచి ఖాళీచేయాలని కోరారు. సముద్ర తరంగాలు నాలుగు అడుగుల ఎత్తున లేచి ఎగిసిపడ్డాయి. వజిమా పోర్టుప్రాంతంలో మరింత ఉధృతంగా కెరటాలు ఒడ్డుకు కొట్టుకువచ్చాయి. కొన్ని ప్రాంతాల్లో చిన్నపాటి సునామిలు కూడాసంభవించినట్లు సీస్మాలజీ విభాగంప్రకటించింది. హోక్కైడో దీవిలోని ఉత్తరప్రాంతంలో ఈభూకంపం సంభవించిందని తేలింది. జపాన్ వాతావరణశాఖ ఒక ప్రకటన జారీచేస్తూ భారీ సునామి హెచ్చరికలు చేసింది. ఐదు మీటర్ల ఎత్తువరకూ అలలు ఎగిసిపడతాయని తెలిపింది. అయితే భూకంపం తర్వాత ఆస్థాయి ప్రకంపనలు మళ్లీ రాలేదు. అమెరికా పసిఫిక్ సునామి హెచ్చరిక కేంద్రం కూడా ఇందుకు సంబంధించి హెచ్చరికలుచేసింది. కోస్తా వెంబడి 300 కిలోమీటర్లవరకూ సునామి ప్రమాదాలుంటాయని హెచ్చరించింది. భూకంపం, సునామిలవల్ల జరిగిన నష్టాన్ని అంచనావేస్తున్నట్లు జపాన్ ప్రభుత్వం ప్రకటించింది. రాజధాని టోక్యనగరానికి 300 కిలోమీటర్ల దూరంలో ఈసంఘటన జరిగింది. ప్రభుత్వ ప్రతినిధి యోషిమాసా హయాషి మాట్లాడుతూ శిధిలం అయిన భవనాలకింద ఆరుగురు చిక్కుకున్నారని, తీవ్ర గాయాలయినట్లు తెలిసిందన్నారు. అయితే ఎన్ని ఇళ్లు ధ్వంసం అయ్యాయన్నది ఇప్పటికిప్పుడు చెప్పలేమన్నారు. టోయామాలోని 33,500 కుటుంబాలవరకూ ఈ భూకంపబారిన పడ్డాయి. చెక్కతో తయారుచేసిని ఇళ్లుకావడంతో వరుసవెంబడి కూలిపోవడం కనిపించాయని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. భూకంపం, సునామి హెచ్చరికలతో అనేక హైవేలను మూసివేసారు. బుల్లెట్‌రైళ్లను కూడాసస్పెండ్‌చేసారు. జపాన్‌లో భూకంపాలు కొత్తేమీ కాదు. 2011 మార్చినెలలో 9.0 తీవ్రత కలిగిన భూకంపం సంభవించింది. ఆతర్వాత సునామి రావడంతో సుమారు 18,500 మంది ఆచూకీ గల్లంతయింది. ఫుకుషిమా అణుప్లాంట్‌లో మూడు రియాక్టర్లు కరిగిపోయాయయని అప్పట్లోప్రకటించింది. చెర్నోబిల్ అణుప్రమాదం తర్వాతఅత్యంత తీవ్రస్థాయిలో ఈ ప్రమాదం జరిగిందని జపాన్‌ప్రకటించింది. అయితేనేటి భూకంపం, కారణంగా ఎలాంటి సంఘటనలునమోదుకాలేదని షికా అణువిద్యుత్‌ప్లాంట్ అధికారులుప్రకటించారు.

## జమ్మూకాశ్మీర్‌పై అమిత్‌షా కీలక సమావేశం

**న్యూఢిల్లీ,జనవరి 1:** జమ్ముకశ్మీర్‌లో శాంతి భద్రతలు, జీరో టెర్రర్ ప్లాన్ తదితర అంశాలపై చర్చిందుకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా నేతృత్వంలో మంగళవారం ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించనున్నారు. శాంతి భద్రతలు, జీరో టెర్రర్ ప్లాన్ తదితర అంశాలపై చర్చిందే అవకాశం ఉంది. ఈ సమావేశంలో జమ్ముకశ్మీ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, చీఫ్ సెక్రెటరీ అటల్ దుల్లూ డీజీపీ స్వైన్ పాల్గొంటారు. వీరితో పాటు జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, కేంద్ర హోంశాఖ కార్యదర్శి అజయ్ భల్లా, ఇంటిలిజెన్స్ బ్యూరో డైరెక్టర్ తపన్ డేకా తదితర ఉన్నతాధికారులు హాజరు కానుండటంతో ఈ భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది. జమ్ముకశ్మీర్‌లో 2021లో రూ.28,400కోట్ల విలువైన పారిశ్రామిక అభివృద్ధిపనులకు కేంద్రంశ్రీకారం చుట్టింది. వీటి పురోగతిపై అమిత్ షా చర్చించే అవకాశమున్నట్లు విశ్వసనీయ సమాచారం.

ఉగ్రవాదుల సమాచార వ్యవస్థను నిర్మూలించేందుకు 360 డిగ్రీల భద్రతా యంత్రాం గాన్ని పటిష్టం చేయనున్నట్లు అమిత్‌షా వెల్లడించారు. చైనా,పాకిస్థాన్‌నుంచి ముప్పు పొంచి ఉండడంతోపాటు ఇటీవలకాలంలో ఉగ్రకదలికలు ఎక్కువవుతున్న నేపథ్యంలో ఈ సమావేశంలో ఏయే అంశాలు చర్చకు వస్తాయన్న దానిపై ఉత్కంఠ నెలకొంది.



## రూ. 1.64 లక్షల కోట్లకు పెరిగిన జీఎస్టీ వసూళ్లు

**న్యూఢిల్లీ, జనవరి 1:** దేశవ్యాప్తంగా జీఎస్టీ వసూళ్ల డిసెంబరునెలలో గణనీయంగా పెరిగాయి. నవంబరుతో పోలిస్తే పదిశాతం పెరిగి 1.64 లక్షలకోట్లకు చేరాయని కేంద్రంప్రకటించింది. అదే గత ఏడాది డిసెంబరునెలలో 1.49 లక్షల కోట్లుమాత్రమే వసూలుచేయగలిగింది. గత ఏడాదితోపోలిస్తే 10.3శాతంపెరిగినట్లు తేలింది. జిఎస్టీ వసూళ్ల వరుసగా ఆరోనెలలో కూడా 1.60 లక్షలకోట్లను అధిగమించాయి. స్థూలంగా మొత్తం జిఎస్టీ వసూళ్ల 12శాతం వార్షిక వృద్ధితోపెరిగి ఏప్రిల్ డిసెంబరు మధ్యకాలంలో గత ఏడాది 14.97 లక్షలకోట్లుగా ఉన్నట్లు మంత్రిత్వశాఖ ప్రకటించింది.

అదే గత ఏడాది ఇదే కాలంలో జిఎస్టీ వసూళ్ల స్థూలం అంటే 2022 ఏప్రిల్ డిసెంబరు మధ్యకాలంలో 13.40 లక్షలకోట్లుమాత్రమేనని కేంద్రం ప్రకటించింది. నెలవారీగా సగటు జిఎస్టీ వసూళ్ల గడచిన తొమినమదినెలలకాలంలో చూస్తే 1.66 లక్షలకోట్లుగా ఉన్నాయి. ఇదే కాలంలో గత ఏడాది నమోదుచేసిన 1.49 లక్షలకోట్లకంటే 12శాతం ఎక్కువ అని కేంద్ర ఆర్థికశాఖ ప్రకటించింది.

డిసెంబరు నెలలో 1,64,882 కోట్లు వసూలు కాగా సిజిఎస్టీ 30,443కోట్లు, ఎస్‌జిఎస్టీ 37,935కోట్లు, ఐజిఎస్టీ 84,255కోట్లుగా ఉన్నాయి. ఈ మొత్తంలోనే దిగుమతుల రూపంలో 41,534 కోట్లుగా ఉంది. సుంకంరూపంలో 12,249 కోట్లుగా ఉంది. దిగుమతిచేసుకున్న వస్తువులపై సుంకం రూపంలోకూడా 1079 కోట్లు వసూలుచేసినట్లు ఆర్థిక మంత్రిత్వశాఖ వివరించింది.

## బాంబు దాడిలో జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజహార్ మృతి?



**ఇస్లామాబాద్, జనవరి 1:** వరల్డ్ మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది మసూద్ అజహార్ (55) మృతి చెందాడా?.. సోమవారం ఉదయం గుర్తుతెలియని దుండగులు జరిపిన బాంబు దాడిలో మసూద్ చనిపోయినట్లు సమాచారం. 1999లో కాందహార్ విమాన హైజాక్ జరిగింది ఇతని విడుదల కోసమే. భారత పార్లమెంట్‌పై 2001లో జరిగిన దాడితోపాటు 2008 ముంబై దాడులు, 2016లో పఠాన్‌కోట్ దాడి, 2019 పుల్వామా దాడులకు కారణమైన జైషే మహమ్మద్ సంస్థను స్థాపించింది అజహారే. మహమూద్ మసూద్ అజహార్ అల్వీ.. ఉగ్ర సంస్థ జైషే మహ్మద్ స్థాపకుడు. సోమవారం ఉదయం భవల్‌పూర్ మసీదు నుంచి తిరిగి వెళ్తున్న క్రమంలో గుర్తుతెలియని వ్యక్తులు అతనిపై బాంబు విసిరినట్లు కథనాలు వెలువడుతున్నాయి. మసూద్ అజహార్ మృతిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

మరోవైపు పాక్‌లో గత కొంతకాలంగా ఉగ్రవాదులు.. ఉగ్ర సంస్థల నేతలు మిస్టరీ పరిస్థితుల్లో మృతి చెందుతున్న సంగతీ తెలిసిందే.

పాకిస్థాన్ పంజాబ్ రాష్ట్రంలో ఓ విద్యావంతుల కుటుంబంలో పుట్టిన అజహార్.. కశ్మీర్ స్వేచ్ఛ పేరిట ఉగ్ర కార్యకలాపాలకు దిగాడు. బ్రిటన్‌కు జిహాదీని పరిచయం చేసింది ఇతనే. భారత్ ఇతన్ని అరెస్టు చేస్తే.. ఇతని విడుదల డిమాండ్‌తో ఏకంగా విమానం హైజాక్ చేశారు. కాందహార్ హైజాక్ ఘటనగా భారత్‌కు ఒక మాయనిమచ్చగా మిగిలిపోయిందా ఘటన. జైలులో ఉన్నప్పుడు అమెరికా దర్యాప్తు సంస్థలు.. ఇంటర్‌పోల్ సైతం ఇతన్ని గతంలో ప్రశ్నించాయి. 2019, మే 1న ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి ఇతన్ని ఇతని అంతర్జాతీయ ఉగ్రవాదిగా ప్రకటించింది.

**భారత్ పట్టుకుంటే..**

1994లో అజహార్ ఫేక్ ఐడి మీద శ్రీనగర్‌కు చేరుకున్నాడు. అక్కడ రెండు వర్గాల మధ్య ఉద్రిక్తతలను రెచ్చగొట్టే యత్నం చేయాలనుకున్నాడు. అయితే భారత భద్రత బలగాలు ఫిబ్రవరిలో అనంతనాగ్ జిల్లా ఖానాబల్ దగ్గర అజహార్‌ను అరెస్టు చేశాయి. అప్పటి నుంచి పాక్ ప్రేరేపిత ఉగ్రసంస్థలు అతన్ని బయటకు రప్పించే ప్రయత్నాలు చేస్తూవచ్చాయి. చివరకు.. 1999 డిసెంబరులో మసూద్ అజహార్ సానుభూతిపరులు ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానం–814ను హైజాక్ చేసి కాందహార్‌కు తరలించారు. ఆ సమయంలో కాందహార్ పాక్ ఐఎస్ఐ మద్దతులో తాలిబన్ల అధీనంలో ఉండేది. అయితే ఈ కిడ్నాప్ వ్యవహారానికి అజహార్ సోదరుడు అబ్దుల్ రౌఫ్ అజహార్ నేతృత్వం వహించాడు.

విమాన ప్రయాణికుల విడుదల కోసం జరిపిన దౌత్యపరమైన చర్చలు విఫలంకావడంతో.. అప్పటి భారత ప్రభుత్వం అజహార్‌ను విడుదల చేయాల్సి వచ్చింది. కోట్ భల్వాల్ జైలు నుంచి అప్పటి పోలీసు అధికారి శేష్‌పాల్ వైద్ నేతృత్వంలో అజహార్ అప్పగింత జరిగింది. ఆ తర్వాత ఐఎస్ఐ సంరక్షణలోనే చాలా కాలం అజహార్ పాక్ అంతటా స్వేచ్ఛగా తిరుగుతూ బహిరంగ సభలు, ర్యాలీలు నిర్వహించాడు. అయితే పాక్ మాత్రం అజహార్ తమ దగ్గర లేడంటూ బుకాయిస్తూ వచ్చింది.



## హిట్ అండ్ రన్ కేసులో కొత్త చట్టానికి వ్యతిరేకంగా డ్రైవర్ల ఆందోళన

**న్యూఢిల్లీ, జనవరి 1:** కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన భారత న్యాయ సంహిత చట్టానికి వ్యతిరేకంగా లారీ, ప్రైవేటు బస్ డ్రైవర్లు ఆందోళనకు దిగారు. కొత్త చట్టంలో హిట్ అండ్ రన్ కేసులో శిక్ష పెంపును వ్యతిరేకిస్తూ దేశంలోని వివిధ ప్రాంతాల్లో నిరసన చేపట్టారు. పాత చట్టం ప్రకారం హిట్ అండ్ రన్ కేసులో దోషిగా తేలితే రెండేళ్ల జైలుశిక్ష విధించేవారు. నూతనంగా తీసుకొచ్చిన భారత న్యాయ సంహిత చట్టంలో పదేళ్ల జైలు శిక్ష, రూ. ఏడు లక్షలు జరిమానా విధించేలా మార్పులు చేశారు. కొత్త చట్టం వల్ల కొత్తవారు ఈ వృత్తిని చేపట్టేందుకు ముందుకు రారని డ్రైవర్ల సంఘాలు ఆరోపించాయి. "ఉద్దేశపూర్వకంగా యాక్సిడెంట్ చేయాలని ఎవరూ అనుకోరు. ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని ఆస్పత్రికి తరలించేందుకు ప్రయత్నించే క్రమంలో మూకదాడి జరిగే అవకాశం ఉంటుందనే భయంతో అక్కడి నుంచి వెళ్లిపోతారు. కొన్నిసార్లు పొగమంచు కారణంగా ప్రమాదాలు జరుగుతాయి. అందుకు డ్రైవర్‌కు పదేళ్ల జైలుశిక్ష విధించడం సమంజసం కాదు. ఇప్పటికే రవాణా రంగం 30 శాతం డ్రైవర్ల కొరతను ఎదుర్కొంటోంది.

ఈ క్రమంలో కొత్త చట్టం కారణంగా ఈ వృత్తిని చేపట్టేందుకు కొత్తవాళ్లు ఆసక్తి చూపరు' అని డ్రైవర్ల సంఘాల నాయకులు ఆరోపించారు. ఈ చట్టానికి వ్యతిరేకంగా ఢిల్లీ, హర్యానా, మధ్యప్రదేశ్, పశ్చిమ బెంగాల్‌లో లారీ డ్రైవర్లు జాతీయ రహదారులను నిర్బంధించి తమ నిరసన తెలిపారు. హిట్ అండ్ రన్ కేసులో విధించే శిక్షకు సంబంధించి డ్రైవర్ల సంఘాల అ భిప్రాయాలను కేంద్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుని, చట్టంలో మార్పులు చేయాలని డిమాండ్ చేశారు.

## 97.38% వెనక్కివచ్చిన రెండువేల రూపాయలనోట్లు: ఆర్బీఐ

**న్యూఢిల్లీ,జనవరి 1:** పెద్దనోట్ల చెలామణీనుంచి తప్పించిన రెండువేల రూపాయల కరెన్సీ నోట్లు ఇప్పటివరకూ 97.38శాతం బ్యాంకులకు జమ అయ్యాయని భారతీయ రిజర్వుబ్యాంకుప్రకటించింది. గత ఏడాది మే నెలనుంచి రెండువేల నోట్లను చెలామణినుంచి ఉపసంహరిస్తున్నట్లు ప్రకటించిన తర్వాత నేటివరకూ 97.38శాతం వరకూ చెలామణీలో ఉన్న నోట్లు బ్యాంకులో డిపాజిట్ అయ్యాయన్నారు. మొత్తం రెండువేల నోట్లు చెలామణీలో 3.56 లక్షలకోట్లుగా ఉన్నాయని, ఉపసంహరిస్తున్నట్లు ప్రకటించిన తర్వాత గత ఏడాది డిసెంబరు 29వ తేదీనాటికి 9330 కోట్లు మాత్రమే జమకావాల్సి ఉందని అన్నారు. దీన్నిబట్టిచూస్తే 97.38శాతం నోట్లు జమ అయ్యాయని ఆర్బీఐ వెల్లడించింది. రిజర్వుబ్యాంకు పరిధిలోని మొత్తం 19 బ్రాంచ్ శాఖల్లోను ఈ నోట్లనుమార్పిడిచేసుకునే సౌకర్యం ఉందని ఆర్బీఐ వెల్లడించింది. ఉపసంహారణకు గడువు అక్టోబరు వరకూ మాత్రమే ఉంది. వ్యక్తులు, సంస్థలు ఎవరైనా సరే నోట్లను మార్పిడిచేసుకోవచ్చని, లేదా డిపాజిట్‌చేసుకునే వెసులుబాటు కల్పించింది. ఇండియా పోస్ట్‌ద్వారా కూడా వాటిని మార్పిడిచేసుకుంటున్నట్లు ఆర్బీఐ వెల్లడించింది. ఆర్బీఐ ప్రాంతీయ కార్యాలయాల్లోకానీ లేదా వారి బ్యాంకు ఖాతాలకు కానీ జమచేసుకునే సౌలభ్యం ఉందని ఆర్బీఐ వివరించింది.

## పెట్రోలు,డీజిల్ కార్లపై ఆంక్షలు పెంచిన హిమాచల్‌సర్కార్

**సిమ్లా, జనవరి 1:** వాయుకాలుష్యం నివారించేందుకుగాను హిమాచల్‌ప్రదేశ్‌ముఖ్యమంత్రి సుఖ్వీందర్‌సింగ్ సుఖు కీలకనిర్ణయాలు తీసుకున్నారు. పెట్రోలు డీజిల్ వాడకాలను తగ్గించడంతో పాటు విద్యుత్ వాహనాల కొనుగోలును ప్రోత్సహిస్తున్నారు. ఇకనుంచి ప్రభుత్వశాఖల్లో అవసరమైన వాహనాల కొనుగోళ్లలో పెట్రోలు, డీజిల్‌తో నడిచే వాహనాలను కొనుగోలుచేయడంపై నిషేధం విదిస్తూ సంచలన ఆదేశాలుజారీచేసింది. హిమాచల్ ప్రదేశ్‌లో వాయుకాలుష్యాన్ని నివారించేందుకే ఈనిర్ణయం తీసుక్నుట్లు సుఖు తెలిపారు. అలాగే పెట్రోలు, డీజిల్ వాహనాలకొనుగోళ్లపైనా ఆంక్షలు విధిస్తున్నారు. రాష్ట్రప్రభుత్వశాఖలేవీకూడా 2024 జనవరి ఒకటవ తేదీనుంచి ఈ వాహనాలు కొనుగోలుచేయవద్దని ఆదేశాలు జారీచేసింది. క్లీన్ అండ గ్రీన్ హిమాచల్ లక్ష్యసాధనకోసమే ఈ కార్యాచరణ అమలుచేస్తున్నట్లు సిఎంఒనుంచి ప్రకటన విడుదల చేసారు. ఒకవేళ ఈ వాహనాలు కొనుగోలు చేయాలంటే మంత్రివర్గం ఆమోదం విధిగా ఉండాలని షరతులు విధించారు. ప్రస్తుతం ప్రభుత్వపరంగా ఉన్న విద్యుత్ వాహనాలు 185 ఉన్నాయని, ప్రైవేటు విద్యుత్ వాహనాలు 2733 ఉన్నాయని సీఎం తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు కేంద్రాలనుంచి వచ్చిన సమాచారంతో స్విట్జర్లాండ్‌కు చెందిన ఐక్యూ ఎయిర్ అనేసంస్థ ఏటా వాయుప్రమాణాలను అధ్యయనంచేస్తోంది. దీనితో ప్రపంచంలోనే అత్యంత కాలుష్యభరిత దేశాల జాబితాలో భారత్ ఎనిమిదో స్థానంలో నిలిచింది. అందువల్లనే ఇపుడు వాయుకాలుష్య నివారణకు కేంద్రంతోపాటు రాష్ట్రాలుకూడా కదిలివస్తున్నాయి. పర్యాటక రాష్ట్రంగా ప్రసిద్ధిచెందిన హిమాచల్‌కు వాహనాల్లో అత్యధికసంఖ్యలో పర్యాటకులు వస్తున్న సంగతి తెలిసిందే.

# ప్రజలకు భద్రత కల్పించడమే లక్ష్యం

## పోలీసు అధికారుల మెస్‌లో నూతన సంవత్సర వేడుకలు

## కేక్ కట్ చేసిన డిజిపి రవిగుప్తా



**హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త:** రాష్ట్ర పోలీసు శాఖ ఐపిఎస్ అధికారుల సంఘం తరపున నగరంలోని మాసాబ్‌ట్యాంక్ వద్ద గల పోలీసు అధికారుల మెస్‌లో ఏర్పాటు చేసిన నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. సోమవారం ఉదయం జరిగిన ఈ వేడుకల్లో డిజిపి రవిగుప్తా ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాటా ్లడుతూ తెలంగాణ పోలీసు శాఖ దేశానికే ఆదర్శంగా నిలిచిందని అన్నారు. ప్రజల సహకా రంతోనే ఇది సాధ్యమయ్యిందని ఆయన అన్నారు. ప్రజలకు భద్రత కల్పించడమే తమ లక్ష్యమని ఆయన తెలిపారు. ప్రజలకు ఈ సందర్భంగా డిజిపి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలి పారు. తెలంగాణ పోలీసులు ఇటీవల సాధించిన అనేక విజయాలు సమష్టి కృషి వల్లే దక్కిందని ఆయన అన్నారు. పోలీసులంతా ఒక జట్టుగా వుండి ముందుకు వెళ్లడం వల్లే ఈ తర హా ఫలితాలు వచ్చాయని ఆయన తెలిపారు. గత యేడాది పండుగలు, వేడుకలు, ఉత్స వాలతోపాటు యేడాది చివర్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలు కూడా ప్రశాంతంగా ముగియడం వెనుక పోలీసుల సమష్టి కృషి వుందని డిజిపి తెలిపారు. ఈ యేడాది కూడా ఇదేవిధంగా ముందుకు సాగుతామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రోడ్ సేఫ్టీ డిజి అంజనీకుమార్, హోంశాఖ ముఖ్య కార్యదర్శి జితేందర్, నిఘా విభాగం అధిపతి శివధర్‌రెడ్డి, విశ్రాంత డిజి గోవింద్‌సింగ్ సహా పలువురు సీనియర్ ఐపిఎస్ అధికారులు పాల్గొన్నారు.

**గవర్నర్, సిఎంను కలిసిన డిజిపి రవిగుప్తా**

ఇదిలా ఉండగా నూతన సంవత్సరం పుర స్కరించుకుని డిజిపి రవిగుప్తా సోమవారం ఉదయం గవర్నర్ తమిళిసైని రాజ్‌భవన్‌లో కలిశారు. ఈ సందర్భంగా గవర్నర్ తమిళిసైకి డిజిపి పుష్పగుచ్ఛం అందించి కొత్త ఏడాది శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సిఎం రేవంత్ రెడ్డిని కూడా డిజిపి రవి గుప్తా కలిసి పుష్పగుచ్ఛం అందించి కొత్త ఏడాది శుభాకాంక్షలు తెలిపారు.

**సిఎంను కలిసిన**

**సిటీ కొత్వాల్ శ్రీనివాస్‌రెడ్డి**

కాగా సిటీకొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి సిఎం రేవంత్‌రెడ్డిని సోమవారం ఉదయం కలిశారు. ఈ సందర్భంగా కమిషనర్ సిఎం రేవంత్ రెడ్డి పుష్పగుచ్ఛం అందిం చి కొత్త ఏడాది శుభాకాంక్షలు తెలిపారు.

# రాష్ట్రవ్యాప్తంగా చర్చిల్లో ఘనంగా న్యూఇయర్ వేడుకలు

**హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త:** న్యూ ఇయర్-2024 వేడుకలను రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చర్చిలలో సోమవారం ఘనంగా జరుప ుకున్నారు. క్రిస్మస్, ఈస్టర్ పండుగలతో పాటు కొత్త సంవత్సరం వేడుకలను ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రైస్తవులు పండుగగా ఆచరిస్తారు. అదే విధంగా రాష్ట్రంలో ఉన్న క్రైస్తవులు కూడా ఆది వారం అర్ధరాత్రి నుంచే వేడుకలు జరుపు కుంటారు. రాత్రి 11 గంటలకు చర్చీలలో ప్రత్యేక ప్రార్థనలు మొదలు బెట్టి 12 గంటలు దాటిన తర్వాత ప్రత్యేకంగా చర్చి గంటలు మోగించారు. ఒకరినొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పుకున్నారు. మైక్‌లలో ప్రజలకు న్యూఇయర్ గ్రీటింగ్స్ చెప్పారు. మరుసటి రోజు సోమవారం కూడా చర్చస్‌లో ప్రత్యేక ఆరాధనలు జరిపారు. పాస్టర్లు, బిషప్‌లు ప్రత్యేక సందేశాలు ప్రభోదించారు. కేక్‌లు కట్‌చేసి తినిపించు కున్నారు. న్యూఇయర్ విషెస్ చెప్పకున్నారు. ఎమ్మెల్లేలు, ఎంపీలు, ఇతర ప్రజాప్రతినిధులు చర్చి లకు వెళ్లి శుభాకాంక్షలు చెప్పడం విశేషం. మొత్తంమీద ఉత్సాహభరిత వాతావరణంలో కొత్త సంవత్సరం వేడుకలను క్రైస్తవులు పండుగలా జరుపు కున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మెన్నోనైట్, మెథడిస్ట్, బాప్టిస్ట్, సిఎస్ఐ, క్యాథలిక్ చర్చిలతో పాటు ఇండిపెండెంట్ చర్చిలలో కూడా వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.

# మాజీ ఎమ్మెల్యే ఉపేందర్‌రెడ్డిపై కేసు నమోదు

**హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త:** ప్రభుత్వ భూమి ఆక్రమణకు పాల్ప డ్డారని పాలేరు మాజీ ఎమ్మెల్యే ఉపేందర్‌రెడ్డిపై కేసు నమోదైంది. షేక్‌పేట్ తహసీల్దార్ అనితారెడ్డి ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పోలీసులు కేసు పెట్టారు. బంజారాహిల్స్ రోడ్‌నెంబర్ 3లో ఫ్లాట్ నెం.8సిలో 2,185 చదరపు మీటర్ల ప్రభుత్వ భూమి ఉంది. ఆస్థలాన్ని దీప్తి అవెన్యూ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన ఉపేందర్ రెడ్డి,మరికొందరు ఆక్రమించినట్లు ఆరోపణలు వచ్చాయి. గతంలో ప్లాట్‌నెం8డీలో షౌకత్ ఉన్నీషా అనే వ్యక్తినుంచి ఉపేందర్ంరెడ్డి ప్లాట్‌ను కొనుగోలు చేశారు. దాని పక్కనే 8సి కూడా తనదేని కబ్జా చేసినట్లు ఫిర్యాదులొచ్చాయి. గతంలో ఈస్థలంలో దీప్తి అవెన్యూ కంపెనీ నిర్మాణం చేపట్టేందుకు ప్రయత్నించగా అప్పటి తహసీల్దార్ ఆభూమిని స్వాధీనం చేసుకున్నారు. తాజాగా మరోసారి ఆదే స్థలంలో ఉపేందర్‌రెడ్డి నిర్మాణాలు చేపట్టారు. దీంతో బంజారాహిల్స్ పోలీసుల సహకా రంతో తహసీల్దార్ అక్రమ నిర్మాణాలను తొలగించారు. ఆమె ఫిర్యాదు మేరకు ఉపేందర్‌రెడ్డిపై కేసు నమోదైంది.

# ఫిబ్రవరి 17న షర్మిల కుమారుడి వివాహం

## ట్విట్టర్‌లో వెల్లడి



**హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త:** వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కుమారుడి వివాహం ఫిబ్రవరి 17న జరగనుంది. దీనికి సంబంధించి వివరాలను ట్విట్టర్(ఎక్స్)లో షర్మిల వెల్లడించారు. అందరికి నూతన సంవత్సరం శుభా కాంక్షలు, ఈ 2024 నూతన సంవత్సరంలో నా కుమారుడు వైఎస్ రాజారెడ్డికి, ప్రియమైన అట్లూరి ప్రియాతో జనవరి 18న నిశ్చితార్థం వేడుక, ఫిబ్రవరి 17న వివాహ వేడుక జరగనున్న సంగతి మీతో పంచుకోవడం ఆనందంగా ఉందన్నారు. మంగళవారం మేము కుటుంబసమేతంగా కాబోయే వధూవరులతో కలిసి ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్‌ని సందర్శించి తొలి ఆహ్వానపత్రిక ఘాట్ వద్ద ఉంచి, నాన్న ఆశీస్సులు తీసుకోవడం జరుగుతుందని చెప్పడానికి సంతోషంగా ఉందన్నారు. ఈ మేరకు ఫొటోలను ట్వీట్ చేశారు.

# దిజగారుడు రాజకీయాలకు స్వస్తి పలకండి

## మాజీ మంత్రులు కెటిఆర్, హారీశ్‌రావుకు టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్ సూచన

**హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నెలరోజులు కూడా కాలేదని, ముఖ్యమంత్రి నుంచి మంత్రుల వరకు మెరుపు తీగల్లా పనిచేస్తున్నారని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు నిరంజన్ అన్నారు. గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రైతు, మహిళా, యువత నామ సంవత్సరంగా జరుపుకుంటామని ముఖ్యమంత్రి ప్రకటించారన్నారు. గ్రామపంచాయతీలో స్కూల్ ఉండాలని సిఎం తెలిపారు. స్కూళ్లు మూసి ఉంచితే తెరవాలని చెప్పారన్నారు. డిఎస్సీ వేయడానికి ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నెల రోజులు కూడా కాలేదన్నారు. ముఖ్యమంత్రి నుంచి మంత్రుల వరకు అందరూ కలిసి పనిచేస్తున్నారన్నారు. ఆరు గ్యారెంటీ స్కీంలు అమలు చేయడానికి మెరుపు తీగల్లా పనిచేస్తున్నారన్నారు.

మాజీ మంత్రులు కెటిఆర్, హరీష్‌రావులు గ్యారెంటీలు త్వరగా అమలు చేయాలని ఎన్నికల కోడ్ రాకముందే స్కీమ్స్ అమలు చేయాలని అంటున్నారన్నారు. మేము 100 రోజుల్లో గ్యారంటీలను అమలు చేస్తామన్నారు. మీరు చెప్పాల్సిన అవసరం లేదన్నారు. ప్రజల్లో అభద్రత కల్పించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ప్రజలు మీ మాట నమ్మం న్నారు. కాంగ్రెస్‌పై ఉన్న నమ్మకాన్ని దెబ్బ తీయలేరు అన్నారు. ప్రజలకి మీపై విశ్వసనీయత లేదన్నారు. అర్జీల దగ్గర దరఖాస్తులు తీసుకుం టున్నామన్నారు. కెటిఆర్ 32 మెడికల్ కాలేజీలు కుండా 32 ఫేక్ యూట్యూబ్ ఛానెల్స్ పెట్టుకుంటే గెలిచేవాళ్లమంటూ ట్వీట్ చేయడం ఆయన అహంకారానికి నిదర్శనం అన్నారు. ప్రజలకు ఆ మాత్రం అవగాహన లేదా? ప్రజలకు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేయాలన్నారు. కాంగ్రెస్ కొంచెం జాగ్రత్త వహించి ఉంటే మీకు 15 స్థానాలు కూడా రాకపోయేవన్నారు. దిగజారుడు రాజకీయాలకు స్వస్తి పలకాలని, లేకపోతే వచ్చేలోకసభ ఎన్నికల్లో ఒక్కసీటు కూడా రాకుండా పోతుందన్నారు. 22 లాండ్ క్రూజర్ వాహనాలనపై ముఖ్యమంత్రి మాట్లాడారని, కవిత, కడియం శ్రీహరిలు ఒకే రోజు భిన్నంగా మాట్లాడారన్నారు. కడియం శ్రీహరి కేబినెట్‌లోనే వాహనాల నిర్ణయాలు తీసుకున్నారన్నారు. కెసిఆర్‌లాగా ఫాంహౌజ్‌లో ముఖ్య మంత్రులు, మంత్రులు ఒక్క రోజుకూడా విశ్రాంతి తీసుకోవడం లేదన్నారు.

# పౌర సరఫరాల అధికారి ఆరోపణల్లో వాస్తవం లేదు

## పౌర సంబంధాల శాఖ ప్రకటన

**హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త:** తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎల్ఎల్ఆర్ కిశోర్‌బాబు సమాచార పౌర సంబంధాల శాఖ అధికారుల ఉద్యోగులపై చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని రాష్ట్ర సమాచార, పౌరసరఫరాల శాఖ అధికారుల ఉద్యోగుల సంఘం ఓ ప్రకటనలో ఖండించింది. కిశోర్‌బాబు ఆరు సూత్రాల పథకానికి వ్యతిరేకంగా 1994లో వరంగల్ డిప్యూటీ ఇన్‌ఫర్‌మేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరింగ్ ఎంపికై రెండేళ్లు వరంగల్‌లో ఉద్యోగం చేశారు. తర్వాత పైరవితో హైదరాబాద్‌లోని సమాచారం, పౌరసంబంధాల శాఖ, కమిషనర్ కార్యాలయంలో, తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పోరేసన్‌లోని ఉన్నతాధికారుల సహకారంతో 27 యేళ్లుగా తిష్టవేశాడన్నారు. 2014 రాష్ట్ర పునిర్వభజన చట్టానికి వ్యతిరేకంగా కమలనాథన్ కమిటీని మిస్‌గైడ్‌చేసి ఎపికి బదలీకాకుండా ఇక్కడే కొనసాగుతున్నాడన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు ఇంజనీరింగ్ విద్యార్థుల మృతి

## నూతన సంవత్సరం వేడుకల్లో తీవ్రవిషాదం



భరత్‌చంద్ర (ఫైల్) ,



నితిన్ (ఫైల్)

**హైదరాబాద్ (పటాన్‌చెరు), జనవరి 1, ప్రభాత వార్త:** నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా పటాన్‌చెరు పట్టణంలో తీవ్ర రొడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. పటాన్‌చెరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... ఆందోల్ నియోజక వర్గంలోని సుల్తాన్‌పూర్ జెఎన్‌టీయూ కాలేజిలో ఇంజనీరింగ్ విద్యను అభ్యసిస్తున్న భరత్‌చంద్ర, నితిన్,వర్షిత్‌లు నూతన సంవత్సర వేడుకలను జరుపుకోవడానికి సంగారెడ్డికి వచ్చారు. సంగారెడ్డి నుంచి అర్ధరాత్రి మరికొంత మంది మిత్రులతో కలిసి ద్విచక్ర వాహానాలపై రాయదుర్గంలోని దుర్గం చెరువును చూసేందుకు వెళ్లారు. దుర్గం చెరువును చూసేందుకు అనుమతి లేకపోవడంతో విద్యార్థులు తిరుగు ప్రయాణమయ్యారు. దుర్గం చెరువు నుంచి తిరిగి వెళుతూ పటాన్‌చెరు సాకి చెరువు వద్ద స్నేహితులతో కాసేపు కాలక్షేపం చేసి సంగారెడ్డికి వెళ్తున్న క్రమంలో పటాన్‌చెరు నోవాపాన్ వద్ద డివైడర్‌ను ఢీ కొట్టారు. ఈ ప్రమాదంలో బైక్ నడుపుతున్న వరంగల్ జిల్లా పాలకుర్తికి చెందిన భరత్ చంద్ర(19), జనగామకు చెందిన నితిన్(18)లు అక్కడికక్కడే మృతి చెందగ ఖమ్మంకు చెందిన మరో విద్యార్థి వర్షిత్‌కు తీవ్ర గాయాలయ్యాయి.

స్థానికుల ఫిర్యాదు మేరకు ఘటన స్థలానికి చెరుకున్న పోలీసులు తీవ్ర గాయాలపాలైన విద్యార్థి వర్షిత్‌ను ఆసుపత్రికి తరలించడంతో పాటు మరో ఇద్దరు మతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం పటాన్‌చెరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ రీజినల్ ఇడిగా ప్రకాష్

**హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త :** నేషనల్ థర్మల్ పవర్ ప్రాజెక్టు (ఎన్టీపీసీ) రీజినల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా (దక్షిణ) ప్రేమ్ ప్రకాష్‌ను నియమించింది. ఈ మేరకు సోమవారం ప్రకాష్ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం సంస్థ ఉద్యోగులతో వర్చువల్‌గా సమావేశాన్ని నిర్వహించారు. సంస్థ పనితీరు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్‌లో చేపట్టబోయే కార్యకలాపాలపై చర్చించారు. కాగా ప్రస్తుతం ప్రకాష్ రీజినల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (పశ్చిమ ప్రాంతం) ముంబై కేంద్రంగా గత ఏడాది జూలై 21 నుండి పని చేస్తున్నారు. ఇప్పుడు ఆయనకు దక్షిణ రీజియన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించబడ్డాయి. కాగా ప్రకాష్ 1985లో నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్‌లో ఎగ్జిక్యూటివ్ ట్రైనీగా చేరారు. ప్రాజెక్టు మేనేజ్‌మెంట్, కార్పొరేట్ మానిటరింగ్, ప్రాజెక్ట్ కన్‌స్ట్రక్షన్‌లలో అపార అనుభాన్ని సంపాదించారు. వింధ్యాచల్, ఢిల్లీ, బార్హ్, రామగుండం తదితర ప్రాంతాల్లో పనిచేశారు.

# రెవెన్యూ శాఖను బలోపేతం చేయండి

## ● ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ట్రెసా వినతి

**హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త :** ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రజలకు సకాలంలో అందాలంటే భూ సమస్యలు పరిష్కరించి గ్రామ రెవెన్యూ పరిపాలనను పునర్నిర్మించాలని తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ట్రెసా) సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేసింది. వీఆర్ఏలు క్రమబద్ధీకరణ తరువాత ఐదు నెలలుగా వేతనాలు అందక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారికి ఎంప్లాయి ఐడీలు కేటాయించి వేతనాలు చెల్లించాలని కోరారు. సోమవారం తెలంగాణ సచివాలయంలో ట్రెసా అధ్యక్షుడు వంగ రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కె.గౌతమ్ కుమార్ నేతృత్వంలో సీఎం రేవంత్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖలో పలు సమస్యలను ట్రెసా ప్రతినిధులు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి రెవెన్యూ శాఖను పటిష్టం చేయడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారనీ, అలాగే, వీఆర్ఏలకు వేతనాల జారీ అంశం ప్రాసెస్‌లో ఉందనీ, వీరికి త్వరలోనే వేతనాలు చెల్లించడం జరుగుతుందని హామీ ఇచ్చారని తెలిపారు. అనంతరం ట్రెసా ప్రతినిధులు సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రి, రెవెన్యూ ముఖ్య కార్యదర్శి నవీన్ మిత్తల్‌ని కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

**విఆర్ఎల సమస్యలు పరిష్కరించాలి : డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్**

వీఆర్ఏల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిప్యూటీ కలెక్టర్స్ అసోసి యేషన్ సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వి.లచ్చిరెడ్డి నేతృత్వంలో పలు రెవెన్యూ సంఘాల నాయకులు తెలంగాణ సచివాలయంలో సీఎం రేవంత్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారు వీఆర్ఏలు ఎదుర్కొంటున్న సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లారు. దీనికి స్పందించిన సీఎం తగు చర్యలు చేపట్టాల్సిందిగా ఉన్నతాధికారులను ఆదేశించడం జరిగింది. సీఎంను కలిసిన వారిలో అసోసియేషన్ నేతలు కె.రామకృష్ణ, తెలంగాణ తహసీల్దార్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.రాములు, ప్రధాన కార్యదర్శి రమేశ్, సెక్రటరీ జనరల్ పూల్‌సింగ్ ఉన్నారు.

# ప్రజాభీష్టం మేరకు పాలన సాగిస్తా

## రాజకీయ ఒత్తిడులకు గురికావద్దు

## మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**ప్రభాతవార్త ఖమ్మం, జనవరి 1:** స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రతిఒక్కరు జీవించాలని సుఖసంతోషాలతో ముందుకు సాగాలని రాష్ట్ర వ్యవసాయ, సహకారశాఖ మార్కెటింగ్ చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హితవు పలికారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సోమవారం నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ పెద్ద ఎత్తున తరలివచ్చిన వారితో మమేకమై ఆనందోత్సవాల్లో పాల్గొన్నారు. తొలుత తన స్వగృహంతో ఏర్పాటు చేసిన కేక్‌ను కట్‌చేసి ప్రతిఒక్కరిని ఆప్యాయంగా పలుకరించి ఆలింగనం చేసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఖమ్మం నగరంలో ప్రజలంతా గతపీడన నుండి బయటపడి విముక్తి పొందారని వివరించారు. ఎటువంటి రాజకీయ వత్తిడులకు గురికావద్దని హితవు పలికారు పౌరులంతా సుఖసంతోషాలతో జీవించాలని సుదీర్ఘకాలం పాటు వీరు చేసిన సేవలు అభివృద్ధి



చెందాలని భగవంతుని ప్రార్థిస్తు అన్ని మతాలను, జాతులను ఏకతాటిపై నిలిపే ప్రయత్నమే తన ముందున్న కర్తవ్యం అన్నారు. ప్రజాభీష్టం మేరకే పాలన సాగిస్తామని ఎవరిని కూడా ఇబ్బందులు పెట్టడం తన ఉద్దేశ్యం కాదని పేర్కొన్నారు. తన గెలుపు కోసం కృషి చేసిన అన్ని వర్గాల ప్రజల రుణం తీర్చుకుంటానని స్పష్టం చేశారు. గతంలో మాదిరి ఎవరూ కూడా భయాందోళన చెందవద్దని ప్రశాంతంగా వారి వారి జీవనాలను సాగిస్తు ఎన్ని ఒడిదోడుకులు ఎదురైనా ఎదురొడ్డి నిలబడి అండగా ఉంటానని తెలిపారు. ఈ సందర్భంగా వివిధ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నూతన డైరీలు, క్యాలెండర్లు ఆవిష్కరించారు. జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఏర్పాటు చేసిన కేక్‌ను మంత్రి తుమ్మల కోసి ఆనందోత్సవాల్లో పాలుపంచుకున్నారు. నగరంలో తెదేపా కార్యాలయానికి స్వయంగా వెళ్లి అక్కడ కూడా కేక్ కట్ చేసి ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నగరంలోని రైల్వేస్టేషన్ వద్ద హాలీంభాయ్ టీ స్టాల్ లో ప్రజలతో కలిసి మంత్రి టీ ని సేవించారు. నగర పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పావురాన్ని వదిలి నాయకులు కార్యకర్తల సమక్షంలో ఒకరినొకరు కరచాలనం చేసుకొని గత ఎన్నికల్లో జ్ఞాపకాలను పని చేసిన తీరుతెన్నులను అనుభవాలను గుర్తు చేసుకున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా లో వివిధ శాఖల్లో అధికారులు ,ఉద్యోగులు సిబ్బంది ,యూనియన్ నాయకులు, కాంగ్రెస్‌శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి బొకేలతో శుభాకాంక్షలు తెలిపారు.

# గనులలో ఉత్పత్తి పెంపునకు ప్రణాళికలు

## వచ్చే ఆర్థిక సంవత్సరంలో మెరుగైన ఉత్పత్తి

## నష్టాల అధిగమించడానికి చర్యలు

## సింగరేణి జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు



మాట్లాడుతున్న జిఎం శ్రీనివాసరావు

**భూపాలపల్లి, జనవరి 1, ప్రభాతవార్త:** భూపాలపల్లి ఏరియా గనులలో ఉత్పత్తి సామార్థ్యంను పెంచుటకు ప్రణాళికలను రూపొందించటం జరిగిందని సింగరేణి జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు అన్నారు. నూతన సంవత్సరంను పురస్కరించుకొని కార్మికులు, వారి కుటుంబ సభ్యులు, కార్మిక సంఘాల నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జీఎం కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు 9 మాసాల్లో 3536000 టన్నులు ఉత్పత్తి చేయాల్సి ఉండగా 2274008 టన్నులు ఉత్పత్తి చేసి 64 శాతం నమోదు చేశామన్నారు.

కాగా గత నెలలో 486000 టన్నులకు గాను 334613 టన్నులు చేసి 69 శాతం నమోదు చేయటం జరిగిందన్నారు. గడచిన 9 మాసాల్లో కేటికే 1లో 242000 టన్నులకు గాను 175975, కేటికే 5లో 301000కు 158632, కేటికే 6లో 181000కు 92855, కేటికే 8లో 362000కు 127186, కేటికే ఓసీపీ 02లో 1040000కు 943009, కేటికే ఓసీపీ 03లో 1410000కు 776351 టన్నుల ఉత్పత్తి చేశారన్నారు.

రానున్న మూడు మాసాల్లో ఉత్పత్తి పెంచటం కోసం చర్యలు చేపట్టడం జరిగిందని, అండర్ గ్రౌండ్ గనులలో బాటం యాష్‌ను నింపటం కోసం కార్పోరేట్ నుండి టెండర్‌లను పిలిచామని, ఓసీపీలలో మరింత ఉత్పత్తిని పెంచటం కోసం ప్రణాళికలు సిద్ధం చేశామ న్నారు. ప్రతి ఏటా 35 లక్షల టన్నుల ఉత్పత్తి చేయటం వలన భూపాలపల్లి ఏరియాలో నష్టాలను తగ్గించుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. విధులకు హాజరయ్యే కార్మికుల తమ పని సమయంలో పూర్తిగా విధులు నిర్వహించాలని కోరారు. రక్షణ విషయంలో జాగ్రత్తలు పాటిస్తూ ఉత్పత్తి చేయాలన్నారు.

భూపాలపల్లి ఏరియాలో ఇప్పటికే 47 మంది కార్మికులు డిస్మిస్ కాగా మరో 55 మంది విధులకు రెగ్యూలర్‌గా హాజరు కానందున డిస్మిస్‌కు సిద్దంగా ఉన్నారన్నారు. పలుమార్లు వారి కుటుంబాలను పిలిచి కౌన్సిలింగ్ నిర్వహించినా వారి ప్రవర్తనలో మార్పు రాలేదని, యధావిధిగా గైర్హాజర్ అవుతున్నారని అన్నారు. సింగరేణిలో ఉద్యోగంను కాపాడు కోవటంతోపాటు కుటుంబ సభ్యుల కోసమైన విధులకు హాజరు కావాలని సూచించారు. కారుణ్య నియామకాల విషయంలో వెంటవెంటనే ఇచ్చే విధంగా, పదవి విరమణ చేసిన ఉద్యోగులు టర్మినల్ బెనిఫిట్స్‌ను సత్వరమే అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ సమావేశంలో ఏజీఎం జోతి, డీజీఎం పర్సనల్ అజ్మీర తుకారాం, డివైపీఎం బోడ శ్యాంప్రసాద్, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తాం

## కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు

**హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రజలకు తాము ఇచ్చిన హామిలన్నింటిని నెరవేరుస్తామని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు అన్నారు. సోమవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీ స్కీంలతో ప్రజలకు కాంగ్రెస్‌కి పట్టం కట్టారన్నారు. రాజీవ్‌గాంధీ ఇంటర్‌నేషన్ 20-20 టోర్నమెంట్ ఫైనల్‌కి రావాలని ముఖ్యమంత్రిని ఆహ్వానించినట్లు తెలిపారు. రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయాన్ని జిల్లాలో మీటింగ్‌లు పెట్టి వారి వ్యతిరేకతని రేవంత్‌రెడ్డి బయటకు తీసుకుని వచ్చారన్నారు. ప్రజలకు మా నమ్మకం ఉందన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో మెజారిటీ సీట్లు సోనియా గాంధీ అప్పగించాలన్నారు. గెలవడానికి అందరం కష్టపడ్డామని అన్నారు. ముఖ్యమంత్రి గా రేవంత్‌రెడ్డి అందరికి న్యాయం చేస్తారన్నారు. ఆంధ్రలో శుభవార్త, కాంగ్రెస్‌లోకి షర్మిల ఎంట్రీ అయ్యారన్నారు. నేను గతంలోనే చెప్పా, ఎక్కడ పోగొట్టుకున్నారో అక్కడే ఫైట్ చేయాలన్నారు. షర్మిల అక్కడ బాగా పనిచేస్తుందన్న నమ్మకం ఉందన్నారు. మహిళా మీద జరిగిన దాడి వద్దకి షర్మిల వెళ్లాలన్నారు. అప్పుడే ప్రజల్లో ఆలోచన విధానం మారుతుందన్నారు. ఆంధ్రాలో కూడా పార్టీ బలపడాలన్నారు. అన్నదమ్ముల్లా కలిసి



ఉందామన్నారు. వాళ్లు అన్నట్లు, అక్కడ పార్టీ బలపడాలన్నారు. షర్మిలని అక్కడి నేతలు ఆహ్వానిస్తున్నారన్నారు. మాజీ మంత్రి హరీశ్‌రావు తొందరపడుతున్నారన్నారు. మూడు ఎకరాలు, ఇంటికో ఉద్యోగం అన్నారు. ఏ ఒక్కటైనా నెవ రేర్చారా అంటూ ప్రశ్నించారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని, ధరణి పేరుతో పేద ప్రజల భూములను లాక్కున్నారన్నారు. తాము ఇచ్చిన హామీలను నెరవేరుస్తామన్నారు.

## తెలంగాణభవన్‌లో పారిశుద్ధ్య కార్మికులతో కలిసి

# భోజనం చేసిన మాజీ మంత్రి కెటిఆర్

### ఆయనను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నేతలు, కార్యకర్తలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 1:** నూతన సంవత్సర వేడుకలను బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారాక రామారావు పారిశుద్ధ్య కార్మికులతో కలిసి జరుపుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ భవన్‌లో కెటిఆర్ పారిశుద్ధ్య కార్మికులతో సమావేశం నిర్వహించారు. వారితో కాసేపు ముచ్చటించిన కెటిఆర్... అనంతరం కలిసి భోజనం చేశారు. వారి యోగ క్షేమాలు తెలుసుకున్నారు. కెటిఆర్‌తో పారిశుద్ధ్య కార్మికులు సెల్ఫీలు దిగారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం మూడుసార్లు శానిటరీ కార్మికులకు వేతనాలు పెంచిందన్నారు. పట్టణాలకు, పల్లెలకు అత్యంత కీలకమైన పారిశుద్ధ్య కార్మికులకు తాము ప్రాధాన్యత ఇచ్చామని, వారికి గౌరవం పెంచేలా జీతాలు పెంచామన్నారు.

భవిష్యత్తులోనూ వారికి అండగా ఉంటామని, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. జిహెచ్ఎంసీ పరిధిలో సమస్యలను చెబితే ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి ప్రయత్నం చేస్తామన్నారు. ఈ విషయంలో తమ పార్టీ మేయర్ విజయలక్ష్మీతో సమన్వయం చేసుకోవాలన్నారు. పలువురు కార్మికులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను మాజీ మంత్రి కెటిఆర్ దృష్టికి తీసుకొచ్చారు. జీతాల పెంపుతో పాటు ఆరోగ్య భద్రత, ఉద్యోగ భద్రత కావాలన్నారు. ఇతర అవుట్ సోర్సింగ్ కార్మికుల మాదిరే తమకు కూడా ఇతర సదుపాయాలు కల్పించేలా ప్రభుత్వంపైన ఒత్తిడి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ పాల్గొన్నారు.

ఇక కెటిఆర్‌ను పలువురు బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నేతలు, కార్యకర్తలు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మాజీ మంత్రులు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, చామకూర మల్లారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేషన్ మాజీ చైర్మన్లు రాజీవ్ సాగర్, బాలరాజు యాదవ్, నగేష్, పలువురు విద్యార్థి నాయకులు, పార్టీ శ్రేణులు ఉన్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వేలాది మంది కార్యకర్తలను కెటిఆర్ కలిశారు.

# పలు పెట్రోల్ బంక్‌ల్లో నో స్టాక్

## హైవేల్లో ఖాళీతో వాహనదారుల హైరానా

### ధరలు తగ్గుతాయనే ప్రచారంతో తెప్పించని యజమానులు

**హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లోని పెట్రోల్ బంకులు ఖాళీ అయ్యాయి. బంకుల్లో నో స్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రధానంగా హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై వాహనదారులకు చుక్కలు కనిపిస్తున్నాయి. ఈ జాతీయ రహదారిపై గల అత్యధిక శాతం పెట్రోల్ బంకులు ఖాళీ అయ్యాయి. 70 శాతం పెట్రోల్ బంకుల్లో నో స్టాక్ బోర్డులు కనిపిస్తున్నాయి. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ జాతీయ రహదారిపై ప్రతీ 8 నుండి 10 కిలోమీటర్ల పరిధిలో ఒక పెట్రోల్ బంకు ఉంది. ఏ బంకులోనూ పెట్రోల్, డీజిల్ నిల్వలకు సంబంధించి నో స్టాక్ అనే బోర్డులు ఉండటంతో వాహనదారులు హైరానా పడ్డారు. సాధారణంగా జాతీయ రహదారిపై వెళుతున్నప్పుడు ఎక్కడ పడితే అక్కడ, చాలా ఎక్కువ స్థాయిలో పెట్రోల్ బంకులు ఉండటంతో ఇప్పటి వరకూ వాహనదారులు టెన్షన్ పడలేదు. అయిపోయినప్పుడు పెట్రోల్, డీజిల్ కొట్టించుకుందా మనే ఉద్దేశ్యంలో తక్కువగా పోయించుకుంటున్నారు. అయితే డిసెంబరు 31, జనవరి 1వ తేదీన మాత్రం హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారితో పాటు, తెలంగాణలోని పలు ప్రాంతాల్లో ప్రయాణించే వాహనదారులకు పెట్రోల్ బంకులు చెమటలు పట్టించాయి. కొత్త సంవత్సరం ఒకటి, రెండు తేదీల నుండి పెట్రోల్ ధరలు తగ్గుతున్నాయి. లీటర్ పెట్రోలుపై 10 రూపాయల వరకూ తగ్గింపు ఉంటుందనే ప్రచారంతో పెట్రోల్ బంక్‌ల యజమానులు స్టాక్‌ను ఆర్డర్ ఇవ్వ లేదు.

పెట్రోలు, డీజిల్ రేట్లు తగ్గుతాయనే వార్తపై కేంద్ర పెట్రోలియం శాఖ ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు. అయినప్పటికీ పెట్రోల్, డీజిల్ స్టాక్‌లు తెప్పించుకునేందుకు బంకుల యజమానులు భయపడ్డారు. ఈ నేపథ్యంలో రెండు మూడు రోజుల ముందు నుండే పెట్రోల్, డీజిల్‌ను కొనుగోలు చేయడానిన బంక్‌ల యజమానులు నిలిపివేశారు. ఎక్కువ ధరల్లో పెట్రోల్ కొనుగోలు చేస్తే, దాని ధర తగ్గితే నష్టం వస్తుందనే ఉద్దేశ్యంలో రాష్ట్రంలోని అత్యధిక పెట్రోల్ బంక్‌ల్లో ఉన్న స్టాక్ మొత్తాన్ని ఖాళీ చేశారు. దీంతో 70 శాతం మేర బంకుల్లో పెట్రోల్ నిల్వలు ఖాళీ అయ్యాయి. ఈ బంకు కాకపోతే ముందున్న బంకులో పెట్రోల్ ఉంటుందనే ఆశతో వాహనదారులు వెళ్లినా నో స్టాక్ బోర్డులు కనిపించడంతో తీవ్ర ఆందోళనలకు గురయ్యారు.

## గవర్నర్ తమిళిసైకు అయోధ్య అక్షింతలు అందజేత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 1:** గవర్నర్ తమిళిసై సౌందర రాజన్‌కు అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ సభ్యులు అందజేశారు. రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను సోమవారం కలిసి వారు అక్షింతలు అందజేశారు. జన సంపర్క అభియాన్ కార్యక్రమంలో భాగంగా అక్షింతలు పంపిణీ చేసే కార్యక్రమాన్ని గవర్నర్ చేతుల మీదుగా ప్రారంభించారు. అయోధ్యలో భవ్యమైన రామమందిర నిర్మాణంతో వందల ఏళ్ల నాటి హిందువుల కల సాకారమవుతోందని ట్రస్ట్ సభ్యులు వెల్లడించారు. గవర్నర్‌ను సైతం రామమందిర దర్శనానికి ఆహ్వానం పలికినట్లు తెలిపారు.

## సిఎం రేవంత్‌కు కొత్త సంవత్సర శుభాకాంక్షల వెల్లువ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 1:** కొత్త సంవత్సరం రోజున సెక్రటేరియట్ లో సందడి కనిపించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ పార్టీ నేతలు, ప్రముఖులు, అధికారులు కలిసి కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి సీతక్క రేవంత్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రేవంత్‌కు ఇందిరాగాంధీ ఫోటోను గిఫ్ట్‌గా ఇచ్చారు. మాజీమంత్రి షబ్బీర్ అలీ రేవంత్‌రెడ్డిని కలిసి న్యూ ఇయర్ విషెస్ చెప్పారు. రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సిఎంకు విషెస్ చెప్పి మొక్కను బహుకరించారు. స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే యశస్విని, మాజీ మంత్రి షబ్బీర్ అలీ తదితరులు రేవంత్‌కు పూల బొకే ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అంతకు ముందు ఆయన నివాసంలోని సిబ్బంది నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా సచివాలయం వద్ద రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీలను భారీగా ఏర్పాటు చేశారు.

# 30 రోజుల్లో కాంగ్రెస్ సర్కారు సాధించింది శూన్యం

### ● మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్

**హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త:** తెలంగాణాలో 30 రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం సాధించింది గుండుసున్నా అని మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్ అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా బూర నర్సయ్యగౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన గ్యారెంటీలపై వారికే స్పష్టత లేదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చెమటోడ్చి చేసింది 6.32లక్షల కోట్లు అప్పులు చేసిందన్నారు. బిజెపి చేసింది కొండంత, కానీ చెప్పేది గోరంతా అంటూ పేర్కొన్నారు. తెలంగాణాకి కేంద్ర ప్రభుత్వం 9.36లక్షల కోట్లు వెచ్చించిందన్నారు. మేము సంపద పత్రం విడుదల చేస్తున్నామన్నారు. మౌలిక వసతులపై కేంద్రం ఖర్చు చేసిందన్నారు. ఆస్తులు పెరిగాయని, ఆస్తుల విలువ పెరగడానికి కారణం కేంద్ర ప్రభుత్వం అన్నారు. గెలిచిన ఆనంతరం కాంగ్రెస్ నేతలత్లో కనిపించడ లేదని, వాళ్లది అప్పుల చిప్ప, మాది అక్షయ పాత్రం అంటూ బూరనర్సయ్యగౌడ్ అన్నారు. ప్రధానిమోడి వేసిన రోడ్ల వల్లే రాష్ట్రంలో భూములకు రేట్లు పెరిగాయన్నారు. రాష్ట్రంలో ఒక్క రోడ్డు కూడా కెసిఆర్ సర్కార్ నిర్మించడం లేదన్నారు. మోడి జెన్ కో టాన్స్ ట్రాన్స్‌కోకి 80వేల కోట్ల రూపాయలు అప్పు ఇస్తే కెసిఆర్ 24గంటల కరెంటు ఇచ్చారాన్నరు. ఖజానా లేకపోవడంతో సిఎం రేవంత్ కళ్లలో ఆనందం కూడా లేదన్నారు. కెసిఆర్ మొత్తం ఊడ్చిపోయాడని సిఎం రేవంత్‌రెడ్డి చెప్పారన్నారు. తెలంగాణ అభివృద్ధి చెందాలంటే రాష్ట్రంలో ఉన్న 12 ఎంపి సీట్లలో బిజెపిని గెలిపించాలని మాజీ ఎంపి బూరనర్సయ్యగౌడ్ ప్రజలను కోరారు.



సోమవారం బిజెపి రాష్ట్రష కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్

# సంక్రాంతి తరువాత ఇంటర్ జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీల ఏర్పాటు

### ఫిబ్రవరి 1 నుంచి ప్రారంభం కానున్న ప్రాక్టికల్ పరీక్షలు

### వార్షిక పరీక్షలకు కూడా ఇవే కమిటీలు కొనసాగింపు

**హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఫిబ్రవరి 28 నుంచి ఇంటర్మీడియట్ నుంచి వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్న విషయం తెలిసిందే. అయితే అంతకంటే ముందే ఫిబ్రవరి 1 నుంచి 15 వరకు ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం సైన్స్ విద్యార్థులతోపాటు.. మొదటి, ద్వితీయ సంవత్సరం ఒకేషనల్ విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు జరగనున్నాయి. అయితే రాష్ట్రంలోని ఇంటర్మీ డియట్ విద్యార్థులకు పరీక్షలను నిర్వహించడానికి జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీల (డీఈసీ)ను ఏర్పాటు చేస్తారు. ఈ డెక్‌లు సాధారణంగా ప్రాక్టికల్ పరీక్షల కంటే 15 రోజుల ముందుగా ఏర్పాటు చేస్తారు. డెక్ కమిటీల్లో జిల్లాలో సీనియర్ ప్రిన్సిపాల్, సీనియర్ లెక్చరర్స్‌తో కలిపి డెక్‌లను ఏర్పాటు చేస్తారు. ఈ డెక్ కమిటీలే జిల్లాలో జరిగే ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలతోపాటు.. వార్షిక థియరీ పరీక్షలను పర్యవేక్షిస్తాయి. డెక్ కమిటీల్లో జిల్లాకు ఒక సీనియర్ ప్రిన్సిపల్.. అలాగే ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లోని సీనియర్ లెక్చరర్, ఎయిడెడ్ కాలేజీల్లోని సీనియర్ లెక్చరర్‌తోపాటు కలిపి డెక్‌ను ఏర్పాటు చేస్తారు. అయితే హైదరాబాద్‌తోపాటు రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల్లో ఎక్కువ పరీక్షా కేంద్రాలు ఉన్న జిల్లాలకు 5 మందితో కమిటీలను ఏర్పాటు చేస్తారు.

# పోలీస్ అధికారులకు సేవాపతకాలు ప్రకటించిన ప్రభుత్వం

### ఏడుగురికి శౌర్యపతకాలు, 9 మందికి మహోన్నత సేవాపతకాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 1:** విధి నిర్వహణలో ప్రతిభ కనబర్చిన అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం పతకాలు ప్రకటించింది. 7 శౌర్య పతకాలు, 9 మందికి మహోన్నత సేవ పతకాలు, 89 మందికి ఉత్తమ సేవ, 42 మందికి కఠిన సేవ, 435 మందికి సేవ పతకాలు ప్రకటించింది. ఏసీబీలో ఐదుగురు ఉత్తమ సేవ, ముగ్గురు సేవ పతకాలు అందుకోనున్నారు. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖలో ముగ్గురికి ఉత్తమ సేవ, ఏడుగురికి సేవ పతకాలను ప్రభుత్వం ఇవ్వనుంది. శౌర్య పతకాలు పొందిన వారిలో కె.ఉపెందర్(గ్రేహౌండ్స్),. ఫైర్ సర్వీసులో సుధాకర్‌రావు, పండ్ల రమేశ్, సి.నవీన్‌కుమార్, పి.నాగయ్య, ఆర్.ఆదర్శ్, మహమ్మద్ ఐజాజ్ ఉన్నారు. మహోన్నత సేవా పథకాలు పొందిన వారిలో ప్రేమ్‌సింగ్(ఆదిలాబాద్), బి.ప్రభాకర్‌రెడ్డి(నిర్మల్), మంద నవీన్(రాచకొండ కమిషనరేట్), వేలేటి మనోహర్‌రావు(రాచకొండ కమిషనరేట్), ఎం.ఎస్.నాగరాజు(హైదరాబాద్ కమిషనరేట్) జి.మల్లేషం(సైబరాబాద్ కమిషనరేట్), సుధాకర్‌రాజు(నారాయణపేట్), అంజద్ అలీ(పీటీసీ కరీంనగర్), పి.సత్యనారాయణ(డిచ్‌పల్లి) ఉన్నారు. అగ్నిమాపక శాఖలో ఉత్తమ సేవా పథకం అందుకోనున్నవారిలో ముగ్గురు, సేవా పథకం అందుకోనున్న వారిలో 13 మంది ఉన్నారు. స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్‌లో ఒకరు మహోన్నత సేవా పథకం, నలుగురు ఉత్తమ సేవ పతకాలు, 15 మంది సేవా పతకాలు పొందనున్నారు.

# ఇస్రో శాస్త్రవేత్తలకు సిఎం అభినందనలు

### కృష్ణబిలాల అధ్యయనంలో మైలురాయి

### అమెరికా తర్వాత ఈ ఘనత భారత్‌దే


**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 1:** భారత అంతరిక్ష సంస్థ(ఇస్రో) చేపట్టిన పిఎస్ఎల్‌వి-సీ58 రాకెట్ ప్రయోగం విజయవంతం కావడంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. రాకెట్ విజయవంతంగా ప్రయోగించిన ఇస్రో శాస్త్రవేత్తలకు ఆయన అభినందనలు తెలిపారు. ఈ ప్రయోగంలో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికీ సిఎం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అమెరికా తర్వాత బ్లాక్ హోల్స్‌ను ఆధ్యయనం చేయడానికి అబ్జర్వేటరీ ఉపగ్రహం ఉన్న రెండో దేశంగా భాతర దేశం అవితరించిందన్నారు. కొత్త సంవత్సరం రోజున మిషన్‌ను విజయవతంగా ప్రయోగించడంతో ఇస్రో రోదసిలో భారతదేశ పతాకాన్ని ఎగురవేసిందన్నారు. పిఎస్ఎల్‌వీ-సీ58 విజయవంతంగా ప్రయోగించడంతో ఇస్రో మరో శిఖరం చేరిందని, భవిష్యత్తులో ఇస్రో మరిన్ని విజయాలు సాధించారని ఆకాంక్షించారు.

# భారీగా గంజాయి స్వాధీనం

### 120 కిలోల గంజాయి పట్టివేత

### వివరాలు వెల్లడించిన ఎస్పీ వినీత్

**కొత్తగూడెం క్రైం, జనవరి 1, ప్రభాతవార్త:** గత నెల 28వ తేదీన ఉదయం పది గంటల సమయంలో కేఏ 38 ఏ 3677 అనే నంబరన గల వాహనంలో నిషేధిత గంజాయిని తరలిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు టేకులపల్లి పోలీస్ స్టేషన్‌లో ఎస్సై రమాణారెడ్డి తన సిబ్బందితో కలిసి వాహన తనిఖీ నిర్వహించడం జరిగింది. పోలీసులు వాహన తనిఖీలు చేసునతన్నట్లు తెలుసుకున్న నింధితుడు నిషేధిత గంజాయిని ఉన్న తన వాహనాన్ని పెట్రోల్ బంక్ వెనుక వైపు వదిలేసి పారిపోయాడు. అప్పటి నుంచి ఆ వాహనం అక్కడ అనుమానాస్పదంగా ఉన్నట్లు స్థానికులు ఇచ్చిన సమాచారంతో ఎస్సై రమాణారెడ్డి ఆ వాహనాన్ని పంచుల సమక్షంలో సోదా చేయగా అందులో ఉన్న 3 ఇనుప బీరువాలను గ్యాస్ కట్టర్ ద్వారా తెరిచి చూడగా ఒక బీరువా భారీగా ఉండి రెండు బీరువాలలో గంజాయి ప్యాకెట్లను గుర్తించడం జరిగింది. ఇందుకు సంబంధించిన వివరాలను జిల్లా ఎస్పీ వినీత్ వెల్లడించారు. బీరువాలో ముందు భాగాన్ని ఖాళీగా ఉంచి బీరువా వెనుక నిషేధిత గంజాయిని అమర్చడానికి వీలుగా తయారు చేశారు. సుమారు 120 కేజీల గంజాయిని స్వాధీనం చరేసుకోవడం జరిగింది. పట్టుబడిన గంజాయి విలువ సుమారుగా రూ.30 లక్షల విలువ ఉంటుంది. వాహనం ఎవరి పేరు మీద ఉన్నదని విచారించగా మహ్మద్ షకీల్‌పాషా బీదర్, కర్ణాటక రాష్ట్రంలో అనే వ్యక్తి పేరు మీద రిజిస్టర్ అయి ఉందని తేలింది. మహ్మద్ షకీల్ పాషాను విచారించగా తాను కొద్ది రోజుల క్రితం తనకు తెలిసినటువంటి డ్రైవర్ అయిన మజార్ అనే వ్యక్తికి తన వాహనాన్ని కిరాయికి ఇచ్చారు. పరారీలో ఉన్న నింధితుడు మజార్ కోసం ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టాం. గంజాయి, డ్రగ్స్ మత్తు పదార్థాల అక్రమ రవాణాను అరికట్టడానికి ప్రత్యేక చర్యలు చేపడుతుందని, నిషేధిత గంజాయిని అక్రమంగా రవాణా చేసే వారిపై ఉక్కుపాదం మోపడం జరుగుతుందన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న కొత్తగూడెం ఎస్పీ వినీత్

## నాణ్యమైన సేవలు, లక్ష్యాల సాధనకు కృషి

### దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ సిఎండి ఫరూఖ్

**హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త:** వినియోగదారులకు నాణ్యమైన సేవలు, సంస్థ నిర్ధేశిత లక్ష్యాలను అధిగమించేందుకు కలసికట్టుగా పనిచేయాలని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (ఎస్పీడీసీఎల్) సిఎండి ముషారఫ్ ఫరూఖీ సూచించారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లో సిఎండిని పలువురు అధికారులు కలసి శుభాకాంక్షలు తెలిపారు.

# 4న ఆటో డ్రైవర్ల మహాధర్నా

### నెలకు రూ.15 వేలు జీవన భృతి కల్పించాలని డిమాండ్

**హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకంలో భాగంగా అమలు చేస్తున్న ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణంతో తాము జీవనోపాధి కోల్పోతున్నామని ఆటో డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఈనెల 3న రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఆర్టీసీ బస్టాండ్లు, డిపోల ఎదుట భిక్షాటన, 4న హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద మహా ధర్నా చేయనున్నట్లు ప్రకటించారు. ఈమేరకు బీఆర్ఎస్ కార్మిక విభాగం నేతలు రూప్‌సింగ్, రాంబాబు యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కొత్తగా అమలులోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకంతో రాష్ట్రంలో సుమారు 8 లక్షల మంది ఆటో, టాటా మ్యాజిక్, ఓలా, ఊబర్, సెవెన్ సీటర్ వాహన డ్రైవర్లు ఉపాధి కోల్పోయారని పేర్కొన్నారు. ఈమేరకు డ్రైవర్ల స్థితిగతులను అధ్యయనం చేసి నివేదిక ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. మహాలక్ష్మి పథకం అమలుతో ఉపాధి దెబ్బతిన్న ఆటో కార్మికులకు ప్రభుత్వం ప్రతీ నెలా రూ.15 వేలు జీవన భృతి ఇవ్వాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.

# రాష్ట్రంలో 8.79 శాతం పెరిగిన భూగర్భ జలాలు

### కేంద్ర జలశక్తి నివేదికలో వెల్లడి

**హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త:** తెలంగాణలో భూగర్భ జలాల్లో పెరుగుదల చోటు చేసుకుంది. రాష్ట్రంలో 8.79 శాతం భూగర్భ జలాలు పెరిగినట్లు కేంద్ర జల్‌శక్తి ఒక ప్రకటనలో తెలిపింది. నేషనల్ కంపైలేషన్ ఆన్ డైనమిక్ గ్రౌండ్ వాటర్ రిసోర్సెస్ ఆఫ్ ఇండియా-2023 నివేదికలో వెల్లడించిన వివరాల ప్రకారం దేశ వ్యాప్తంగా భూగర్భ జలాలు 2.62 శాతం మేర పెరిగాయి. గత ఏడాది 437.6 శతకోటి ఘనపు మీటర్ల (బీసీఎంల) మేర ఉన్న భూగర్భ జలాలు ఈ ఏడాది 449.08 శతకోటి ఘనపు మీటర్లకు చేరాయి. అంటే నికరంగా 11.48 శతకోటి ఘనపు మీటర్ల మేర పెరిగినట్లు నివేదికలో పేర్కొంది. దేశంలో అత్యధికంగా తెలంగాణ, పశ్చిమ బెంగాల్, అస్సాం, ఛత్తీస్‌ఘడ్, కర్నాటక, గుజరాత్, బీహార్‌లలో భూగర్భ జలాలు పెరిగాయని ఈ నివేదికలో తెలిపింది. ఇక వాడుకోదగ్గ జలాలకు సంబంధించి 309.08 శతకోటి ఘనపు మీటర్ల నుండి 407.21 శతకోటి ఘనపు మీటర్లకు భూగర్భ జలాలు పెరిగినట్లు వివరించింది. కాగా దేశ వ్యాప్తంగా భూగర్భ జలాలల వినియోగం 2022-23 మధ్య కాలంలో 239.16 శతకోటి ఘనపు మీటర్ల నుండి 241.34 శతకోటి ఘనపు మీటర్లకు పెరిగింది. అయితే ఈ నీటిని తోడుకొని వాడుకునే నిష్పత్తి మాత్రం 60.08 శాతం నుండి 59.26 శాతానికి తగ్గినట్లు ఈ నివేదికలో వెల్లడించింది.

# 16వ ఆర్థిక సంఘంపై ఆశలు

### కేంద్రంతో స్నేహపూర్వక వైఖరి

### అధిక నిధులు రాబట్టే యోచనలో కాంగ్రెస్ సర్కార్

**హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త:** తెలంగాణలో రేవంతరెడ్డి సర్కార్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారంటీ పథకాల అమలుకు నిధులు పెద్ద ఎత్తున అవసరం కానుంది. ఈ నేపథ్యంలో కేంద్రంతో స్నేహ పూర్వక వైఖరితో వ్యవహరిస్తోంది. ఇదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఏర్పాటునఅయిన కేంద్ర ఆర్థిక సంఘంపై ఆశలు పెట్టుకుంది. తెలంగాణకు నిధుల కేటాయింపునకు సంబంధించి కొత్తగా కేంద్రం ఏర్పాటు చేసిన 16వ ఆర్థిక సంఘం సిఫారసులు తమకు అనుకూలంగా ఉంటాయని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. తద్వారా అధిక నిధులు కేంద్రం నుండి రాబట్టవచ్చని లెక్కలు వేస్తోంది. కాగా గత కేసీఆర్ ప్రభుత్వం కేంద్రంతో వ్యతిరేక ధోరణిని అవలంబించింది.

ధాన్యం కొనుగోళ్ల నుండి ఎపి విద్యుత్ బకాయిలు, నీటి కేటాయింపులు, రాష్ట్ర వాటాగా రావాల్సిన గ్రాంటులు, పన్నుల్లో వాటా తదితర వాటిపై గత ప్రభుత్వం కేంద్రంతో తీవ్రంగా విబేధిస్తూ వచ్చింది.

కింది స్థాయి నుండి మంత్రుల వరకూ కేంద్ర ప్రభుత్వంపై ఆగ్రహాలు, పరుష వ్యాఖ్యలు చేసింది. ఇదే సమయంలో 15వ ఆర్థిక సంఘం సిఫారసుల్లో తెలంగాణకు అన్యాయం జరిగిందని ముఖ్యమంత్రి నుండి మంత్రుల వరకూ పలు సందర్భాల్లో ఆరోపణలు చేశారు. అయితే ఈ విధానానికి స్వస్తి చెప్పి కేంద్రంతో సఖ్యతగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తున్నట్లు సమాచారం.

తద్వారా రాష్ట్రానికి అధికంగా నిధులు రాబట్టుకోవలనే ఉద్దేశ్యంతో ఉన్నట్లు ఆర్థిక శాఖకు చెందిన కార్యదర్శి ఒకరు తెలిపారు. కాగా ఆర్థిక సంఘం ద్వారా తెలంగాణకు వచ్చే నిధుల్లో తగ్గుదల చోటు చేసుకుంది.

కేంద్ర 14వ ఆర్థిక సంఘం సిఫారసుల్లో అన్ని రాష్ట్రాల నుండి వసూలయ్యే పన్నుల్లో తెలంగాణ వాటా 2.893 శాతం ఉంటే, 15వ ఆర్థిక సంఘం సిఫారసుల్లో అది 2.102 శాతానికి తగ్గిపోయింది. అన్ని రాష్ట్రాల నుండి వసూలయి కేంద్రానికి చేరుతున్న పన్నుల్లో 41 శాతం మేర తిరిగి రాష్ట్రాలకు వాటాగా పంపిణీ చేయాలని 15 ఆర్థిక సంఘం తన సిఫారసుల్లో స్పష్టం చేసింది. అయితే అది ఆచరణలో మాత్రం 30 శాతం కూడా దాట లేదనేది గత ప్రభుత్వ వాదన.

15వ ఆర్థిక సంఘం చేసిన సిఫారసుల్లో రాష్ట్రాల వాటాకు కోత పడుతోందని, దీనికి తగినట్లుగా కేంద్రం కూడా నిధుల కేటాయింపుల్లో రాష్ట్రాలకు అన్యాయం చేస్తోందని వాదించింది. ఈ నేపథ్యంలో తాజాగా కేంద్రం ఏర్పాటు చేసిన 16వ ఆర్థిక సంఘం రాష్ట్రాలతో జరిపే చర్చల్లో కాంగ్రెస్ సర్కార్ ఎటువంటి ప్రతిపాదనలు దాని ముందు ఉంచుతుందనేది చర్చనీయాంశంగా తయారైంది.

## శంషాబాద్ విమానాశ్రయంలో బంగారం పట్టివేత

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, హైదారాబాద్, జనవరి 1, ప్రభాతవార్త :** దుభాయ్ నుంచి అక్రమంగా పెద్ద ఎత్తున్న తరలిస్తున్న బంగారాన్ని శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమాశ్రయంలో హైదారాబద్ కస్టమ్స్ అధికారులు సోమవారం పట్టుకున్నారు. రెండు వేర్వేరు సందర్భాల్లో దుభాయ్ నుండి వస్తున్న ఇద్దరు మహిళా ప్రయాణికులను మరో వ్యక్తిని తనిఖీలు చేసి పెద్ద ఎత్తున్న బంగారం స్వాధీనం చేసుకున్నారు. కస్టమ్స్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం దుభాయ్ నుంచి ఎయిర్‌పోర్టుకు వచ్చిన ఒక మహిళ ప్రయాణికురాలు రూ.1.18కోట్ల విలువ చేసే 1865.2గ్రాముల బరువున్న 24 క్యారెట్ల 16 బంగారు కడ్డీలను స్వాధీనం చేసుకున్నారు. దుభాయ్ నుంచి ఎయిర్‌పోర్టుకు వచ్చిన మరో ప్రయాణికుడి నుంచి రూ.69.85 విలువైన 1100 బంగారు గొలుసులను తరలిస్తుండగా అధికారులు పట్టుకుని వారి వద్ద నుంచి స్వాధీనం చేసుకున్నారు. దుభాయ్ నుంచి ఎయిర్‌పోర్ట్‌కు వచ్చిన మరో మహిళా ప్రయాణికురాలిని అనుమానంతో అడ్డుకున్న హైదారాబాద్ కస్టమ్స్ అధికారులు ఆమె వద్ద నుంచి రూ.1.03ఒట్ల విలువచేసే 1632 గ్రాములు 14 బంగారు కడ్డీలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. నిందితుల నుంచి బంగారాన్ని స్వాధీనం చేసుకోవడంతో పాటు వారిని అదుపులోకి తీసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.




స్వాధీనం చేసుకున్న బంగారం బిస్కెట్లు

# డార్లింగ్స్‌కు థాంక్స్ చెప్పిన ప్రభాస్



పాన్‌ఇండియా స్టార్ ప్రభాస్ తాజా చిత్రం సలార్ పార్ట్1 సీజ్ ఫైర్... బాక్సాఫీసు వద్ద సెన్సే షన్ క్రియేట్ చేస్తోంది.. 625 కోట్ల రూపాయల కలెక్షన్స్ దాటిన సలార్ సలు బాక్సాఫీసు రికార్డులను క్రియేట్ చేస్తోంది.. ఈసినిమాకు ఇంత భారీ విజయాన్ని అందించిన ఫ్యాన్స్, ఆడియెన్స్‌కు థాంక్స్ చెప్పారాయన... ఇన్‌స్టాగ్రామ్‌లో తన సంతోషాన్ని షేర్ చేవారు. నేను ఖాన్సార్ పేట్ డిసైడ్ చేసేలోగా మీరు న్యూఇయర్‌ను ఎంజాయ్‌చేసూనత ఉండండి.. సలార్‌ను ఓన్ చేసుకుని ఇంత పెద్ద విజయాన్ని అందించినందుకు థాంక్స్ అందరికీ.. అని పోస్ట్ చేశారు. ప్రభాస్ పోస్ట్‌కు అభిమానులు పెద్ద సంఖ్యలో రిప్లైస్ పంపుతున్నారు. హోంబలే ఫిల్మ్ బ్యానర్‌లో దర్శకుడు ప్రశాంత్‌నీల్ ఈసినిమాను రూపొందించారు.

# 'దేవర' పార్ట్1 ముచ్చట్లు



ఎన్టీఆర్ టైటిల్ పాత్రలో నటిస్తున్న భారీ చిత్రం 'దేవర'.. కొరటాల శివ దర్శకుడు. శరవేగంగా సినిమా చిత్రీకరణ జరుగుతోంది. ఇప్పటికే 80శాతం షూటింగ్ పూర్తయింది.. బాలీవుడ్ బ్యూటీ జాన్వీకపూర్ హీరోయిన్... మరో బాలీవుడ్ స్టార్ సైఫ్ ఆలీఖాన్ విలన్‌గా నటిస్తున్నారు.. దేవర చిత్రం రెండు భాగాలుగా రిలీజ్ అవుతుంది.. పార్ట్1 ఈ ఏడాది ఏప్రిల్ 5న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది.. తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో భారీఎత్తున విడుదలకు సిద్ధమవుతోంది.. అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు.. ఈచిత్రంపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి..పార్ట్1కు సంబంధించి ఎన్టీఆర్ పవర్‌ఫుల్ లుక్‌ను విడుదల చేశారు.. దేవర పార్ట్1 గ్లింప్స్‌ను జనవరి 8న రిలీజ్ చేయబోతున్నట్టు మేకర్స్ తెలిపారు.. నందమూరి కళ్యాణ్ రామ్ సమర్పణలో ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ బ్యానర్‌పై ఈ భారీ చిత్రం రూపొందుతోంది.. అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు.

# 'అమర్-ప్రేమ్' కోసం ఆసక్తిగా....



షీనా చోహన్ తన నూతన చిత్రం అమర్-ప్రేమ్,. ముక్కోణపు ప్రేమకథా చిత్రంగా తెరకెక్కించిన అమర్‌ప్రేమ్ నూతన సంవత్సరంలో ప్రేక్షకులను మంత్రముగ్ధలను చేయటానికి రెడీ అయ్యింది.. జాతీయ అవార్డు




గ్రహీత సువేందు రాజ్ ఘోష్ తెరకెక్కించిన ఈచిత్రం ప్రతిష్టాత్మకంగా జాతీయ, అంతర్జాతీయ చలనచిత్రోత్సవాల్లో ప్రదర్శింపబడుతోంది.. ఆ తర్వాత థియేటర్లలో విడుదల కానుంది. ఈమేరకు షీనా మాట్లాడుతూ, ఈచిత్రంలోని పాత్ర నా హృదయానికి దగ్గరైం దని తెలిపింది.. త్వరలో జాతీయ, అంతర్జాతీయ చలనచిత్రోత్సవాల్లో ప్రదర్శనలు త్వరలో ప్రారంభం కానున్నాయని తెలిపింది.. ఒక నటిగా మంచి కథలు ఎంచుకుంటూ తన ప్రతిభను చాటుకుంటున్న షీనా అభిమానుల ఆదరణను అందిపుచ్చు కుంటోంది.

# 'పతంగ్' న్యూ పోస్టర్



పతంగుల పోటీతోరాబోతునన కామెడీ స్పోర్ట్స్ డ్రామా చిత్రం పతంగ్.. సినిమాటిక్ ఎలిమెంట్స్ అండ్ రిషన్ సినిమాస్ పతాకంపై విజయ్ శేఖర్ అన్నే , సంపత్ అన్నే, సంపత్ మక, సురేష్ కొత్తింటి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈచిత్రానికి ప్రణీత్ ప్రత్తిపాటి దర్శకుడు. నాని బండ్రెడ్డి క్రియేటివ్ నిర్మితగా వ్యవహరిస్తున్నారు. ఈచిత్రంలో ఇన్‌స్టాగ్రా మ్ సెన్సే షన్ ప్రీతి పగడాల , జీ సరిగమ రన్నరప్ ప్రణవ్ కౌశిక్‌తో పాటు వంపీ పూజిత్ ముఖ్యతారలుగా నటించారు.. మరికొంత మంది నూతన నటీనటులతో పాటు ప్రముఖ సింగర్ , నటుడు ఎస్పీచరణ్ ఈచిత్రంలో కీలక పాత్రలో కన్పించనున్నారు. ప్రస్తుతం ఈచిత్రం ఫైనల్ షెడ్యూల్ జరుగుతోంది...వేసవిలో చిత్రం విడుదల కానుంది.. కాగా న్యూఇయర్ సందర్భంగా ఈచిత్రం న్యూపోస్టర్‌ను విడుదల చేశారు.. నిర్మాతలు మాట్లాడుతూ, సికింద్రాబాద్ బస్తీ నేపథ్యంలో యూత్‌ఫుల్ కామెడీ స్పోర్ట్స్ డ్రామా ఇది.. మరిన్ని విశేషాలను త్వరలో తెలియజేస్తామన్నారు.

# 'నైట్ షిఫ్ట్ రికార్డ్' మ్యూజికల్ లేబుల్



నైట్ షిఫ్ట్ స్టూడియోస్ సరిహద్దులను చెరిపేస్తూ వివిధ మాధ్యమాల్లో కంటెంట్‌ను సృష్టిస్తూ డైనమిక్ ఎంటర్‌టైన్‌మెంట్ కంపెనీగా పేరు తెచ్చుకుంది.. 'నైట్ షిఫ్ట్ రికార్డ్స్' ఆవిష్కరణ ద్వారా సృజనాత్మకతను పెంపొందంచటం, వర్ధమాన సంగీత ప్రతిభకు వేదికను అందించటం విశేషం. సంగీత ప్రపంచానికి తాజా , విభిన్న దృక్పధాన్ని తీసుకువచ్చే స్వతంత్ర కళాకారులతో కలిసి పనిచేయటం ద్వారా సంగీత పరిశ్రమలో విలక్షణమైన స్థానాన్ని ఏర్పరచుకోవాలని లక్ష్యంగా పెట్టు కున్నట్టు తెలిపారు. 'నైట్ షిఫ్ట్ రికార్డ్స్'ను ప్రపంచానికి పరిచయం చేయటానికి మేం సంతోషిస్తున్నా మని నైట్ షిఫ్ట్ స్టూడియోస్ వ్యవస్థాపకుడు , నిర్మాత రామచంద్ర చక్రవర్తి తెలిపారు.. రాబోయే మలయాల చిత్రం భ్రమయుగం సౌండ్ ట్రాక్ ఈ మ్యూజిక్ లేబుల్ నుంచి తొలి విడుదల కానుంది. ముమ్మట్టి నటిస్తున్నారు.

# మెరిసిన గీతామాధురి..



ఈరోజుల్లో అందంగా ఉండటం నిత్యావసరం అయిపోయింది అంటూ ప్రముఖ సింగర్ గీతామాధురి అన్నారు.. అందంలో భాగమైన ట్రీటమెంట్స్, యాంటీ ఏజింగ్, ప్రీమియమ్ ఫేషియల్స్‌కు ఆదరణ పెరుగుతోందని అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా లాఫ్లోర్‌ను ఆమె ప్రారంభించారు. డాక్టర్ మృణాళిని, 'బెజవాడ బేబక్క' మధు తదితరులు పాల్గొన్నారు.



లేటెస్ట్ ఫొటో షూట్: సమంత్ రూత్‌ప్రభు

# 'గీతాంజలి మళ్లీ వచ్చింది' పోస్టర్



హీరోయిన్ అంజలి టైటిల్ పాత్రలో నటిస్తున్న హారర్ కామెడీ మూవీ గీతాంజలి మళ్లీ వచ్చింది.. మలయాళ నటుడు రాహుల్ మాధవ్ ఈచిత్రంతో టాలీవుడ్ ఎంట్రీ ఇస్తు న్నారు. ప్రముఖ రైటర్, ప్రొడ్యూసర్ కోన వెంకట్ సమర్పణలో ఈ సీక్వెల్‌ను ఎంవివి సినిమా , కోన ఫిల్మ్ కార్పొరేషన్ సంస్థలపై ఎంవివిసత్యనారాయణ, జీవి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తునానననరు. అంజలి నటిస్తున్న 50వ సినిమా ఇది.. హారర్‌కామెడీ జోనర్‌లో ట్రెండ్ సెట్ చేసిన 'గీతాంజలి' మూవీకి ఇది సీక్వెల్‌గా రాబోతోంది.. గీతాంజలి మళ్లీ వచినచంది.. మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోది.. కొత్త ఏడాది ప్రారం భం అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈసినిమా నుంచి స్పెషల్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు.. ఈచిత్రం ఈఏడాది ప్రేక్షకులను మెప్పించటానికి సిద్ధమవుతోంది... భారీ బడ్జెట్‌తో రూపొందు తోంది.. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో రిలీజ్ చేయనున్నారు. శ్రీని వాస్‌రెడ్డి, సత్యం రాజేష్, షకలక శంకర్‌తోపాటు ఈ సీక్వెల్‌లో సత్య, సునీల్, రవిశంకర్, శ్రీకాంత్ అయ్యంగార్ ఇతర పాత్రల్లో

# గోపీచంద్ 'భీమా' సంగతులు




మాచో స్టార్ గోపీచంద్ హీరోగా తెరకెక్కుతునన యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ భీమా.. నిర్మాణ దశలో ఉంది.. ఈచిత్రాన్ని ప్రముఖ కన్నడ దర్శకుడు ఎ.హర్ష దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీసత్య సాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కెకె రాధామోహన్ నిర్మిస్తున్నారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ మేకర్స్ ఇంటెన్స్ పోస్టర్‌ను విడుదల చేశారు. గోపీచంద్ ఖాకీ దుస్తుల్లో హీరోయిన్‌గా కన్పించారు.. సినిమాలో పవర్‌ఫుల్ పోలీసు పాత్ర పోషిస్తున్న గోపీచంద్ పోస్టర్‌లో చేతిలో సంకెళ్లు పట్టుకుని టెర్రిఫిక్‌గా కన్పించారు.. ప్రియా భవానీ శంకర్ , మాళవిక శర్మ హీరో యిన్లుగా నటిస్తున్నారు.

# 'శ్రీరంగనీతులు' పోస్టర్ రిలీజ్



సుహాస్, విరాజ్ అశ్విన్, రుహానీ శర్మ, కార్తీక్ రత్నం ముఖ్యతారలుగా రూపొందుతున్న చిత్రం శ్రీరంగ నీతులు.. ప్రవీణ్‌కుమార్ విఎస్ఎస్ దర్శకుడు. రాధావి ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై వెంకటేశ్వరరావు బల్మూరి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈచిత్రం ప్రమోషన్ కార్యక్రమాలకు నూతన సంవత్సరం సందర్భంగా శ్రీకారం చుట్టింది.. ఈచిత్రానికి సంబంధించిన ఓన్యూ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈచిత్రం టీజర్‌ను జనవరి 5న విడుదల చేస్తున్నట్టు తెలి పారు.. దర్శకుడు మాట్లాడుతూ, ఈతరం యువత వారి ఆలోచనలు, వారి ఎమోషన్స్‌ను ఏ విధంగా ఉంటున్నాయి. అనేది ఈచిత్రంలో మూడు పాత్రల ద్వారా చూపిస్తున్నామన్నారు.. ఇది వారి జీవితంలోని ఆసక్తికరమన కథ, కథనాలను ఎంటర్‌టైన్‌మెంట్ వేలో చూపించే ప్రయత్నం చేశామన్నారు.. చిత్రంలోని ప్రతిపాత్ర అందర్నీ అలరిస్తుందన్నారు. కొత్తదనంతో పాటు పూర్తి కమర్షియల్ అంశాలతో రూపొందించినట్టు తెలిపారు.

# 'ముద్ర' పోస్టర్



రణధీర్, నరేష్ మేడి, నవనీత్, స్మృతి పాండే, గుణవంతి హీరోహీరోయిన్లుగా నటిస్తున్న సినిమా ముద్ర...కేవీఎం ఆర్ట్స్, ఎల్ఎల్‌పి, అల్తాఫ్ మూవీస్ బ్యానర్లపై సయ్యర్ అల్తాఫ్ ఖాన్, కార్తికేయ వి నిర్మిస్తున్నారు.. కార్తికేయ.వి దర్శకత్వం వహిస్తున్నారు. న్యూఇయర్ సందర్భంగతా ముద్ర సినిమా ఫస్ట్‌లుక్‌ను రిలీజ్ చేశారు. ఈ పోస్టర్‌లో ముద్ర టీం ద్వారా ప్రేక్షకులకు న్యూఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. రెగ్యులర్ షూటింగ్ త్వరలో ప్రారంభం కానుంది.. సరికొత్త కథాకథనాలతో రూపొందిస్తున్నట్టు మేకర్స్ తెలిపారు.



'కింగ్' అక్కినేని నాగార్జున హోల్సమ్ ఎంటర్‌టైనర్ 'నా సామిరంగ'... ప్రముఖ కొరియోగ్రాఫర్ విజయ్ బిన్ని దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రం అందరినీ ఆకట్టుకునే ప్రమోషనల్ కంటెంట్‌తో ఆసక్తిని పెంచుతోంది.. ఈచిత్రాన్ని సంక్రాంతి కానుకగా విడుదలకు సన్నాహాలు చేస్తున్నారు. జనవరి 14న సినిమాను ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా రిలీజ్ చేస్తున్నట్టు మేకర్స్ తెలిపారు. లిరికల్ వీడియోను విడుదల చేశారు.. ఎంఎం కీరవాణి, చంద్రబోస్ మాస్ లిరిక్స్‌తో ఈ



## మా జోలికొస్తే.. మాకడ్డు వస్తే.. మామూలుగా ఉండదు.

పాట మెస్మరైజ్ చేసింది. మా జోలికొస్తే.. మాకడ్డు వస్తే.. మామూలుగా ఉండదు.. నా సామి రంగ.. అనే పదాలు హీరో పాత్రని తెలియజేసేలా ఉన్నాయి... కాలభైరవ, రాహుల్ సిప్లిగంజ్ ఆలపించారు.. 300 మంది డ్యాన్సర్లు పాల్గొన్నారు. నాగార్జున మాస్ స్వాగత్‌తో కట్టిపడేశారు.. నాగార్జున, అల్లరి నరేష్, లుంగీలో మాసన అవతారాల్లో కన్పించారు.. రాజ్‌తరుణ్ ఫార్మల్స్‌లో కన్పించారు.. మంచి ప్రేమకథ, స్నేహం, భావోద్వేగాలు, మాస్ యాక్షన్ ఎలిమెంట్స్‌తో రాబోతోంది.. నాగార్జున సరసన ఆశికా రంగనాథ్ హీరోయిన్‌గా నటించింది. శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్‌పై శ్రీనివాస చిట్టూరి నిర్మిస్తున్నారు... పవన్‌కుమార్ సమర్పకుడిగా వ్యవహరిస్తున్నారు..

# 3న వెంకటేష్ 'సైంధవ్' ట్రైలర్

విక్టరీ వెంకటేష్ 75వ చిత్రం సైంధవ్..ఈ ఏడాదిలో విడుద లకు సిద్ధమైంది. శైలేష్ కొలను దర్శకత్వం వహించారు..ఈచిత్రం సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముం దుకు రాబోతోంది.. ఇప్పటికే టీజర్, పాటలకు మంచి స్పందన వచ్చింది. మేకర్స్ నూతన సంవత్సర శుభాకాం క్షలు



తెలియజేస్తూ సైంధవ్ ట్రైలర్ అప్‌డేట్‌ను ఇచ్చారు.. జనవరి 3న ట్రైలర్ విడుదల కానుంది. ఈసంద ర్భంగా ఆకట్టుకునే పోస్టర్‌ను విడుదల చేశారు..సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నారు. జనవరి 13న దక్షిణభారత భాషలతోపాటు, హిందీలో గ్రాండ్‌గా విడుదల కానుంది.

# ఎఫ్ఎన్‌సిసిలో న్యూఇయర్ వేడుకలు

ఫిల్మ్‌నగర్ కల్చరల్ సెంటర్‌లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. డిసెంబర్ 31న రాత్రి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇన్‌ఫ్యూజన్ బ్యాండ్‌చే ఏర్పాటు చేసిన సంగీత విభావరి , బేబీ డాన్స్, 30 మంది ముంబై యువకులు చేసిన ఎరోబిక్స్ డాన్స్, జోడీ డాన్స్, ఆహుతులను అలరించాయి.. సినీ,రాజకీయ నాయకులు పాల్గొన్నారు..సెక్రటరీ మోహన్ ముళ్లపూడి



మాట్లాడుతూ, గతంలో ఉన్న కమిటీ ఫిలిం నగర్ కల్చరల్ సెంటర్‌ను ఎంతోఅభివృద్ధి చేసిందని అన్నారు. మేం కూడ అదే దిశగా ముందుకు తీసుకెళతామన్నారు. ఎఫ్ఎన్‌సిసి ప్రెసిడెంట్ జి.ఆదిశేషగిరిరావు, వైస్ ప్రెసిడెంట్ తుమ్మల రంగారావు, సెక్రటరీ ముళ్లపూడి మోహన్‌న, జాయింట్ సెక్రట రీ పెద్దిరాజు, ట్రెజరర్ బి.రాజశేఖరరెడ్డి,కమిటీ సభ్యులు కాజా సూర్యనారాయణ, కె.మురళీ మోహన్, శైలజా ఆజల, బాలరాజు, గోపాలరావు, ఏడిది రాజా మోహన్, వడ్లపట్ల ఇంద్రపాల్‌రెడ్డి, వరప్రసాదరావు పాల్గొన్నారు.

# ఇండోనేషియన్ ప్రాజెక్టులో విశ్వకార్తికేయ



తెలుగు హీరో ఓ ఇండినేషియన్ ప్రాజెక్టులో నటించ బోతున్నారు. టాలీవుడ్‌లో చైల్డ్‌ఆర్టిస్టుగా కెరీర్ స్టార్ట్ చేసి హీరోగా దూసుకుపోతున్న విశ్వ కార్తికేయ , ఆయుషీ పటేల్ హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారు. టాలీవుడ్‌లో దాదాపుగా 50కిపైగా చిత్రాల్లో ఆయన నటించారు.. కాగా విశ్వకార్తికేయ ప్రస్తుతం కలియుగం పట్టణంలో అంటూ ఓ ఇంటెన్స్ ఎమోషనల్ యాక్షన్ డ్రామాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈ చిత్రంలో ఆయనకు జోడీగా ఆయుషి పటేల్ నటిస్తోంది. పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుగుతున్నా యి.. .తెలుగు, హిందీ, బహస (ఇండోనేషియన్) భాషల్లో ఈసినిమా రానుంది.. ఈసినిమా ఈ ఏడాది మార్చిలో సెట్స్ మీదకు వెళ్లనుంది..

# 'ప్రభుత్వ జూనియర్ కళాశాల'

యదార్ధ సంఘటనను తీసుకుని ఎంతో ఆసక్తికరంగా ఓ చిత్రంరూపొందుతోంది.. దర్శకుడు శ్రీనాథ్ పులకురం దర్శకత్వం వహిసునతనాననరు. దీనికి ప్రభుత్వ కళాశాల పుంగనూరు 500 143' అనే టైటిల్‌ను ఫిక్స్‌చేశారు.. ఇప్పటికే షూటింగ్, పోస్ట్‌ప్రొడక్షన్ పనులు పూర్తయ్యాయి.. రిలీజ్‌కు సిద్ధమైంది. త్వరలో ప్రమోషన్స్‌ను స్టార్ట్‌చేయనున్నారు.. తాజాగా ఈచిత్రం నుంచి ఒక సాంగ్‌ను రిలీజ్ చేశారు.. మంగ్లీ పాడిన దూడు దుక్కుడుం.. సాంగ్ ఆకట్టుకుంటోంది. ఈపాటను సంగీత దర్శకుడు జీవి ప్రకాష్‌కుమార్ విడుదల చేశారు. ఈ సాంగ్ అద్భుతంగా ఉందని ఆయన అన్నారు. కాలేజీ లవ్‌స్టోరీగా తెరకెక్కింది.. ప్రణవ్ సింగంపల్లి, షాజ్ఞ శ్రీవేణున్, రామ్ పటాస్, తేజ గౌడ్ బాంబే పద్మ, శ్రీముని చంద్ర తదితరులు నటించారు.. బ్లాక్ యాంట్ పిక్చర్స్ ఈచిత్రాన్ని రూపొందిస్తోంది.

# చేతులు లేకపోయినా డ్రైవింగ్..

ఈ రోజుల్లో పరిస్థితులన్నీ తమకు అనుకూలంగా ఉన్నా చాలామంది లక్ష్యాన్ని చేరుకోవడంలో వెనకబడుతున్నారు. కానీ, కొంతమంది శారీరక, మానసిక లోపాలున్నా వాటిని అధిగమించి మరీ



అనుకున్న లక్ష్యాల్ని సాధిస్తున్నారు. ఈ జాబితాలో కేరళకు చెందిన జిలుమోల్‌మారియెట్ థామస్ ముందు వరుసలో ఉంటుంది. పుట్టుకతోనే రెండు చేతులు లేకపోయినా కాళ్లతోనే రాయడం నేర్చుకుంది. డిగ్రీ పూర్తి చేసి ఉద్యోగం సంపాదించింది. అంతేకాదు. కార్ డ్రైవింగ్ కూడా నేర్చుకుంది. అయితే అందుకు సంబంధించిన డ్రైవింగ్ లైసెన్స్ పొందడానికి మాత్రం ఆరేళ్ల పాటు పోరాడింది. జిలుమోల్. చివరిగా తన కలను ఇటీవలే సాకారం చేసుకుంది. తద్వారా రెండు చేతులు లేకపోయినా డ్రైవింగ్ లైసెన్స్ పొందిన మొదటి ఆసియా మహిళగా గుర్తింపు సంపాదించుకుంది. ఈ క్రమంలో ఆమెస్ఫూర్తి గాథ మీకోసం.. !

**డ్రాయింగ్‌పై మక్కువతో...** కేరళలోని ఇడుక్కి ప్రాంతానికి చెందిన 32 ఏళ్ల జిలుమోల్‌కు పుట్టుకతోనే రెండు చేతులు లేవు. అయినా చేతులతో చేసే పనులను కాళ్లతో చేయడం నేర్చుకుంది. అలా కాళ్లతో రాయడం, బొమ్మలు గీయడంలో నైపుణ్యాలు సాధించింది. ఆమెకు చిన్నప్పటి నుంచి డ్రాయింగ్ అంటే మక్కువ. అందుకే పాఠశాల విద్య పూర్తైన తర్వాత 'యేనిమేషన్ అండ్ గ్రాఫిక్ డిజైనింగ్' విభాగంలో బిఎ పూర్తిచేసింది. ప్రస్తుతం కొచ్చిలోని ఓ ఆర్ట్ పబ్లిషింగ్ హౌస్‌లో గ్రాఫిక్ డిజైనర్‌గా పనిచేస్తోంది జిలుమోల్. ఆమెకు ఎంఎఫ్‌పిఎ సంస్థలోనూ సభ్యత్వం ఉంది. దివ్యాంగులు, ప్రత్యేక అవసరాలున్న వారిని ప్రోత్సహిస్తుంటుంది సంస్థ. ఇందులో 74 దేశాలకు చెందిన దాదాపు 800ల మందికి పైగా ఆర్టిస్టులు సభ్యులుగా ఉన్నారు. వీరంతా ఈ సంస్థ వేదికగా తమ పెయింటింగ్స్‌ని విక్రయించచ్చు.

**నిరాకరించినా పట్టు వదల్లేదు..** జిలుమోల్‌కు కార్ డ్రైవింగ్ అంటే చాలా ఇష్టం. అలాగే తాను ప్రతి విషయంలోనూ ఇతరుల మీద ఆధారపడకుండా ఉండడానికే ఇష్టపడుతుంది. అందుకే కార్ డ్రైవింగ్ నేర్చుకోవాలనుకుంది. ఇందుకోసం ఓ డ్రైవింగ్ స్కూల్లో శిక్షణ కూడా తీసుకుంది. ఇలా డ్రైవింగ్ అయితే నేర్చుకుంది. కానీ, కారు నడపాలంటే అందుకు సంబంధించిన డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి. ఇందుకోసం స్థానిక ఆర్టీవో కార్యాలయంలో దరఖాస్తు చేసుకుంది. అయితే ఆమెకు లైసెన్స్ ఇవ్వడానికి వారు నిరాకరిస్తూ 'మీలాంటి వారు ఎవరైనా లైసెన్స్ తీసుకుంటే చెప్పండి. పరిశీలిస్తామని' చెప్పారట. దాంతో ఆమెలాగే ప్రత్యేక అవసరాలున్న వ్యక్తులెవరైనా కారు



డ్రైవింగ్ చేస్తున్నారేమో తెలుసుకోవడం ప్రారంభించింది. ఈ క్రమంలోనే ఇండోర్‌కు చెందిన విక్రమ్ అగ్నిహోత్రి కూడా తనలాంటి పరిస్థితిలోనే కారు నడుపుతున్నట్లు.. అతనికి డ్రైవింగ్ లైసెన్స్ కూడా ఉన్నట్టు తెలుసుకుంది కానీ, ఎంత ప్రయత్నించినా అతన్ని మాత్రం కలవలేకపోయింది. దాంతో ఎంతో నిరాశ చెందింది.

**ఆరేళ్ల పోరాటం తర్వాత..** జిలుమోల్ డ్రైవింగ్ లైసెన్స్ పొందడం కోసం స్నేహితుల సహాయంతో కేరళ హైకోర్టును ఆశ్రయించింది. పలువురు ప్రభుత్వ ప్లీడర్లు ప్రజాప్రయోజనాల దృష్ట్యా ఆమెకు లైసెన్స్ మంజూరు చేయలేమని చెప్పడంతో ఒకింత నిరాశ చెందింది. కానీ, ఆమె పట్టుదలను గుర్తించిన న్యాయస్థానం ఆమె కాళ్లతో డ్రైవింగ్ చేయడానికి వీలుగా కారులో మార్పులు చేసుకుంటే పరిశీలిస్తామని చెప్పింది. కొచ్చికి చెందిన అంకుర సంస్థ జిలుమోల్ తపనను గుర్తించి. ఆమెకు సహాయం చేయడానికి ముందుకొచ్చింది. ఈ క్రమంలోనే కారులోని ఇండికేటర్స్, వైపర్స్, హెడ్‌ల్యాంప్స్‌ని ఆపరేట్ చేసేందుకు వీలుగా వాయిస్ కమాండ్ సిస్టమ్‌ను డెవలప్ చేయడంతో పాటు ఆమె స్టీరింగ్‌ను సౌకర్యవంతంగా తిప్పేలా పలు మార్పులను కూడా చేసింది. రాష్ట్ర దివ్యాంగుల కమిషన్ కూడా ఆమెకు సహాయం చేయడంతో ఇటీవలే ఆమె డ్రైవింగ్ లైసెన్స్‌ను పొందింది. తద్వారా ఆసియాలోనే రెండు చేతులు లేకపోయినా ఫోర్ వీలర్ డ్రైవింగ్ లైసెన్స్ పొందిన మొదటి మహిళగా ఘనత సాధించింది జిలుమోల్. అంతేకాదు.. ఈ డ్రైవింగ్ లైసెన్స్‌ను స్వయంగా కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ చేతుల మీదుగా అందుకోవడం మరో విశేషం. ఇలా దాదాపు ఆరేళ్ల ఆమె చేసిన పోరాటం, ఆఖరికి అనుకున్నది సాధించిన తీరు ఎంతోమందిలో స్ఫూర్తి నింపుతోంది.



# 17వ పాశురం

అమ్బరమే! తణ్ణీరే! శోరే! అఱమ్‌శెయ్యుమ్
ఎమ్బెరుమాన్! నన్దగోపాలా! ఎళున్దిరాయ్,
కొమ్బునార్కెల్లామ్ కొళున్తే! కులవిళక్కే!
ఎమ్బెరుమాట్టి! యశోదాయ్! అఱివుఱాయ్,
అమ్బరమ్ ఊడఱుత్తు ఓంగి యులకళన్ద
ఉమ్బర్‌కోమానే! ఉఱంగాతెళున్దిరాయ్
శెమ్‌పొఱ్కళలడిచ్చెల్వా! బలదేవా!
ఉమ్బియుమ్ నీయుమ్ ఉఱంగేలో రెమ్బావాయ్!



## తిరుప్పావై

**పదిహేడవ పాట**

అన్నవస్త్రము లిచ్చి ఆదుకొను స్వామి
కష్టకాలమందు కరుణించు స్వామి
మానందనాయకా! మేలుకొనమయ్య
ఆడపడుచుల మమ్ము ఆదుకొనుమయ్య
కల్పవృక్షము వంటి కన్నతల్లివమ్మ
కాంతలకు వెలుగిచ్చు కాంతివమ్మ
మాయమ్మ యశోద మన్నించి లేవమ్మ
చిన్న కృష్ణుని చూడవేగ వచ్చితిమి
మా ప్రాణనాథుని వేడ వచ్చితిమి.
కొలిచి లోకాలన్ని అలసి ఉన్నావో
నీలిమేఘశ్యామ నిదురలేవయ్యా
శేషసాయి నీకు సేద తీర్చెదము
బంగారు కడియాల బలభద్రలెమ్ము.

**భావం:** అన్నం కావలసిన వారికి అన్నము, దప్పిక అయిన ఎరికి నీరు, వస్త్రములు లేనివారికి వస్త్రములు ఏ ఆశ లేకుండా దానము చేయువాడు నందగోపాలుడు. అటువంటి నందగోపాలుడిని స్వామిని మేల్కొలుపుమని కోరుతున్నారు. సుకుమార శరీరముగల, లేత చిగురులాంటి గోపాలవంశపు మణిదీపము అయిన యశోదను "హ స్వామిని లేవపమ్మా" అని కోరుతున్నారు. స్వచ్ఛమైన ఎర్రని బంగారముతో చేయబడిన కియమును కాలికి తొడుక్కున్న బలరామా, నీవన్నా నీ తమ్ముడిని మేల్కొలుపుము. ఆకాశ మధ్యభాగమును చీల్చుకొని లోకము లన్నింటిని కొలిచిన త్రివిక్రమా అని పొగుడుతూ "నిత్య శూరులకు నాయకుడా నిదురింపరాదా మేలుకో" అని కృష్ణుడిని కోరుతున్నారు. **ఫలం:** విశ్వాసం కలుగుతుంది. ❑



# కర్లీ హెయిర్ సంరక్షణ ఇలా !

జుట్టు తేమను కోల్పోవడానికి నిర్జీవమైపోవడానికి వాతావరణం కూడా ఓ కారణమే. ముఖ్యంగా శీతాకాలంలో వీచే చలిగాలులు, మంచు వల్ల జుట్టు తేమను కోల్పోతుంది. అదే కర్లీ హెయిర్ ఉన్న వారికి ఈ సమస్య మరింత తీవ్రంగా ఉంటుంది. ఈ క్రమంలో బయటకు వెళ్లేటప్పుడు జుట్టును కవర్ చేసుకునేలా క్యాప్ ధరించడం, స్కార్ఫ్ కట్టుకోవడం మంచిది. అదేవిధంగా ఈ చలికాలంలో కర్లీ హెయిర్‌ను కాపాడుకోవడానికి ఈ చిట్కాలు కూడా ఉపయోగపడతాయి.

- సాధారణంగా వాతావరణం చల్లగా ఉన్నప్పుడు నీళ్లు తాగాలనిపించదు. దీంతో డీహైడ్రేషన్ సమస్య తలెత్తుతుంది. ఫలితంగా చర్మమే కాదు. జుట్టూ తేమను కల్పోయి పొడిబారిపోతుంది. అందుకే రింగుల జుట్టును ఆరోగ్యంగా ఉంచుకోవాలంటే రోజూ తగినంత మొత్తంలో నీళ్లు తాగాలి.
- అలాగే కనీసం ఏడెనిమిది గంటలు సుఖ నిద్రకు ఉపక్రమించాలి. తద్వారా ఒత్తిడి, ఆందోళనలు దూరమై. ప్రశాంతత దరిచేరుతుంది. ఇదీ కర్లీ హెయిర్ ఆరోగ్యానికి ముఖ్యమే !
- అప్పుడప్పుడూ కొన్ని చుక్కల హెయిర్ సీరంను రాసుకోవడం వల్ల కూడా. చల్లటి వాతావరణం నుంచి కర్లీ హెయిర్‌ను కాపాడుకోవచ్చు.
- రింగుల జుట్టు ఉన్న వారు చివర్లు చిట్లే సమస్యతో బాధపడుతుంటారు. దానివల్ల కేశాలు నిర్జీవంగా కనిపిస్తాయి. కాబట్టి ప్రతి మూడు నెలలకోసారి చిట్లిన చివర్లను కత్తిరిస్తూ ఉండాలి. ఇలా చేయడం వల్ల జుట్టు త్వరగా ఎదగడంతోపాటు ఆరోగ్యంగానూ ఉంటుంది.
- . జుట్టు తేమను కోల్పోకుండా చేయడంలో తేనె పాత్ర కీలకం. అందుకే జుట్టుకు పోషణనందించే కండిషనర్లు, డీప్ కండిషనర్లతో పాటు క్లెన్సర్‌లలోనూ కాస్త తేనెను కలుపుకొని అప్లై చేసుకుంటే జుట్టు పొడిబారకుండా జాగ్రత్తపడచ్చు. ❑



# బీట్‌రూట్‌తో అందం ..

బీట్‌రూట్ ఆరోగ్యానికి ఎంత మేలు చేస్తుందో తెలిసిందే. దీనిలోని సుగుణాలు అందానికీ మేలు చేస్తాయి. ముఖ్యంగా ఈ దుంపలోని యాంటీఆక్సిడెంట్లు, యాంటీఏజింగ్ గుణాలు పెరిగే వయసుకి అడ్డుకట్ట వేస్తాయని తెలుసా?

**మొటిమలు దూరం :** చెంచా పెరుగులో, రెండు చెంచాల బీట్‌రూట్ రసాన్ని కలిపి.. ముఖానికి పట్టించి ఇరవై నిమిషాలగి చల్లటి నీళ్లతో శుభ్రం చేయాలి. దీన్లోని విటమిన్ సి, యాంటీఇన్‌ఫ్లమేటరీ గుణాలు, మొటిమలు రాకుండా అడ్డుకుంటాయి.



**నల్లమచ్చలు మాయమిలా:** బీట్‌రూట్, టొమాటో రసం సమాన పాళ్లలో తీసుకుని మచ్చలపై రాయాలి. ఆరనిచ్చి కడిగితే సరిపోతుంది. క్రమం తప్పకుండా ఇలా చేయడం వల్ల మచ్చలు దూరమవుతాయి.

**గులాబీ పెదాలకి:** లేత గులాబీ పెదవుల కోసం వారానికి రెండుసార్లు బీట్‌రూట్ రసంలో కొద్దిగా చక్కెర కలిపి, ఆ మిశ్రమాన్ని పెదవులపై మృదువుగా మర్దనా చేస్తే ఫలితం ఉంటుంది.

**జెల్‌కోసం :** చెక్కు తీసిన అరకప్పు బీట్‌రూట్ ముక్కల్లో అరగ్లాసు నీళ్లు పోసి 5 నిమిషాలు ఉడికించి, దీనిలో అరచెంచా సోంపు వేసి చల్లారనివ్వాలి. తర్వాత ఆ నీటిని వడకట్టి, రెండు చెంచాల అలోవెరాజెల్, చెంచా రోజ్‌వాటర్‌ని వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని గాజు సీసాలో వేసి ఫ్రిజ్‌లో భద్రపరుచుకోవచ్చు. నిద్రించే ముందు ఈ జెల్‌ని ముఖానికి పట్టిస్తే మొటిమలు, మచ్చలు తొలగి ముఖం కాంతిమతంగా కనిపిస్తుంది. ❑

# ఈ కాలంలో దుప్పట్లతో..

ఈ చలికాలంలో పలుచటి దుప్పట్లను పక్కన పెట్టి మందపాటివి వాడుతుంటాం. ఇలా పక్కన పెట్టిన లేదా పాతవి బోలెడు పోగై ఉంటాయి. వాటిని వృథాగా పారేయలేం కదా. పరిష్కారంగా మీ సృజనాత్మకతకు కొంచెం పదునుపెట్టి వాటిని తిరిగి ఉపయోగించండి. అదెలా అంటారా..

- చిరిగిన లేదా పాత దుప్పట్లలో.. లినెన్, ఫ్లానెల్ లేదా కాటన్ వంటివి ఉంటే వాటిని గ్రోసరీ సంచుల్లా మార్చుకోవచ్చు. ఇందుకోసం పెద్దగా కుట్టుపని తెలియాల్సిన వసరం లేదు. ఇంట్లో ఉండే సూదిదారంతోనే ప్రయాగం చేసి చూడండి. ఇంత పనిచేలేం అంటారా? అయితే చిరిగిన మేరకు కత్తిరించేసి.. టేబుల్ క్లాత్‌లానూ వాడుకోవచ్చు.



- ఉపయోగించుకోడానికి వీలుగా లేని వాటిని సన్నని పీలికలుగా చింపేసి డోర్ మ్యాట్లుగా అల్లుకోవచ్చు. ఇవి మామూలు మ్యాట్లతో పోలిస్తే చాన్నాళ్లు మన్నుతాయి. అల్లడం ఎలా అంటారా.. యూట్యూబ్ ట్యూటోరియల్‌లో చూసేయండి.
- పసిపిల్లలుంటే అస్తమాను పక్క తడిపేస్తుంటారు. ప్లాస్టిక్ షీట్ వేస్తే అసౌకర్యంగా ఉంటుంది. అలాంటప్పుడు ఈ దుప్పట్లతో చిన్నచిన్న బొంతలు కుట్టేయండి. పిల్లలకు సౌకర్యంగా ఉంటుంది ఉతకడమూ తేలిక. ❑


# చిటికెలో మిఠాయిలు

కొత్త సంవత్సరం అంటేనే మిఠాయిల కదా! మీరూ మిఠాయిలు చేస్తుంటే.. ఈ చిట్కాలని కాస్త చూసేయండి.

**పాలు కలిపి :** క్యారెట్ హల్వా చేస్తున్నారా? అయితే క్యారెట్ తురుమని ముందుగా నేతిలో వేయించి తర్వాత పాలల్లో ఉడికించండి. చివరిగా చక్కెర వేసి చిక్కబడే వరకు కలుపుతూ ఉంటే, మృదువుగా ఉండే రుచకరమైన క్యారెట్ హల్వా తయారవుతుంది.

**రుచి పెంచేద్దాం :** గులాబ్‌జామూన్ తయారీలో కోవాతో పాటు కాస్తంత తురిమిన పనీర్‌ను కూడా జోడించండి. ఈ జామూన్ల రుచి బ్రహ్మాండంగా ఉంటుంది.

**పాలపొడితో:** చిక్కగా కాగిన పాలల్లో సమపాళ్లలో పాలపొడి కలిపి తగినంత చక్కెర పొడి వేసి చల్లారిస్తే చాలు, కావాల్సిన ఆకారంలో రుచికరమైన పాలపొడి స్వీటు సిద్ధం. పెద్దగా సమయం లేనప్పుడు ఈ స్వీటు చేసుకోవచ్చు.



**కొబ్బరితో :** నేతిలో కొబ్బరి వేయించి తగినంత పంచదార కలిపి చల్లారాక కొద్దిగా మిల్క్‌మెయిడ్ వేసి లడ్డూలు చుట్టేయండి, బలే రుచిగా ఉంటుంది కొబ్బరి లడ్డూ.

**వీటిని పాటిస్తే :** చక్కెరకు బదులుగా ఖర్జూరం, ఎండుద్రాక్ష, తేనె వాడుకో వచ్చు. సహజమైన చక్కెర్లు అందుతాయి. అలాగే మైదాతో చేసే స్వీట్ల తయారీలో గోధుమపిండిని కలిపి చూడండి. రుచీ పెరుగుతుంది. ఆరోగ్య సమస్యలూ ఉండవు. ❑

## ముత్యాల ముగ్గు

21 చుక్కలు
11 వరకు
మధ్య చుక్కలు





బలుపాల సునిత సుధాకర్
పెబ్బేరు, వనపర్తి జిల్లా



- సంతోషి
హైద్రాబాద్



17 చుక్కలు
5 వరుసలు
ఇటు అటు వదిలి
5 వరకు

# సౌందర్య ఉత్పత్తులు లేకపోయినా..

సాధారణంగా మేకప్ అనగానే వివిధ రకాల సౌందర్య ఉత్పత్తులు మన దగ్గర ఉండాల్సిందే అని భావిస్తారు కొంతమంది. అయితే ఈ అభిప్రాయం అంత సరైనది కాదంటున్నారు నిపుణులు. కొన్ని ఉత్పత్తులు లేకపోయినా సౌందర్య పోషణలో వచ్చే లోటేమీ ఉండదంటున్నారు.

- మేకప్ వేసుకునే క్రమంలో ప్రైమర్, కన్సీలర్, బ్లష్, హైలైటర్. ఇలా చాలా ఉత్పత్తులు వినియోగిస్తుంటారు. అయితే వీటన్నింటికి బదులుగా కాస్త ప్రైమర్ రాసుకొని సాధారణ టాల్కమ్ పౌడర్ వేసుకున్నా మంచి లుక్‌ని సొంతం చేసుకోవచ్చంటున్నారు నిపుణులు.
- వెంటనే ఉపయోగించే విధంగా ఫేస్‌మాస్కుల్ని కొంతమంది బయటి నుంచి కొనుగోలు చేస్తారు. నిజానికి వాటి కంటే ఎవరి చర్మతత్వాలకు అనుగుణంగా వారు వీటిని ఇంట్లోనే తయారుచేసుకోవడం వల్ల చర్మనికి హాని కలగదు. ఖర్చూ కలిసోస్తుంది.
- . బరువు తగ్గినవారు. బాలింతలకు చర్మంపై స్ట్రెచ్‌మార్క్స్ రావడం సహజమే! అయితే ఇందుకోసం యాంటీ-స్ట్రెచ్‌మార్క్స్ క్రీమ్ కొనాల్సిన అవసరం లేదు. దానికి బదులు కొకోవా బటర్, పెట్రోలియం జెల్లీ, మాయిశ్చరైజర్.. వంటివీ సమాన ఫలితాల్నిస్తాయంటున్నారు నిపుణులు.
- కంటికి కాటుకే అందం.. కాబట్టి అదొక్కటి కిట్‌లో ఉంచుకుంటే సరిపోతుంది. ఇక మరీ అత్యవసరం కాకపోతే ఐషాడో, ఐలైనర్, ఐబ్రో ఉత్పత్తులు.. వంటివన్నీ కొనకపోవడమే మంచిది. తద్వారా వాటిలోని రసాయనాల ప్రభావం కంటిపై పడకుండా జాగ్రత్తపడచ్చు. దాంతోపాటు ఖర్చూ తగ్గించుకోవచ్చు.
- . వేలకు వేలు పోసి హెయిర్ మాస్కులు, హెయిర్ క్రీమ్, హెయిర్ వ్యాక్స్, హెయిర్ జెల్, హెయిర్ స్ప్రే.. వంటివి కొన్నాల్సిన అవసరమే లేదు. వాటికి బదులుగా జుట్టు తత్వానికి సరిపడే నాణ్యమైన షాంపూ, కండిషనర్ ఉంటే



సరిపోతుంది. ఇక కేశాలకు తేమనందించడానికి కొబ్బరి నూనె, ఇంట్లో తయారుచేసుకునే హెయిర్ మాస్కులు.. వంటి సహజసిద్ధమైన ప్రత్యామ్నాయాలు ఉండనే ఉన్నాయి. అయితే ఒక్క విషయం.. మీ అవసరాలకు అనుగుణంగా ఏ మేకప్ ఉత్పత్తి ఎంచుకున్నా.. అది నాణ్యమైనదైతేనేన ఎలాంటి దుష్ప్రభావాలు తలెత్తకుండా అందాన్ని సంరక్షించుకోవచ్చు. ఈ క్రమంలో మీకేమైనా సందేహాలున్నా, సలహాలు కావాలన్నా నిపుణుల్ని అడగడానికి మొనకాడకండి. అలాగే మీ మేకప్ కిట్‌లో ఉన్న వస్తువుల ఎక్స్‌పరీ తేదీని ఎప్పటికప్పుడు చెక్ చేసుకొని వాటిని మార్చుకోవడం మర్చిపోవద్దు. ❑

**ముగ్గులకు ఆహ్వానం:** మా చిరునామా: ఎడిటర్, వార్త (చెలిడెస్క్), 396, డిబిఆర్ మిల్స్‌రోడ్, లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్- 500080.మెయిల్ : cheli@vaartha.com



# కొత్త ఏడాదిలో కింగ్‌కోహ్లీని ఊరిస్తున్న రికార్డులు

**ముంబయి:** గత ఏడాది మంచి ఆటతీరును కనబరిచిన కింగ్‌కోహ్లీ 2024లోను ఇదే ఫామ్ కొనసాగించాలని ఫ్యాన్స్ కోరుతున్నారు. కొత్త ఏడాదికూడా కోహ్లీ కొన్ని రికార్డులుబ్రేక్‌చేసే ఛాన్స్‌ఉంది. వన్డేల్లో అత్యంత వేగంగా 14వేల పరుగులుచేసిన బ్యాటర్‌గా కోహ్లీ కేవలం 152పరుగుల దూరంలో ఉన్నాడు. సచిన్ టెండూల్కర్ 350 మ్యాచ్‌ల్లో ఈ మైలురాయిని దాటేసాడు. ఇప్పటివరకూ 292 వన్డేలు ఆడిన కోహ్లీ 14వేల పరుగుల చేరువగా ఉన్నాడు. విరాట్ మరో 35పరుగులుచేస్తే టి20 క్రికెట్‌లో 12వేల పరుగులుచేసిన తొలిక్రికెటర్‌గా నిలుస్తాడు. క్రిస్‌గేల్ 14,562, షోయబ్‌మాలిక్ 12,993, కీరన్‌పోలార్డ్ 12,390 పరుగులతో కోహ్లీకంటేముందున్నారు. జనవరిలో ఇంగ్లండ్‌జట్టు ఐదు టెస్టుల సిరీస్‌కోసంభారత్‌కు వస్తోంది. ఈ సిరీస్‌లోకోహ్లీ రాణించి 544 పరుగులుచేస్తే 2535 పరుగులు చేసిన క్రికెటర్‌గా వస్తాడు. కింగ్‌కోహ్లీమరో 21 పరుగులుచేస్తే అన్ని ఫార్మాట్లలో ఇంగ్లండ్‌పై ఎక్కువ పరుగులుచేసిన భారతక్రికెటర్‌గా ఉంటాడు. విరాట్‌మరో 30 పరుగులుచేస్తే ఇంగ్లండ్‌పై అంతర్జాతీయ క్రికెట్‌లో నాలుగువేల పరుగులుచేసిన తొలి భారత బ్యాటర్‌గా నిలుస్తాడు. టీమిండియా రన్‌మెషీన్ మరోసెంచరీచేస్తే అంతర్జాతీయ క్రికెట్‌లోన్యూజిలాండ్‌పై అత్యధికసెంచరీలుచేసిన భారత బ్యాటర్‌గా అవతరిస్తాడు. ప్రస్తుతం కోహ్లీ సచిన్ తొమ్మిదేసి సెంచరీలతో సమంగా ఉన్నారు. కోహ్లీ టెస్టుల్లో బంగ్లాదేశ్‌పై 383 పరుగులుచేస్తే సచిన్ 820 పరుగులు అధిగమించి భారత్ తరపున ఎక్కువ పరుగులుచేసిన ఆటగాడిగా నిలుస్తాడు.

# ఎల్‌ఎస్‌జీ అసిస్టెంట్ కోచ్‌పై వేటు



**లక్నో:** ఐపిఎల్‌ఫ్రాంచైజీ లక్నో సూపర్‌జెయింట్స్ అసిస్టెంట్ కోచ్ విజయ్ దహియాపై ఫ్రాంచైజీ వేటువేసింది. ఎల్‌ఎస్‌జీతో రెండేళ్ల బంధాన్ని తెంచుకుంటున్నట్లు దహియా తన సోషల్‌మీడియా ఖతాలో ప్రకటించాడు. లక్నో మేనేజ్‌మెంట్ దహియాకు ఆల్‌దిబెస్ట్ చెప్పింది. హెడ్‌కోచ్‌గా జస్టిన్ లాంగర్‌బాధ్యతలుచేపట్టాకా లక్నో ఫ్రాంచైజీలో అనేక పరిణామాలు జరిగాయి. గౌతమ్ గంభీర్ లలక్నో మెంటార్‌షిప్‌ను వదులుకుని తన హోం ఫ్రాంచైజీ అయిన కెకెఆర్‌కువెళ్లిపోగా లాంగర్‌పట్టుబటి శ్రీధరన్ శ్రీరామ్‌ను అసిస్టెంట్ కోచ్‌గా తెచ్చుకున్నాడు. ఇపుడు దహియాకూడా ఫ్రాంచైజీని వీడటంతో జట్టులో అంతర్గతంగా ఏదోజరుగుతుందని అంతా భావిస్తున్నారు. కొన్ని రోజులక్రితమే ఎల్‌ఎస్‌జీ హెడ్‌కోచ్‌గా ఆండీఫ్లవర్‌ను తొలగించి జస్టిన్ లాంగర్‌ను నియమించుకుంది. లాంగర్‌కు ఆసీస్ హెడ్‌కోచ్‌గా మంచి రికార్డు ఉంది. అప్పటినుంచి లాంగర్ తనదైన ముద్రవేస్తున్నాడు. ఐపిఎల్ వేలంలోకూడా చాలా కీలకంగా ఉన్నాడు. ఇపుడు అసిస్టెంట్‌కోచ్‌గా సురేశ్‌రైనాను ఎంపికచేసినట్లు వార్తలొస్తున్నాయి. అయితే రైనా అంగీకరిస్తాడా అన్నది సందేహమే. 2022 సీజన్‌లో అరంగేట్రంచేసిన లక్నో జట్టు ఫైనల్‌ఫోర్‌వరకూ చేరింది. ఒక్కసారికూడా టైటిల్ గెలవలేకపోయింది. ఒకేసారి ఐపిఎల్‌కు వచ్చిన గుజరాత్ టైటాన్స్ ఛాంపియన్‌గా ఒకసారి, మరోసారిరన్నర్‌గా నిలిచింది.


## సిరీస్ సమంచేయాలన్న

# పట్టుదలతో టీమిండియా

### నేడు కేప్‌టౌన్‌లో భారత్ వర్సెస్ దక్షిణాఫ్రికా

**కేప్‌టౌన్:** మూడు దశాబ్దాల కల సాకారం చేసుకునేందుకు దక్షిణాఫ్రికా వెళ్లిన భారత్ జట్టు తొలి టెస్టులో దారుణ ఓటమి పాలవడంతోసిరీస్ నెగ్గేచాన్స్ వదులుకుంది. రెండు మానయచ్‌లే ఉన్న ఈ సిరీస్‌లో భాగంగా జనవరి 3నుంచి మొదలు కాబోయే రెండో టెస్టులో గెలిచినా భారత్‌డ్రాచేసుకోవడం తప్పితే సిరీస్ నెగ్గేపరిస్థితి లేదు. అయితేకేప్ టౌన్‌లో గెలవడం సంగతి పక్కనపెడితే ఇక్కడకూడా మెన్‌ఇన్‌బ్లూకు మరోసారి షాకిచ్చేందుకు సఫారీలు సిద్ధం అవుతున్నారు. సెంచూరియన్ మాదిరిగానే కేప్‌టౌన్ కూడా బౌలర్లకు అనుకూలంగా ఉంటుందట. కేప్‌టౌన్‌లోని న్యూలాండ్స్‌క్రికెట్ స్టేడియంలో భారత్‌టీమ్‌కు చెత్తరికార్డు ఉంది. ఇకనకడ ఆరుటెస్టులు ఆడిన ఇండియా ఒక్కమ్యాచ్ కూడా గెలవలేదు. నాలుగింట ఓటములు రెండుమ్యాచ్‌లు డ్రాచేసుకుంది. గత పర్యటనలోభాగంగా ఇక్కడజరిగిన మ్యాచ్‌లో భారత్‌కు ఓటమి తప్పలేదు. టెస్టు సిరీస్‌లో ఇప్పటికే 0-1తో ఉన్న భారత జట్టును మరోసారి పేస్ ఉచ్చులో బిగించేందుకు సఫారీలు సిద్ధమైనట్లు తెలుస్తోంది. పిచ్‌మీద పచ్చిక ఉండటంతో అదికాస్తా ఫాస్ట్‌బౌలర్లకు అనుకూలించనుంది. సఫారీ పేసర్లు మరోసారి భారత బ్యాటింగ్‌లైనప్‌ను తమ బౌన్సరలతో బెంబేలెత్తించేందుకు రెడీ అవుతున్నారు. 3 రోజులపాటు బౌన్సర్లకు అనుకూలించే ఈ పిచ్ చివరి రెండురోజులు మాత్రం స్పిన్నర్లకు సహకరిస్తుందని క్యూరేటర్ అన్నాడు. కేప్‌టౌన్ పిచ్‌రిపోర్టుతో భారత భిమానులకు మరోసారి ఆందోలన మొదలయింది. తొలిటెస్టులోనేసఫారీ పేస్‌త్రయం రబాడ, బర్గర్, జాన్సెన్‌లు భారత బానయటర్లను ఇబ్బందిపెట్టారు. తొలి ఇన్నింగ్స్‌లో కాస్తోకూస్తో ప్రతిఘటవించినా రెండో ఇన్నింగ్స్‌లో మాత్రం పూర్తిగా చేతులెత్తేయడంతో సఫారీలు భారీ విజయం అందుకున్నారు. దక్షిణాఫ్రికా బౌలర్లు పోటీపడి వికెట్లు సాధించిన చోట మన బౌలర్లు మాత్రం అంతగా ఆకట్టుకోలతేదు. మరికేప్‌టౌన్‌లో అయినా భారత్ బ్యాటింగ్ బౌలింగ్‌లలో రాణించి న్యూలాండ్స్‌లో టెస్టు విజయం సాధిస్తుందా అన్నది ఇపుడు ఉత్కంఠగా మారింది. నేడు కేప్‌టౌన్‌లో తన అదృష్టంపరీక్షించుకునేందుకు టీమిండియా సిద్ధం అవుతోంది. ఇప్పటికే అక్కడకు చేరిన జట్టుసభ్యులు ప్రాక్టీస్‌లో నిమగ్నం అయ్యారు.





ఆట

# కివీస్‌పై సిరీస్‌కు సఫారీ అనామక జట్టు ఎంపిక

### మండిపడిన స్టీవ్‌వా





**ఆక్లాండ్:** న్యూజిలాండ్ పర్యటనకు వెళుతున్న దక్షిణాఫ్రికా జట్టు అనామక జట్టును ఎంపికచేసిందని ఆస్ట్రేలియా దిగ్గజ క్రికెటర్ స్టీవ్ వా ఆగ్రహం వ్యక్తంచేసాడు. దక్షిణాఫ్రికా క్రికెట్ బోర్డుకు టెస్టుక్రికెట్ అంటే పట్టింపులేదని వాళ్లకు దేశం కంటే ఫ్రాంచైజీ క్రికెట్టే ఎక్కువని అందుకే అన్‌కానయప్‌నడ ప్లేయర్లను ఎంపికచేసిందని అన్నాడు. ఇది న్యూజిలాండ్‌క్రికెట్‌ను అవమానించడమేనని తానే గనక న్యూజిలాండ్‌క్రికెట్ బోర్డు ఛైర్మన్ అయి ఉంటే ఇప్పటికీ ఈ సిరీస్‌ను క్యాన్సిల్‌చేసి ఉండేవాడినని తెలిపాడు. స్టీవ్‌వా మాట్లాడుతూ వాళ్లు టెస్టులగురించి పట్టించుకోరని, దక్షిణాఫ్రికాచేసిన ఈ నిర్వాకం వల్ల భవిషనయత్తులో తమ రెగ్యులర్‌ప్లేయర్లను ఫ్రాంచైజీ క్రికెట్ లీగ్‌లు ఆడించుకుంటూ దేశానికి ఆడేవారిని మాత్రం అనామక క్రికెటర్లను పంపిస్తున్నదని స్పష్టం అవుతున్నదన్నాడు. ఒకవేళనేనే గనక న్యూజిలాండ్ క్రికెట్‌బోర్డులో ఉండి ఉంటే అసలు ఈసిరీస్ ఆడకపోయేవాడినని, న్యూజిలాండ్‌క్రికెట్‌ను అవమానించడమేనని ఒక ఇంటర్వ్యూలో వెల్లడించాడు. ఒక్క సఫారీ మాత్రమేకాదని పలు దేశాలు ఇదే విధంగా ఉన్నాయని స్టీవ్ వా అన్నాడు. గత ఏడాది తమ దేశపర్యటనకు వచ్చిన వెస్టిండీస్‌కూడా పూర్తిస్థాయి జట్టునుపంపించలేదని స్టీవ్‌వా అన్నాడు. వెస్టిండీస్‌చాలాకాలంగా పూర్తిస్థాయి జట్టుతో ఆడటంలేదని, ఇది టెస్టుక్రికెట్‌కు ప్రమాదకరమని స్టీవ్‌వా ఆందోళన వ్యక్తంచేసాడు. కాగా కివీస్‌పర్యటనకుగాను దక్షిణాఫ్రికా ప్రకటించిన 15 మంది జట్టులో కెప్టెన్‌తోపాటు ఏడుగురు క్రికెటర్లు అన్‌క్యాప్డ్‌ప్లేయర్లే కావడం గమనార్హం.



# వన్డే క్రికెట్‌కు గుడ్‌బై చెప్పిన వార్నర్

### ఐఎల్‌టి20 ఫ్రాంచైజీ దుబాయ్ కేపిటల్స్‌కెప్టెన్సీ ఆఫర్

**సిడ్నీ:** ఆస్ట్రేలియా స్టార్ క్రికెటర్ డేవిడ్ వార్నర్ కొత్త సంవత్సరం తొలిరోజు సంచలన నిర్ణయం ప్రకటించాడు. వన్డే ప్రపంచకప్ 2023 గెలిచిన జట్టులో సభ్యుడిగా ఉన్న డేవిడ్ వార్నర్ తాజాగా ఆ ఫార్మాట్‌కు వీడ్కోలు పలికాడు. వన్డేప్రపంచకప్ గెలిచిన తర్వాత ఆటకు ముగింపు పలకడానికి ఇదే సరైన సమయం అని భావిస్తున్నట్లు వార్నర్ వెల్లడించాడు. తన నిర్ణయంతో కొత్త ప్లేయర్లకు అవకాశాలు వస్తాయని వార్నర్ చెప్పుకొచ్చాడు. వార్నర్ ఇటీవలే టెస్టుఫార్మాట్‌కు సైతం వీడ్కోలు పలికిన సంగతి తెలిసిందే. టెస్టులతోపాటు వన్డే క్రికెట్‌కు వీడ్కోలు పలకాలనినిర్ణయించుకున్నా. భారత గడ్డపై భారత్‌తోజరిగిన ఫైనల్‌లో గెలిచి వన్డేప్రపంచకప్ గెలిచిన జట్టులో ఉన్న నేను ఈఫార్మాట్‌కు రిటైర్మెంట్ పలికేందుకు ఇదే సమయం అని అన్నాడు.
వన్డేప్రపంచకప్ 2023 గెలవడం అనేది నా కెరీర్‌లోసాధించిన భారీ విజయం. టెస్టు వన్డేలకు రిటైర్మెంట్ ఇవ్వడంవల్లఫ్రాంచైజీ క్రికెట్ ఆడేందుకు ఎక్కువ సమయం దొరుకుంది. నా నిర్ణయంతో కొత్త ఆటగాళ్లకు అవకాశాలు వస్తాయని 37 ఏళ్ల డేవిడ్‌వార్నర్ అన్నాడు. రిటైర్ అయిన వార్నర్‌కు కొత్తబాధ్యతలు వచానచయి. ఈనెల 20నుంచి ఫిబ్రవరి 18వ తేదీవరకూ జరిగే ఇంటర్నేషనల్ లీగ్ టి20ఫ్రాంచైజీ దుబాయ్ కేపిటల్స్ తమ కెప్టెన్‌గా డేవిడ్ వార్నర్‌ను నియమించుకుంది. ఐపిఎల్‌లో కూడా ఢిల్లీకేపిటల్స్‌కు డేవిడ్ వార్నర్ కెప్టెన్‌గాచేసాడు.

# యుపిఐ చెల్లింపుల్లో మార్పులు..

**న్యూఢిల్లీ, జనవరి 1:** 'యునిఫైడ్ పేమెంట్స్ ఇంటర్ ఫేస్ (యుపిఐ)' చెల్లింపుల విధానాన్నే మార్చివేసింది. స్వల్ప కాలంలోనే అత్యధిక మంది వినియోగిస్తున్న చెల్లింపుల సాధనంగామారింది. ఈ క్రమంలో యుపిఐ వినియోగాన్ని మరింత విస్తరించేలా ఆర్‌బిఐ 2024 జనవరి 1 నుంచి కీలక మార్పులనుఅమల్లోకి తీసుకొచ్చింది. యుపిఐ ద్వారా చేసే ఆటోమేటిక్ చెల్లింపుల పరిమితిని జనవరి నుంచి రూ.లక్షకు పెంచుతున్నట్లు ఆర్‌బిఐ గతంలో ప్రకటించింది. ప్రస్తుతం మ్యూచువల్ ఫండ్‌ల సబ్‌స్క్రిప్షన్‌తో పాటు కొన్ని విభాగాలకు ఈ చెల్లింపు పరిమితి రూ.15వేలుగా ఉంది. బీమా ప్రీమియం చెల్లింపులు, క్రెడిట్ కార్డు బిల్లు చెల్లింపులకూ ఈ పరిమితి పెంపు వర్తిస్తుందని ఆర్‌బిఐ తెలిపింది. కార్డులు, ప్రీపెయిడ్ చెల్లింపు పద్ధతులు, యుపిఐలపై ఇ-మ్యాండేట్‌లు ఇన్‌స్ట్రక్షన్‌లప్రాసెసింగ్‌లకు అడిషనల్ ఫ్యాక్టర్ ఆఫ్ అథెంటికేషన్ సడలింపు ఉంటుంది. ఇప్పటి వరకు ఆసుపత్రులు, విద్యాసంస్థలకు యుపిఐద్వారా ఒకసారి ఒక లక్షవరకు చెల్లించేందుకు అనుమతి ఉండేది. ఇకపై దీన్ని రూ.5లక్షలకు పెంచుతున్నట్లు ఆర్‌బిఐ గతంలో ప్రకటించింది. ఫలితంగా ఆయా చోట్ల యుపిఐద్వారా భారీమొత్తం చెల్లించే వెసులుబాటు వినియోగదారులకు లభిస్తుంది. యేడాది కంటే ఎక్కువ సమయం నుంచి యుపిఐ ఐడిలు, నంబర్లు వినియోగంలో లేకపోతే, అవన్నీ డియాక్టివేట్ కానున్నాయి. ఈ మేరకు పేమెంట్స్ కార్పొరేషన్ (ఎన్‌పిసిఐ) గత నవంబర్‌లోనే ఉత్తర్వులు జారీచేసింది. ఇకపై యుపిఐ యాప్‌ల నుంచి ఎవరికి చెల్లింపులు చేసినా, వారి బ్యాంకు ఖాతాలో ఉండే పూర్తి పేరు తెరపై కనిపిస్తుంది. తప్పుడు లావాదేవీలకు అరికట్టేందుకు ఇది ప్రయోజనకరంగా ఉంటుంది. ఆర్‌బిఐ జపాన్‌కు చెందిన హిటాచీ కంపెనీతో భాగస్వామ్యం కుదుర్చుకుంది. దేశవ్యాప్తంగా యుపిఐ ఏటిఎంలను ఏర్పాటు చేయనుంది. ఫలితంగా క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి నగదు విత్‌డ్రా చేసుకునే వెసులుబాటు అందుబాటులోకి వస్తోంది. ఈ తరహా ఎటిఎంలు దశలవారీగా దేశవ్యాప్తంగా అమల్లోకి రానున్నాయి. యుపిఐ ద్వారా కొత్త వారికి చేసే తొలి చెల్లింపు మొత్తం రూ.2వేలు దాటితే, లావాదేవీ పూర్తి కావడానికి నాలుగు గంటల సమయం పట్టేలాల మార్పులు చేసే యోచనలో ఎన్‌పిసిఐ ఉన్నట్లు ఇటీవల వార్తలు వచ్చాయి. మోసపూరిత లావాదేవీలను అరికట్టడంలో భాగంగానే, ఈ కొత్త విధానాన్ని అందుబాటులోకి తీసుకురావాలని యోచిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.



# ఆ 13 యాప్‌లను తొలగించండి: గూగుల్ అలర్ట్

**ముంబై, జనవరి 1:** డిజిటల్ ప్రపంచంలో డేటా భద్రత ఎంతో ముఖ్యం. యూజర్లు అప్రమత్తంగా లేకుంటే ఆఫర్లు, ప్రకటనలు, థర్డ్ పార్టీ యాప్‌ల పేరుతో సైబర్ నేరగాళ్లు వ్యక్తిగత వివరాలను చోరీ చేసి బ్యాంకు ఖాతాలను ఖాళీ చేసేస్తారు. యూజర్ల భద్రత కోసం గూగుల్ ఎప్పటికప్పుడు మాల్‌వేర్ యాప్‌లను ప్లేస్టోర్ నుంచి తొలగిస్తుంది. తాజాగా సైబర్‌సెక్యూరిటీ సంస్థ మెకాఫే నివేదిక ఆధారంగా 13 యాప్‌లను ప్లేస్టోర్ నుంచి తొలగించింది. యూజర్లు వెంటనే ఈ యాప్‌లను తమ ఫోన్‌ల నుంచి డిలీట్ చేయాలని సూచించింది. ఈ 13 యాప్‌లలో హెల్త్, గేమింగ్, రాశి ఫలాలు, ప్రొడక్టివిటీకి సంబంధించినవి ఉన్నట్లు గూగుల్ తెలిపింది. ఈ యాప్‌లను యూజర్లు తమ ఫోన్‌లలో ఇన్‌స్టాల్ చేసిన తర్వాత సోషల్ ఇంజినీరింగ్ సాయంతో వారి ప్రమేయం లేకుండా డివైజ్‌ను యాక్సెస్ చేసుకుని, ఆండ్రాయిడ్ చేసే అన్ని రకాల అలర్ట్ మెజేస్‌లను డిజేబుల్ చేస్తాయి. తర్వాత సైబర్ నేరగాళ్లు ఫోన్‌లను తమ ఆధీనంలోకి తీసుకుని ప్రకటనలపై క్లిక్ చేయడం, మోసపూరిత ఆర్థిక లావాదేవీలను నిర్వహించే యాప్‌లను ఇన్‌స్టాల్ చేయడం ద్వారా లబ్ధి పొందుతున్నట్లు మెకాఫే తెలిపింది. వీటివల్ల యూజర్ల వ్యక్తిగత, బ్యాంకింగ్ సమాచారం ఇతరుల చేతికి చేరే అవకాశం ఉందని వెల్లడించింది. దీంతో ఈ యాప్‌లను వెంటనే ప్లేస్టోర్ నుంచి తొలగిస్తున్నట్లు గూగుల్ ప్రకటించింది. యూజర్లు ఎవరైనా ఈ యాప్‌లను ఇన్‌స్టాల్ చేసుకుని ఉంటే డిలీట్ చేయాలని సూచించింది.






# కాగ్నిజెంట్ ఆస్తుల స్తంభనపై స్టే

**న్యూఢిల్లీ, జనవరి 1:** అమెరికాకు చెందిన మల్టీనేష నల్ ఐటి కంపెనీ కాగ్నిజెంట్‌కు భారీ ఊరట దక్కింది. రూ.4,300 కోట్ల పన్ను బకాయిలకు బదులుగా కంపెనీకి చెందిన రూ.2,956 కోట్ల బ్యాంకు డిపాజిట్లను ఆదాయపు పన్ను శాఖ లిక్విడేట్ చేయడంపై మద్రాస్ హైకోర్టు మధ్యంతర స్టే విధించింది. పన్ను బకాయిల కోసం నాలుగు వారాల్లోగా రూ.1,500 కోట్లు చెల్లించాలని, ఆస్తి భద్రతగా పెట్టాలని జస్టిస్ ఆర్ మహదేవన్, జస్టిస్ మహమ్మద్ షఫీక్‌లతో కూడిన డివిజన్ బెంచ్ కాగ్నిజెంట్‌ను ఆదేశించింది. ఈ షరతులను పాటించడంలో విఫలమైతే కంపెనీకి ఇచ్చిన మధ్యంతర స్టే రద్దవుతుందని కోర్టు స్పష్టం చేసింది. దీంతో పాటు 1,500కోట్ల రూపాయలు చెల్లించడానికి, ఆస్తిని భద్రతగా పెట్టడం కోసం బ్యాంకు డిపాజిట్లపై పెట్టిన తాత్కాలిక స్తంభనను విడుదల చేయాలని కోర్టు ఐటి శాఖను ఆదేశించింది. ఈ వ్యవహారం 2017-18లో కాగ్నిజెంట్ చేపట్టిన రూ.19వేల కోట్ల షేర్ బైబ్యాక్‌కు సంబంధించినది. ఇది వాటాదారులకు మూలధన లాభాల పన్నును మాత్రమే ఆకర్షిస్తుందని కంపెనీ వాదించగా ఆదాయపు పన్ను శాఖ దీనిని సేకరించిన లాభాల పంపిణీగా పరిగణించి డివిడెండ్‌పై వేసినట్లుగా పన్ను విధించింది.

# స్వల్ప లాభాలకే సూచీలు పరిమితం

**ముంబై, జనవరి 1:** నూతన సంవత్సరం తొలి రోజుల దేశీయ స్టాక్ మార్కెట్లు తీవ్ర ఊగిసలాటకు లోనయ్యాయి. మార్కెట్లను ప్రభావితం చేసే అంతర్జాతీయ సంకేతాలు పెద్దగా లేకపోవడం, దేశీయంగా ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గుచూపడంతో సోమవారం ట్రేడింగ్‌లో సూచీలు ఒడుదుడుకులను ఎదుర్కొన్నాయి. చివరకు స్వల్ప లాభాలను దక్కించుకున్నాయి. చివరికి సెన్సెక్స్ 31.68 పాయింట్లు పెరిగి 71,271.94 పాయింట్ల వద్ద నిలిచింది. అటు నిఫ్టీ కూడా 10.50 పాయింట్ల స్వల్ప లాభంతో 21,741.90 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 8 పైసలు క్షీణించి రూ.83.24గా ముగిసింది. నిఫ్టీలో నెస్లే ఇండియా, అదానీ ఎంటర్ ప్రైజెస్, అదానీ పోర్ట్స్, టెక్ మహీంద్రా, కోల్ ఇండియా వంటిషేర్లు పుంజుకున్నాయి. ఐషర్ మోటార్స్, భారతీఎయిర్‌టెల్, మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఆటో, హిండాల్కో వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.




# లోన్లపై ఛార్జీల గడువు పెంపు..

**ముంబై, జనవరి 1:** డబ్బు అవసరం అయితే బ్యాంకులు, ఎన్‌బిఫ్‌సిల్లో లోన్ తీసుకుంటారు. కానీ తిరిగి ఆ డబ్బు చెల్లించడంలో జాప్యం జరిగితే కొంత అధిక మొత్తంగా పేచేయాల్సి ఉంటుంది. అయితే లోన్ కాంట్రాక్ట్ నోట్ ప్రకారం చెల్లించే పేనల్ ఛార్జీలను గతంలో ఆర్‌బిఐ సవరించింది. అందుకు సంబంధించి కీలక ప్రకటన వెలువడింది. లోన్ అకౌంట్లకు సంబంధించి వేసే పేనల్ ఛార్జీలను అమలు చేయడానికి బ్యాంకులు, ఎన్‌బిఎఫ్‌సిలకు మరో మూడు నెలల సమయం దొరికింది. గతంలోని నిర్ణయించిన దాని ప్రకారం జనవరి 1 నుంచి ఈ కొత్త నిబంధనలు అమల్లోకి రావాలి. కానీ ఏప్రిల్ 1 వరకు ఆర్‌బిఐ పొడిగించింది. బ్యాంకులు, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సెంటర్ (ఎన్‌బిఎఫ్‌సి)లు ఏప్రిల్ 1 నుంచి ఇచ్చే అన్ని ఫ్రెష్ లోన్స్‌పై కొత్త పేనల్ ఛార్జీ రూల్స్ అమలు చేయాలని ఆర్‌బిఐ ప్రకటన విడుదల చేసింది. అయితే ఇప్పటికే ఇచ్చిన లోన్లకు సంబంధించి కొత్త నిబంధనల అమలుకు సంబంధించి ఏప్రిల్ 1 తర్వాత రివ్యూ చేయాలని తెలిపింది. కొత్త రూల్ ప్రకారం, లోన్ కాంట్రాక్ట్‌లోని కండిషన్స్ ఫాలో కాకపోతే రాబోవర్లపై వేసే ఛార్జీలను పరిగణిస్తారు. అంతేతప్పా పేనల్ ఛార్జీలను వడ్డీగా చూడకూడదని ఆర్‌బిఐ తెలిపింది. ఈ ఛార్జీ అప్పుల వడ్డీలపై కూడా పడుతుంది. రూల్స్ పాటించకపోతే తీవ్రతను బట్టి పేనల్ ఛార్జీ ఉంటుంది. పేనల్ ఛార్జీలను అదనంగా వడ్డీ వసూలు చేయకూడదు.




# వాణిజ్యం

## ఈ వారం ఏడు ఐపిఒలు..

**ముంబై, జనవరి 1:** కొత్త సంవత్సరం ఐపిఒలలో పెట్టుబడులు పెట్టాలనుకునే వారికి అద్భుతమైన అవకాశం మిగిలే ఉంది. ఈ వారంలోనూ అనేక సంఖ్యలో ఐపిఒలు మార్కెట్లలోకి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నాయి. వీటిలో అధికంగా ఎస్‌ఎమ్‌ఇ కేటగిరీకంపెనీలు జాబితాకానున్నాయి. ఈవారం కెసి ఎనర్జీ కంపెనీ సబ్‌స్క్రిప్షన్ జనవరి 2తో ముగియనుంది. వాస్తవానికి రిటైల్ ఇన్వెస్టర్ల కోసం ఇది డిసెంబరు 28న ప్రారంభం అయ్యింది. తాజా ఐపిఒ ద్వారా కంపెనీ రూ.15.93 కోట్లను సమీకరించాలని నిర్ణయించింది. దీని కోసం ఐపిఒ ప్రైస్ బ్యాండ్ ధరను రూ.51-54గా నిర్ణయించింది. ఈ ఐపిఒ జనవరి 5న లిస్టింగ్ కానున్నట్లు తెలుస్తోంది. ఇదే క్రమంలో కౌసల్య లాజిస్టిక్స్ కంపెనీ సబ్‌స్క్రిప్షన్ జనవరి 3న ముగియనుంది. రిటైల్ ఇన్వెస్టర్ల కోసం డిసెంబరు 29న ప్రారంభించబడింది. ఈ ఐపిఒ ద్వారా కంపెనీ రూ.36.60కోట్లను స్టాక్ మార్కెట్ల నుంచి సమీకరిస్తోంది. దీని ప్రైస్ బ్యాండ్ ధర రూ.71-75గా నిర్ణయించింది. అలాగే జనవరి 8న ఈ ఐపిఒ మార్కెట్లో జాబితాకు రాబోతోంది. మనోజ్ సిరామిక్ లిమిటెడ్ ఐపిఒ కోసం షేర్ల కేటాయింపులు ఖరారు చేయబడుతుందని భావిస్తున్నారు. ఈ ఇష్యూ బిఎస్‌ఇ ఎస్‌ఎంఇలో జాబితా చేయబడుతుంది. తాత్కాలిక లిస్టింట్ తేదీ జనవరి 3, 2024గా నిర్ణయించబడుతుంది. హెచ్‌ఆర్‌హెచ్ నెక్స్ట్ సర్వీసెస్ లిమిటెడ్ ఐపిఒ షేర్ల కేటాయింపు సోమవారం జనవరి 1, 2024న ఖరారు చేయబడుతుందని భావిస్తున్నారు. ఐపిఒ జనవరి 3, 2024గా నిర్ణయించబడిన తాత్కాలిక జాబితా తేదీతో ఎన్‌ఎస్‌ఇ ఎస్‌ఎంఇలో జాబితాచేయబడుతుంది. ఆకాంక్ష పవర్ అండ్ ఇన్‌ఫ్రా లిమిటెడ్ ఐపిఒషేర్ల కేటాయింపు జనవరి 1,2024 సోమవారం నాటికి ఖరారు చేయబడుతుందని భావిస్తున్నారు. ఐపిఒ జనవరి 3, 2024గా నిర్ణయించబడిన తాత్కాలిక జాబితా తేదీతో ఎన్‌ఎస్‌ఇ ఎస్‌ఎంఇలోకి రాబోతోంది. సమీరా ఆగ్రో అండ్ ఇన్‌ఫ్రా లిమిటెడ్ ఐపిఒ షేర్ల కేటాయింపు గురువారం, డిసెంబరు 28, 2023న ఖరారు చేయబడింది. ఐపిఒ జనవరి 1, 2024గా నిర్ణయించబడిన తాత్కాలిక లిస్టింగ్ తేదీతో ఎన్‌ఎస్‌ఇ ఎస్‌ఎంఇలో జాబితా చేయబడుతుంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.